




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 201: శనివారం 21 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





## హర్మూజ్ జలసంధిపై సమరభేరి

ఇరాన్ క్షిపణి లక్ష్యాలపై విరుచుకుపడుతున్న అపాచీలు

అండగా యూరోపియన్ దేశాలు..

చమురు సరఫరా పునరుద్ధరణే లక్ష్యంగా భారీ ఆపరేషన్

3



## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

డాలర్‌తో పోలిస్తే 93.15కు మారకం

బెంబేలెత్తిస్తున్న ముడి చమురు ధరలు!

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్ ఆరంభంలోనే అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో పతనమై.. తొలిసారిగా 93.15 వద్దకు చేరింది.

4

# అకాల వర్షంతో అన్నదాత కుదేలు





## దెబ్బతిన్న పలు రకాల పంటలు

### భారీగా నష్టపోయామని ఆందోళన

### ఆదుకుంటామన్న మంత్రి అచ్చెన్నాయుడు



అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

**అమరావతి, మార్చి 20:** అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి.

మిగతా 2 లో

## పంట నష్టం అంచనాలు రెండ్రోజుల్లో తేల్చాలి

2

ఎల్పీజీ సరఫరాకు అంతరాయం కలగద్దు ● సీఎం చంద్రబాబు ఆదేశం



## ప్రజలకు అందుబాటులో ఎల్పీజీని ఉంచాలి

### అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

### ఏపి హైకోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి, మార్చి 20(మనసులో మాట):** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది.

మిగతా 2 లో

## సర్వమత సమభావనకు నిలువుటద్దం షిరిడీ సాయినాథుడు

షిరిడీ సాయినాథుని సన్నిధిలో కంచర్ల మీడియా గ్రూప్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు

ఉగాది పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



3

# గ్యాస్ కొరత లేదు

## బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు

## మంత్రి నాదెళ్ల మనోహర్ హెచ్చరిక

**అమరావతి, మార్చి 20:** రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ప్రజల్లో అపోహలు, ఆందోళనలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన వంట గ్యాస్

మిగతా 2 లో





## మద్యం కేసులో కీలక పరిణామం

### అవినాశ్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్ మంజూరు

.. వివరాలు 2లో

## కుటుంబ ఆస్తుల పంపకం జరగలేదు

వైఎస్ ఉన్నంతవరకు ఆస్తులన్నీ ఉమ్మడివే

జగన్ ఇప్పటికైనా చెల్లికి, పిల్లలకు న్యాయం చేయాలి

వైఎస్ విజయమ్మ సంచలన ప్రకటన

**విజయవాడ,మార్చి 20:** కుటుంబ ఆస్తులపై వైఎస్ రాజశేఖర రెడ్డి సతీమణి విజయమ్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు.

మిగతా 2 లో



KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# మద్యం కేసులో కీలక పరిణామం

## అవినాశ్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్ మంజూరు



**న్యూఢిల్లీ,మార్చి 20 (ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. అవినాశ్‌కు సుప్రీం కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. మద్యం కుంభకోణం కేసులో ఏ-7గా ఉన్న అవినాశ్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుంది. కోర్టు అనుమతితో జరిగిన ఈ విచారణలో అవినాశ్ కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్ర, అంతిమ లబ్దిదారుడికి సంబంధించిన విషయాలపై అవినాశ్ రెడ్డి వివరాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉండగా, అవినాశ్ రెడ్డి ఆర్థిక నియంత్రణ, లావాదేవీలలో ముఖ్యపాత్ర వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి విచారణ ఇంకా కొనసాగుతోంది.

# కుటుంబ ఆస్తుల పంపకం జరగలేదు

మొదటి పేజీ తరువాయి

తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.

# అతి వేగంతో డివైడర్‌ను ఢీకొన్న బైక్

## ముగ్గురు యువకుల దుర్మరణం

**అన్నమయ్య,మార్చి 20:** అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదం అని చెబుతున్నా వాహనదారులు పెడచెవిన పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలో కురుబల కోట మండల పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. కురుబల కోట మండలం సర్కారుతోపు సమీపంలో జరిగిన బైక్ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.కొత్తకోటకు చెందిన సురేంద్రతో పాటు మదనపల్లికి చెందిన మాధవ, మహేశ్ ముగ్గురు స్నేహితులు. గురువారం రాత్రి పని నిమిత్తం మదనపల్లికి వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో, పట్టణ శివారులోని అమ్మచెరువుమిట్ట దాటిన తర్వాత జాతీయ రహదారిపై బైక్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌ను బలంగా ఢీ కొట్టారు. దీంతో బైక్ పై ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీవారికి 20 లక్షల విరాళం

**తిరుమల,మార్చి 20:** తితిదే ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం అందింది. తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు కుమారుడు అరణి మదన్ మోహన్ తమ జేఎంసీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున తితిదే శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలను విరాళంగా అందించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు తితిదే శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు.

# నేటి పదో తరగతి పరీక్ష ఏప్రిల్ 2కు వాయిదా

**అమరావతి,మార్చి20:** రంజాన్ సెలవును ఈ నెల 21వ తేదీ శనివారానికి మార్పు చేస్తూ ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మొదట మార్చి 20 న ప్రభుత్వం రంజాన్ సెలవుగా ప్రకటించింది. మతపెద్దల నిర్ణయం మేరకు 21వ తేదీ శనివారం రంజాన్ పర్వదినాన్ని నిర్వహిస్తుండటంతో ఆ రోజును సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. కాగా శనివారం జరగాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షను ఏప్రిల్ 2 న నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చంద్రగిరిలోనే తిష్టవేసిన గజరాజులు



**తిరుపతి, మార్చి 20:** చంద్రగిరి మండలం, ఎల్లంప్లలెలో ఏనుగుల మంద కలకలం రేపింది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ఠ వేశాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై ఏనుగులు విరుచుకుపడుతున్నాయి. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంప్లలె గ్రామస్తులు భయాందోళనతో బతుకుతున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

# పంట నష్టం అంచనాలు రెండ్రోజుల్లో తేల్చాలి

## ఎల్పీజీ సరఫరాకు అంతరాయం కలగద్దు

## అంతర్జాతీయ పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలి

## సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి, మార్చి 20 (మనసులో మాట):** రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల సంభవించిన పంట నష్టంపై రెండు రోజుల్లోగా పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టంపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లోని 42 మండలాల్లో భారీగా పంట నష్టం వాటిల్లిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సుమారు 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలు దెబ్బతిన్నాయని, వీటి విలువ రూ. 40 కోట్లుగా ప్రాథమికంగా లెక్కగట్టారు. అలాగే 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో ఉద్యాన పంటలు (అరటి, బొప్పాయి, మిరప, మామిడి, నిమ్మ తదితర) దెబ్బతినగా, వాటి నష్టం రూ. 23 కోట్లుగా తేల్చారు. అన్ని పంటలు కలిపి మొత్తం నష్టం రూ. 63 కోట్లుగా అధికారులు అంచనా వేశారు.

### గ్లోబల్ సప్లయ్ చైన్ సంక్షోభంపై నిఘా

మరోవైపు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాపై ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష చేపట్టారు. ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, దీనివల్ల గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు మరియు అంగన్‌వాడీలకు గ్యాస్ డెలివరీలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

### ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి

గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్ నిల్వల విషయంలో ఎటువంటి కొరత రాకుండా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సీఎం స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉందని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

## దెబ్బతిన్న పలు రకాల పంటలు

## భారీగా నష్టపోయామని ఆందోళన

## ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి, మార్చి 20:** అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి.

గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.

# ఎల్పీజిని అందుబాటులో ఉంచాలి

## అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

## ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు



**అమరావతి, మార్చి 20:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది. దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్ఠంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# గ్యాస్ కొరత లేదు

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా కొరత లేదని మంత్రి తెలిపారు. గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని ఆయిల్ కంపెనీలు కూడా తెలియజేశాయని చెప్పారు. అయితే గ్యాస్‌ను పక్కదారి పట్టించడం, అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించా ల్సిందిగా సూచించారు. జిల్లాల్లో గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద బుకింగ్స్, డెలివరీలు, పెండింగ్ అంశాలను నిరంతరం సమీక్షించాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా సరఫరాలో అక్రమాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మంత్రి మాట్లాడుతూ.. గ్యాస్ కొరతపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషిస్తున్నామని చెప్పారు. ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక 25న చేరుతుందని కేంద్రం సమాచారం ఇచ్చిందని వెల్లడించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైనంత మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా బుకింగ్స్ చేస్తే ఇతరులకు ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్స్ ఆన్‌లైన్ ద్వారానే చేయాలని, ఓటీపీ వచ్చిన తర్వాతే బుకింగ్ ఖరారవుతుందని తెలిపారు. బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మీడియా కథనాల ఆధారంగా నిఘా పెంచినట్లు చెప్పారు. గృహ అవసరాల గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు మళ్లించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్బన్ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ విధానంపై పని జరుగుతోందని వెల్లడించారు. హోటల్స్, రెస్టారెంట్ల ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా పాఠశాల హాస్టల్స్, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరా ప్రాధాన్యను బట్టి ఇస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కిరోసిన్ సరఫరాను కూడా అనుమతించిందని, అవసరమైతే రాష్ట్రంలో మళ్లీ వినియోగంలోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

# పాల ఉత్పత్తి దారులు నమోదు తప్పనిసరి

## పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..



**విజయవాడ, మార్చి 20 :** పాల సహకార సంఘాలలో సభ్యులు కాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐలో నమోదు చేసుకోవలెనని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు పాల విక్రయదారులకు సూచించారు. సహకార సంఘాల్లో సభ్యులుకాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు పొందిన పిమ్మట మాత్రమే తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో పాల కల్తీకి సంబందించిన ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తి మరియు విక్రయదారుల నమోదు / లైసెన్సింగ్ నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని ఆయన తెలిపారు. ఈ పక్రియలో భాగంగా పశుసంవర్ధక శాఖాధికారులు తమ నిర్దేశిరచబడిన అధికార బృందాలచే కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఈ÷ూంఎ లో సంబంధిత నమోదు / లైసెన్స్ కలిగి ఉన్నారా? లేదా? అని నిర్దేశిరచడం జరుగుతుందని చెప్పారు. ÷ూల ఉత్పత్తి మరియు విక్రయదారుల పాలు ఇతర ఉత్పత్తుల నిర్వహణ సురక్షితమైన మరియు నాణ్యమైన విధానంలో జరుగుతోందని పశుసంవర్ధక శాఖ అధికారులు ధ్రువీకరించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని సందర్భంలో తగిన చర్యలు అనేవి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పాలు, ఉప ఉత్పత్తుల వినియోగదారులు అందరూ ఈ విషయంలో తగిన అవగాహనతో ఉండాలని తెలిపారు. ఏదైనా పాల ఉత్పత్తి, విక్రయ నిర్వహణలో ఆహార భద్రతా ప్రమాణాలను పాటించని పాల విక్రయదారుల ఎడల ఫిర్యాదులను మీ సమీప ఆహార భద్రతా అధికారి వారికి తెలియజేయమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఏ విధమైన లోటుపాట్లు ఫిర్యాదులు లేకుండా పాలు ఉపఉత్పత్తుల విక్రయాలు సమగ్రంగా చేసుకోవాలన్నారు. అధికారుల పర్యవేక్షణ తనిఖీలు సక్రమంగా ఉండేందుకు వినియోగదారుల నుండి ఫిర్యాదులు అనేవి రాకుండా ఉండేందుకు విక్రయ దారులు ఈ÷ూంఎ లో లైసెన్స్ నమోదు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు ఈ సందర్భంగా సూచించారు.



# నేడు శ్రీవారి చెంత సీఎం చంద్రబాబు

## తిరుపతిలో రెండు రోజుల పర్యటన

## స్వాగతం పలికిన మంత్రులు

**తిరుపతి, మార్చి 20 :** రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుపతికి చేరుకున్నారు. రేణుగుంట విమానాశ్రయంలో ఆయనకు జిల్లా ఇన్–చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈఓ ఎం. రవిచంద్ర, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ డి. ప్రసాదరావు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి, శనివారం ఉదయం కుటుంబ సమేతంగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ముఖ్యమంత్రి తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ఉదయం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్సులో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. ఈ అన్నప్రసాద వితరణ కోసం ఒకరోజుకు అయ్యే వ్యయం సుమారు రూ. 44 లక్షలను సీఎం కుటుంబం విరాళంగా అందజేయనుంది. ఇప్పటివరకు చంద్రబాబు కుటుంబం శ్రీవేంకటేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు 12 సార్లు విరాళాలు అందించడం విశేషం. అన్నప్రసాద కాంప్లెక్సులో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు స్వయంగా భక్తులకు వడ్డించి, వారితో ముచ్చటించనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. అనంతరం స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆహార పదార్థాల విశ్లేషణా ల్యాబొరేటరీని ఆయన ప్రారంభించనున్నారు. భక్తులకు అందించే ప్రసాదాలు, లడ్డూల నాణ్యతను మరింత కట్టుదిట్టం చేసే ఉద్దేశంతో ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా తిరుమలలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.

# షోకాజ్ నోటీసు..

## టీడీపీ హైకమాండ్‌కు ఎంపీ పుట్టా మహేశ్ వివరణ



**అమరావతి, మార్చి 20:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు ఉదంతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కీలక రాజకీయ నేతలు ఈ కేసులో ఇరుక్కోవడం, వారికి నిర్వహించిన డ్రగ్స్ పరీక్షల్లో 'పాజిటివ్' అని తేలడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ప్రధానంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిల పేర్లు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది.

### టీడీపీ హైకమాండ్ సీరియస్..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ.. క్రమశిక్షణ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ పేరు డ్రగ్స్ కేసులో వినిపించడమే కాకుండా, పరీక్షల్లో పాజిటివ్ అని తేలడంతో టీడీపీ హైకమాండ్ తీవ్రంగా పరిగణించింది.

### సీల్డ్ కవర్‌లో ఎంపీ వివరణ..

టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు గాను హైకమాండ్ ఎంపీ మహేశ్ కుమార్‌కు షోకాజ్ (రాష్ట్రశీష ఝుబంవ) నోటీసు జారీ చేసింది. దీనిపై స్పందించిన ఎంపీ, తన వివరణను ఒక సీల్డ్ కవర్‌లో పార్టీ కార్యాలయానికి పంపారు. ఈ లేఖను అందుకున్న ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెంటనే చంద్రబాబుకి పంపించారు. ప్రస్తుతం ఈ లేఖలో ఎంపీ ఏం వివరణ ఇచ్చారనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

# మూడు రోజులు భారీ వర్షాలు

## పిడుగులతో కూడిన వర్షాలు



**అమరావతి, మార్చి 20:** రానున్న మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం కారణంగా ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పిడుగులతో కూడిన వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. ఇక శనివారం ఉత్తరాంధ్రతోపాటు కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ఆదివారం మాత్రం ఉత్తరాంధ్ర జిల్లాల్లో.. పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. ఈ వర్షాల నేపథ్యంలో పంటలను కాపాడుకునేందుకు చర్యలు చేపట్టాలని రైతులకు విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# సర్వమత సమభావనకు నిలువుటద్దం షిరిడీ సాయినాథుడు

- షిరిడీ సాయినాథుని సన్నిధిలో కంచర్ల మీడియా గ్రూప్ ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు
- ఉగాది పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు






**షిరిడీ (మనసులో మాట):** ప్రేమ, దయ, సర్వమత సమభావనకు నిలువుటద్దం షిరిడీ సాయినాథుడు. "అందరి దేవుడు ఒక్కడే" అనే మహోన్నత సందేశంతో కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువై ఉన్న అవతార పురుషుడు సాయిబాబా. పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా, షిరిడీ క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కంచర్ల మీడియా గ్రూప్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దివ్య సమాధిని దర్శించుకున్నారు. దర్శనానంతరం అచ్యుతరావు బాబా బోధనలను స్మరించుకున్నారు. "నీ దృష్టి నాపై ఉంచు.. నా దృష్టి నీపై ఉంటుంది", "నీ భారాన్ని నాపై వేయి.. నేను మోస్తాను" అన్న బాబా మాటలు ప్రతి భక్తుడికి కొండంత ధైర్యాన్నిస్తాయని ఆయన పేర్కొన్నారు. బాబా చూపిన 'విశ్వాసం, ఓర్పు అనే మార్గం నేటి సమాజానికి అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు.

### సేవయే పరమావధి

భగవంతునికి అత్యంత ఇష్టమైన పని సాటివారికి సాయం చేయడమేనని నమ్మే అచ్యుతరావు, ఆ ఆశయంతోనే కంచర్ల మీడియా గ్రూప్ ద్వారా మనసులో మాట పత్రిక తోపాటు, కె.టివి న్యూస్ , భక్తి ఛానల్ మరియు ఇతర వినోదాత్మక ఛానళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఆధ్యాత్మికతను ప్రతి ఇంటికి చేరవేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

### సిబ్బంది సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత:

"కంచర్ల కుటుంబం అంటే కేవలం మా రక్తసంబంధీకులు మాత్రమే కాదు.. మా సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బంది మా కుటుంబ సభ్యులే. వారంతా భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ సాయినాథుని ప్రార్థించాను" అని ఆయన పేర్కొన్నారు. "నేను లేని చోటంటూ లేదు" అన్న బాబా మాటలు భక్తుడికి ఒంటరితనం నుండి విముక్తి కలిగిస్తాయి. తనను ప్రాణసమానంగా ప్రేమించే వారికి బాబా నూరింతల ప్రతిఫలాన్ని ఇస్తారని భక్తుల నమ్మకం. కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూడటమే బాబా నేర్పిన సత్యం. సాయిబాబా ప్రవచించిన సత్యం, ప్రేమ, సేవ మార్గంలో నడుస్తూ, సాటివారికి తోడ్పడటమే తన జీవిత విధి అని అచ్యుతరావు పునరుద్ఘాటించారు. దర్శనం అనంతరం వారు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులతో షిరిడీ పురవీధులన్నీ సాయి నామస్మరణతో మారుమోగాయి.

# సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

- డిక్లరేషన్ ఇవ్వని నైజం జగన్‌ది
- మండిపడ్డ మంత్రి పార్థసారథి

**అమరావతి, మార్చి 20:** జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి పార్థసారథి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు. ఈ మమేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.




# కైరుప్పలలో వైభవంగా పిడకల సమరం

## పరస్పరం పిడకలు విసురుకున్న భక్తులు

**కర్నూలు, మార్చి 20:** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో సంప్రదాయ పిడకల సమరం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఆధునిక కాలంలో కూడా తమ పూర్వీకుల నాటి ఆచారాలను గౌరవిస్తూ, కైరుప్పల గ్రామస్థులు ఈ పిడకల సమరాన్ని ఏటా నిర్వహించడం విశేషం. కైరుప్పల గ్రామంలో ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా జరిగే ప్రసిద్ధ 'పిడకల సమరం' ఈ ఏడాది కూడా అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ ఏడాది జరిగిన పిడకల సమరంలో వీరభద్రస్వామి – కాళికాదేవికి సంబంధించిన ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పిడకలు విసురుకున్నారు. ఈ పోరులో సుమారు 36 మందికి పిడకల ముక్కలు తగిలి చిన్నపాటి గాయాలయ్యాయి. అయినప్పటికీ ఆ గ్రామంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ వేడుక అత్యంత ప్రశాంతంగా ముగిసింది. ఈ వింత సంబరాన్ని చూసేందుకు కర్నూలు జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దెబ్బలు తగిలినా అది స్వామివారి ఆశీస్సుగా భావిస్తారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా.. కైరుప్పలలో శుక్రవారం సాయంత్రం పిడకల సమరం జరిగింది. ఈ సమరం కోసం పిడకలను సిద్ధం చేశారు. ఆలయ ఆవరణలో రాశులుగా పిడకాలను ఉంచారు. మండలంలోని అస్పరి, కారుమంచి, బిల్లేకల్లు, చిన్నపల్లి, పుష్పాలదొడ్డి, యాటకల్లు, కలపరి, దొడగొండ, తురువగల్, అలారుదిన్నె, ముత్తకూరు గ్రామాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. ఈ పోరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ పోరాటం కేవలం సంప్రదాయంలో భాగంగానే జరుగుతుంది. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ కలిసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సమరంలో భక్తులు తమ కోర్కెలను నెరవేర్చుకోవడం, వీరభద్ర స్వామికి పిడకలను సమర్పించడంలో భాగంగా ఆనవాయితీగా పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# అభిశంసనతో సాధించేదేమిటి?

సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్ఐఆర్ ప్రక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్దతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేస్తే ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ద చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# హర్మూజ్ జలసంధిపై 'అమెరికా' సమరభేరి

- ఇరాన్ క్షిపణి లక్ష్యాలపై విరుచుకుపడుతున్న అపాచీలు
- అండగా యూరోపియన్ దేశాలు..
- చమురు సరఫరా పునరుద్ధరణే లక్ష్యంగా భారీ ఆపరేషన్




**వాషింగ్టన్/లండన్, మార్చి 20 :** ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి వంటి హర్మూజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు అమెరికా తన సైనిక శక్తిని రంగంలోకి దించింది. ఇరాన్ మోహరించిన క్షిపణులు, డ్రోన్లు మరియు ఫాస్ట్ అటాక్ బోట్లను ఎదుర్కొనేందుకు 'ఆపరేషన్ హర్మూజ్ విముక్తి'ని వేగవంతం చేసింది. ఈ కీలక పోరులో అమెరికాకు మద్దతుగా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలు ఐరోపా దేశాలు, జపాన్, కెనడాలు సంయుక్త ప్రకటన విడుదల చేయడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తీర ప్రాంతంలో ఇరాన్ ఏర్పాటు చేసిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లను ఛేదించేందుకు అమెరికా అత్యంత శక్తివంతమైన అపాచీ అటాక్ హెలికాప్టర్లను, తక్కువ ఎత్తులో ఎగిరే ఏ-10 (వా-10) యుద్ధ విమానాలను రంగంలోకి దించినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. ఇప్పటికే ఈ దాడుల్లో దాదాపు 120 శత్రు నౌకలను ధ్వంసం చేసినట్లు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. ఇరాన్ పరిచిన మైన్లు, ఉచ్చులను పూర్తిగా తొలగించేందుకు మరో వారం రోజుల సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. సుమారు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇప్పటికే ఇరాన్ దక్షిణ తీరంలోని వ్యూహాత్మక ద్వీపాలను స్వాధీనం చేసుకునే దిశగా కదులుతున్నారు.

## మద్దతుగా నిలిచిన మిత్రదేశాలు

గల్ఫ్ రీజియన్‌లో వాణిజ్య నౌకలపై ఇరాన్ జరుపుతున్న దాడులను బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు తీవ్రంగా ఖండించాయి. హర్మూజ్ జలసంధిని మూసివేయడం అంతర్జాతీయ వాణిజ్యానికి గొడ్డలి పెట్టు అని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు ఇరాన్ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశాయి. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి అమెరికాతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ దేశాలు ప్రకటించాయి.

## చమురు మార్కెట్ల స్థిరీకరణకు చర్యలు

హర్మూజ్ జలసంధి మూసివేత ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 119 డాలర్లను తాకాయి. ఈ నేపథ్యంలో ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను విడుదల చేయాలని అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూా) నిర్ణయించింది. చమురు ఉత్పత్తిని పెంచేందుకు ఇతర ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేస్తామని మిత్రదేశాల కూటమి స్పష్టం చేసింది. ప్రస్తుత సైనిక చర్యలతో త్వరలోనే హర్మూజ్ మార్గం సాధారణ స్థితికి వస్తుందని అమెరికా ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

- పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల
- లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ, మార్చి 20:** మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీటె, ఃూతిలెస ఖసతిఃః౹బ నీని ఓజీసఃఠ 20). గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఐబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

# ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

- ఎరువుల సరఫరాను నిలివిపేయనున్న చైనా
- భారత్ తదితర దేశాలకు రవాణ ఆపే చర్యలు
- పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం



**న్యూఢిల్లీ, మార్చి 20:** ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సం స్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థా నంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశా ల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.

# డాలర్‌తో రూపాయి మారకం 93.15కు చేరిక



**న్యూఢిల్లీ, మార్చి 20:** మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ శుక్రవారం ట్రేడింగ్ ఆరంభంలో రికార్డు స్థాయిలో పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 93.15 వద్దకు చేరింది. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చడం రూపాయి మారకం విలువపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇక బ్రెంట్ క్రూడ్ ధర ప్రస్తుతం బ్యారెల్ 100 డాలర్లకు పైనే కొనసాగుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయాలు సుదీర్ఘకాలంపాటు కొనసాగుతాయన్న భయాలు బ్రెంట్ క్రూడ్ ధరలు పైకి ఎగబాకేలా చేస్తున్నాయి. చమురు ధరలు పెరిగే కొద్దీ డాలర్‌కు డిమాండ్‌కు పెరిగి రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్‌పైనా తీవ్ర ప్రభావం చూపించాయి. గురువారం గ్లోబల్ మార్కెట్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడటంతో సూచీలు కుప్పకూలాయి. డాలర్‌పై పెట్టుబడులు పెరగడంతో అమెరికన్ కరెన్సీ మరింత బలపడింది. ఫలితంగా రూపాయి సహా అనేక వర్ధమాన దేశాల కరెన్సీలపై ప్రతికూల ప్రభావం పడిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. వ్యవస్థాగత మదుపర్లు కూడా భారత్ నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవడంతో రూపాయి విలువపై ఒత్తిడి మరింత పెరిగింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యపరపతి విధానం కూడా ఈ పరిస్థితికి కొంత దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో యూఎస్ ఫెడ్ వడ్డీ రేటులో కోత పెట్టేందుకు సంకోచిస్తోంది. దీంతో, పెట్టుబడిదారులకు డాలర్ మరింత ఆకర్షణీయంగా మారి వర్ధమాన మార్కెట్స్ నుంచి నిధులు తరలి పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

# ప్రతి సోమవారం గ్రీవెన్స్‌కు అధికారులు తప్పనిసరిగా హాజరు

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్
- పిజిఆర్ఎస్‌కు 43 అర్జీలు - రెవెన్యూ క్లినిక్‌కు 9 వినతులు



**పాడేరు రూరల్ , మార్చి 20 (మనసులో మాట) :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ఐపీజీ అర్ ఎస్)కు 43 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌కు 9 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరావు తదితరులు పాల్గొని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులు స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్‌లో మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొంటూ, మధ్యవర్తులు లేకుండా నేరుగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని, అన్ని మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరిస్తే జిల్లా స్థాయికి వచ్చే ఫిర్యాదులు తగ్గుతాయని, తద్వారా వేగంగా పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే గ్రీవెన్స్‌లను నిర్ణీత గడువులో పరిష్కరించి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, అలాగే meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని, ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తుందని చెప్పారు. అధికారులు ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

**స్వీకరించిన ఫిర్యాదులు :**
రెవెన్యూ, విద్యుత్, సివిల్ సప్లై, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖలకు సంబంధించిన అనేక వినతులు వచ్చాయి. హుకుంపేట మండలం తరిగిడి గ్రామస్తులు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని వినతి చేశారు. ముంచంగిపుట్టు మండలం చిన్నతంబులు గ్రామానికి చెందిన గోల్లాని సద్దు భూ సమస్యపై ఫిర్యాదు చేశాడు. హుకుంపేట గుత్తులపుట్టు గ్రామానికి చెందిన పాంగి అప్పలమ్మ తన కుమారుడు కనిపించడంలేదని ఫిర్యాదు చేసింది.

జి.మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు, జీకేవీధి, అనంతగిరి మండలాల్లో రోడ్లు, కాలువలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై అర్జీలు వచ్చాయి. జీకేవీధి మండలం జెర్రెల గ్రామస్తులు రోడ్ల మరమ్మతులపై వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ : పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** కూటమి ప్రభుత్వం ప్రజా సమస్య ల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం గ్రీవెన్స్ సెల్ లో ప్రజలు, టిడిపి శ్రేణులు నుంచి వివిధ సమస్య లపై ఆయనకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అదేశాలుతో ప్రజా సమస్యలు పై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అలాగే వివిధ సమస్య లుపై సంబందిత ఆదికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, మండల టీడీపీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ), జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి బోలిశెట్టి శ్రీనివాసరావు, పోలారపు త్రినాధ్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు,అధిక సంఖ్యలో ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి గడపలో ఆపన్న హస్తం..మన్యం హెల్పింగ్ హాండ్స్




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి కేవలం ఒక పిలుపునిస్తే, అది ఒక సామాజిక ఉద్యమంగా మారింది. నేడు మన్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి ఒంటరివాడు కాదు. అతనికి సహాయం చేయడానికి ఒక 'హెల్పింగ్ హ్యాండ' ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అధికార యంత్రాంగం, ప్రజలు చేతులు కలిపితే వ్యవస్థలో ఎంతటి సానుకూల మార్పు వస్తుందో చెప్పడానికి ఈ కార్యక్రమమే నిదర్శనం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల్లో అధిక శాతం నిరక్షరాస్యులు, గిరిజనులు లేదా నిరుపేదలే ఉంటారు. ఆసుపత్రిలో ఏ విభాగానికి ఎటు వెళ్లాలో తెలియని అయోమయం వారిని మరింత నిరుత్సాహపరుస్తుంది. ఈ సమస్యను గుర్తించిన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి రోగులకు భౌతికమైన చికిత్సతో పాటు మానసికమైన ధైర్యాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించేందుకు 'మన్యం హెల్పింగ్ హాండ్స' అనే వినూత్న వాలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. రోగి ఆసుపత్రికి వచ్చిన క్షణం నుండి, డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లే వరకు వారి చేయి పట్టుకుని నడిపించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం . కలెక్టర్ పిలుపు మేరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ అధికారులు, ఉత్సాహవంతులైన విద్యార్థులు , స్థానిక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కౌంటర్ దగ్గర నుండి ఎక్స్-రే, స్కాన్ సెంటర్లు, బ్లడ్ బ్యాంక్ ఎక్కడ ఉన్నాయో తెలియక తడబడే రోగులకు ఈ వాలంటీర్లు సహాయం చేస్తారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చే వారికి వారి యాసలో, భాషలో అర్థమయ్యేలా వైద్యుల సూచనలను వివరిస్తూ వారికి కొండంత అండగా నిలుస్తున్నారు. వాలంటీర్ల సహాయం వల్ల రోగులు అనవసరంగా క్యూ లైన్లలో గందరగోళానికి గురికాకుండా, త్వరగా వైద్యుడిని సంప్రదించగలుగుతున్నారు. దీనివల్ల గోల్డెన్ అవర్‌లో అందాల్సిన వైద్యం సకాలంలో అందుతోంది. ఈ 'హెల్పింగ్ హాండ్స' వాలంటీర్ల ఆత్మీయ పలకరింపు వల్ల సాధారణ ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం రెట్టింపు అయ్యింది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని పేదలకు ఇదొక వరప్రసాదంగా మారింది. వైద్యం డాక్టర్లు చేస్తే.. ఆ వైద్యం పేదవాడికి సులభంగా అందేలా మన్యం హెల్పింగ్ హాండ్స్ ప్రాణం పోస్తోంది.

# అల్లాహ్ దయ ప్రజలందరిపైనా ఉండాలి

- జెడ్పీ ఛైర్పర్సన్, ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షులు, (చిన్న శ్రీను)



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** ఆధ్యాత్మిక చింతన, త్యాగం మానవత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ ప్రజలందరిలోనూ వెలుగులు నింపాలని జెడ్పీ ఛైర్పర్సన్, ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షులు, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఆకాంక్షించారు. శనివారం ఘనంగా జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ చిన్న శ్రీను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్న శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదరులకు తన ఆత్మీయతను వెల్లబుచ్చారు. ఆధ్యాత్మిక భక్తి, క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి రంజాన్ పండుగ గొప్ప ప్రతీక అని కొనియాడారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, అల్లాహ్(భగవంతుని) కృపకు పాత్రులైన ముస్లిం సోదరులందరి జీవితాల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు చేసే సహాయమే ఈ పండుగలోని అసలైన పరమార్థమని, మానవత్వమే మతమని చాటి చెప్పే గొప్ప పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. అల్లాహ్(భగవంతుని) దయ అందరిపైనా ఉండాలని, జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల్లో మత సామరస్యత మరింత పటిష్టం కావాలని కోరుకుంటున్నట్లు చిన్న శ్రీను తన సందేశంలో తెలిపారు.

# నిరుద్యోగులకు అండగా నిలిచిన లోకేష్ బాబు

మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు



**అనకావల్లి రూరల్ , మార్చి 20 (మనసులో మాట) :** రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా లోకేష్ బాబు నిలవడం అభినందించవలసిన విషయమని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన లో మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఉగాది రోజున నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని, నైరాస్యంగా ఉన్న యువతకు జాబ్ క్యాలెండర్ ఆక్సిజన్ లవనిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు విద్య ఐటీ శాఖ మాత్యులకు అభినందనలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి యువతను మోసం చేసి వారి ఆశలను నిరాశలు చేసిన జగన్ రెడ్డి వారి నోట్లో మట్టి కొట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

నాడు యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకంలో మెగా డీఎస్సీ తొలి సంతకం చేసి నోటిఫికేషన్ జారీ చేసి 16,467 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు తీసుకువచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉగాది రోజున ప్రకటిస్తామని చెప్పిన ప్రకారం 10060 ఉద్యోగాలకు ముందుగానే తేదీలు ప్రకటించి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేయడానికి తీసుకున్న నిర్ణయం గర్వ కారణం అన్నారు. డీఎస్సీ, పోలీస్ నియమకాలు మినహా అన్నింటినీ ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఇది నిరుద్యోగ యువతకు పారదర్శకమని ఎటువంటి అవినీతి అక్రమాలకు చోటు ఇవ్వకుండా ఇటువంటి నిర్ణయం తీసుకోవడం విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కే సాధ్యమని నాగ జగదీష్ కొనియాడారు.

# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు దంపతులు



**అనకావల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారిని విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పి.వి.జె గణబాబు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గణబాబు కు స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్ , టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాడి రత్నాకర్, టిడిపి నాయకులు దాడి జైవీర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేషి తదితరులు పాల్గొన్నారు.

## భారీ జాబ్ క్యాలెండర్ తో

# యువత భవిష్యత్తు కు కూటమి ప్రభుత్వం భరోసా

- ఏపీ గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర



**అనకావల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** నిరుద్యోగ యువతకు భారీ జాబ్ క్యాలెండరు విడుదల తో కూటమి ప్రభుత్వం భవిష్యత్ భరోసా కల్పించిందని రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం స్పష్టమైన కాలపరిమితితో కూడిన భారీ జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే వివిధ రంగాల్లో 6,28,347 ఉద్యోగాలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కేవలం నోటిఫికేషన్లే కాకుండా, పరీక్షల నిర్వహణ నుండి నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశను టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా క్యాలెండర్‌లో పొందుపరిచామని, ఇది అభ్యర్థులకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. ఇదిలావుంటే గత ఐదేళ్ల పాలనలో జాబ్ క్యాలెండర్ ఊసే లేదని, పరిశ్రమలను తరిమేసి లక్షలాది మంది యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. దానికి భిన్నంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విశాఖ వేదికగా అనేక ఎంఓయూలు కుదుర్చుకుంటూ, 23 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 25 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తోందని సురేంద్ర పేర్కొన్నారు. కాగా ముస్లిం సోదరలందరకి మళ్ళ సురేంద్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శిథిలావస్థకు చేరిన మునగపాక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం



**మునగపాక , మార్చి 20 (మనసులో మాట) :** మునగపాక మండల వ్యవసాయ అధికార కార్యాలయం శిథిలావస్థకు చేరి స్లాబ్ పేచ్చులు ఊడిపోయి శిథిలావస్థకు చేరింది. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పరవాడ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సారధ్యంలో 2000 సంవత్సరంలో అప్పటి హోం మంత్రి దేవేంద్ర గౌడ్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. అప్పట్లోనే కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో కార్యాలయాన్ని నిర్మాణం చేపట్టడంతో కార్యాలయం మేడపై వర్షపు నీరు నిలువు ఉండిపోయి స్లాబ్ పెచ్చులు ఊడిపోయి కార్యాలయ సిబ్బందిపై పడిన సందర్భాలు ఉన్నాయి. వర్షాకాలం అంతా కార్యాలయంలో సిబ్బంది బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. విత్తనాలు ఎరువుల కోసం వస్తున్న రైతులు కూడా మేడపై నీరు నిలిచిపోయి తాచు ఏర్పడి కాళ్లు జారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆ కార్యాలయం పై ప్రత్యేకమైన దృష్టి సారించి నిధులు మంజూరు చేసి వ్యవసాయ కార్యాలయం మరమ్మత్తులు చేపట్టడం గానీ, కొత్త కార్యాలయం నిర్మాణం చేపట్టడం గానీ చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవుళ్లతో రాజకీయం చేస్తే భస్మం కాక తప్పదు

- సృష్టి క్షేత్రం నర్సీపట్నం ప్రజల కోసం, రాజకీయాల కోసం కాదు : మాజీ ఎమ్మెల్యే గణేష్ కు చింతకాయల విజయ్ హెచ్చరిక



**నర్సీవట్నం ,మార్చి 20 (మనసులో మాట) :** నర్సీపట్నం అభివృద్ధిలో భాగంగా తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తే భస్మం కాక తప్పదని, ఇది రాజకీయాల కోసం కాదని నర్సీపట్నం ప్రజల కోసం చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలతో నిర్మిస్తున్న ఈ సృష్టి క్షేత్రం నర్సీపట్నం ప్రాంతానికి తలమానికంగా మారనుందని, దీని చుట్టూ వాటర్ స్టోరేజ్, వాకింగ్ ట్రాక్, పార్క్ వంటి సదుపాయాలతో అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన వివరించారు. అయితే, కొందరు రాజకీయ దురుద్దేశంతో, అక్రమ ఆక్రమణ దారులను అడ్డుపెట్టుకుని కోర్టుల ద్వారా ఈ దివ్యమైన ప్రాజెక్టును ఆపాలని కుట్రలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ఈ క్షేత్రం నిర్మాణం ఆపితే తాను రాజకీయాల నుంచి తప్పుకోవడానికైనా సిద్ధమేనని ఆయన సవాల్ విసిరారు. గత ఐదేళ్లు అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని గాలికొదిలేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్.. దేవుడి ద్రవ్యంపైనా, అభివృద్ధి పనులపైనా బురదజల్లడం మానుకోవాలని చింతకాయల విజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక దేవతలైన నూకాలమ్మ, మరిడమ్మ అమ్మవార్ల పట్ల నర్సీపట్నం ప్రజలకు అపారమైన భక్తి ఉందని పేర్కొన్నారు. 2018లో ఆలయ నిర్మాణం కోసం దాతలు ఇచ్చిన పది లక్షల రూపాయలను దండీలు వసూలు చేశారంటూ ప్రతిపక్ష నేతలు అవమానకరంగా మాట్లాడారని, ఆ నిధులను అత్యంత పారదర్శకంగా దేవాదాయ శాఖకు జమ చేశామని గుర్తు చేశారు. అలాగే, గతంలో మరిడమ్మ అమ్మవారికి సంబంధించి దొంగ బంగారం బాగోతం బయటపడిందని, అమ్మవారి నగలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పరీక్షిస్తే అందులో సుమారు 362 గ్రాముల బరువున్న ఒక హారం అసలైన బంగారం కాదని, అది నకిలీ (వన్ గ్రామ్ గోల్డ్) అని తేలిందని స్పష్టం చేశారు. దేవుడి విషయంలో ఇలాంటి మోసాలకు పాల్పడితే దేవుడు, ప్రజలు క్షమించరని ఆయన హితవు పలికారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాయకత్వంలో నర్సీపట్నం మున్సిపాలిటీకి 33 కోట్లు, నియోజకవర్గానికి 425 కోట్ల రూపాయలతో అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని విజయ్ వివరించారు.

తాండవ, రవణాపల్లి రిజర్వాయర్ల ద్వారా రైతాంగానికి సాగునీరు అందించేందుకు కాలువల ఆధునికీకరణ పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. రాబోయే మరిడమ్మ జాతరలు అత్యంత వైభవంగా జరగనున్నాయని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి, అలాగే సృష్టి క్షేత్ర నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలి

- తాగునీటి సమస్య ఉత్పన్నం కారాదు
- మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టరు ఎన్. ప్రభాకరరెడ్డి

**పార్వతీపురం , మార్చి 20 (మనసులో మాట) ప్రతినిధి :** పార్వతీపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టరు ఎన్. ప్రభాకరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పట్టణ అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రాథమిక లక్ష్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, చెత్త సేకరణ ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని హెచ్చరించారు. డ్రైనేజీల పూడికతీత పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న రోడ్లు, భవనాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీకి వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ బాధ్యతలు స్వీకరించడంతో పట్టణ అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు : డి.ఎస్.పి అభిషేక్



**పాడేరు ( టౌన్ క్రైమ్ ) , మార్చి 20 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని పాడేరు డిఎస్పి అభిషేక్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో గంజాయి సాగు రవాణాను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఒరిస్సా పోలీసులతో సంయుక్త తనిఖీలు నిర్వహించి గంజాయి రహిత సమాజానికి కృషి చేస్తున్నామన్నారు. ఒరిస్సా సరిహద్దుల నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కు సంబంధించిన పలు రహదారులను గుర్తించడం జరిగిందని ఆ రహదారులలో నిఘా వ్యవస్థ నిత్యం పనిచేస్తుందని అన్నారు. అక్రమ మాదకద్రవ్యాలు గంజాయి రవాణా అరికట్టేందుకు ఆంధ్ర ఒరిస్సా పోలీస్ అధికారులు సంయుక్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గంజాయి రవాణా, సాగు చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాడేరు, జి మాడుగుల సిఐలు పాల్గొన్నారు.

## త్వరలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ : మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

**అమరావతి ,మార్చి 20 (మనసులో మాట) :** త్వరలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిడోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఓ ప్రకటనలో వెల్లడించారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉగాది కానుకగా 10,060 పోస్టులతో జాబ్‌క్యాలెండర్ ఇచ్చామని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 16, 347 ఉపాధ్యాయ పోస్టు లతో పాటు ఎస్సై, కానిస్టే బుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్థానిక యువత నైపుణ్యా లను గుర్తించి ఇంటినుంచే పని అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

# అభివృద్ధి దిశగా విశాఖ జిల్లా

- పంచాంగకర్తలు బ్రహ్మశ్రీ అక్కాజోస్యుల రమేశ శర్మ, గిరి శ్రీనివాస శర్మ
- వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో అట్టహాసంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు
- ముఖ్యఅతిథిలు గా భీమిలి ఎమ్మెల్యే గంటా, జిల్లా కలెక్టర్, జేసీ, వీఎంఆర్డీఏ కమిషనర్ తదితరులు




**విశాఖ సిటీ , మార్చి 20 (మనసులో మాట) :** పరాభవ నామ సంవత్సరంలో విశాఖపట్టణం జిల్లా మరింత ప్రగతి సాధిస్తుందని, అభివృద్ధి దిశగా దూసుకెళ్లనుందని పంచాంగ కర్తలు జోష్యం చెప్పారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జరిగిన ఉగాది వేడుకల్లో పరాభవ నామ సంవత్సర ఫలితాలను పంచాంగ కర్తలు బ్రహ్మశ్రీ అక్కాజోస్యుల రమేష్, గిరి శ్రీనివాస శర్మ వెల్లడించారు. ముఖ్య అతిథులుగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అతిథులను అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి సంప్రదాయ రీతిలో వేదిక వద్దకు తీసుకెళ్లారు. పంచాంగకర్తలు పంచాగం శ్రవణం చేయగా అతిథులంతా విశేష అంశాలను వేదికపై నుంచి ఆసాంతం విన్నారు. అనంతరం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది తెలుగు ప్రజలందరికీ నూతన ఆరంభానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ కొత్త ఆశలు, సంకల్పాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక జీవనశైలిలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్నప్పటికీ, మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అహంకారం విడిచి వినయంతో జీవిస్తే వ్యక్తిగతంగా మాత్రమే కాక సమాజ పరంగా కూడా ఐక్యత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఐక్యంగా జరుపుకోవాలన్నారు. నగర అభివృద్ధితో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువతను, కవుళను అభినందిస్తూ, కవితలు, ప్రసంగాల ద్వారా సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నారని ప్రశంసించారు. విఎంఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను విశాఖలో విజయవంతంగా నిర్వహించామని, దానిలో యోగాడే, ఇతర కార్యక్రమాలు ఉన్నాయని గుర్తు చేశారు. యోగా డే విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి లేఖ వచ్చిందని చెప్పారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వం, సంస్థలు, సమాజం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కవి సమ్మేళనం విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఆర్.ఓ. శేషశైలజ, టూరిజం శాఖ అధికారులు కల్యాణి, మాధవి, జగదీశ్, వి.ఎం.ఆర్.డి.ఏ. సెక్రటరీ మురళీకృష్ణ, సీఈ వినయ్ కుమార్, డీఎస్వో భాస్కరరావు, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, సమాచార శాఖ డీడీ కె. సదారావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది

- విశాఖ టిడిపి అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మైనారిటీ నాయకులు



**విశాఖ సిటీ , మార్చి 20 (మనసులో మాట) :** విశాఖ టిడిపి అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్ కి,ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణకి ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ విశాఖ ముస్లిం మైనారిటీ నాయకులు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ. రంజాన్ సందర్భంగా ముస్లిం వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ చిన్న రెహమాన్, విశాఖ పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ అనీఫ్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ జఫ్రుల్లా, విశాఖపట్నం అధికార ప్రతినిధి షేక్ బాబ్జి, విశాఖ ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ కలిశా, విశాఖపట్నం ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వినతులు వెల్లువ



**పాడేరు ( టౌన్ ) , మార్చి 20 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ సమావేశం మందిరంలో శుక్ర వారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) పలు సమస్యలపై వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించుచున్న పి.జి.ఆర్.ఎస్ కు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐటీడిఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు పెద్ద ఎత్తున అర్జీదారులు వచ్చి వారి విజ్ఞతులను సమర్పించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ తో పాట అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, ఐటీడిఏ ఇంచార్జి పిఓ వెంకటేశ్వర్లు, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, మండల్ తహసీల్దార్స్,వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ ప్రజ సమస్య ల పరిస్కార వేదిక లో రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించు చున్నారు. పాడేరు మండలంలో గల డోకులూరు గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భూదాతలకు ఉపాధి కల్పించాలని ఆ గ్రామస్తులు కోరారు. 9 మంది భూతాతలు ఉన్నామని తమకు ఉన్న వ్యవసాయ భూమిని పాఠశాల నిర్మాణానికి ఇచ్చామని తమకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి కోరుతూ వారి ఆవేదనను వ్యక్తం చేశారు. పాడేరు మండలానికి చెందిన గుండెలు పంచాయితీ ఒంచడి గొంది గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని ఆ గ్రామస్తులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులను అందజేశారు. తమ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి కృషి చేయాలని మీడియా ముందు వారి ఆవేదనను వెల్లడించారు.

# జాబ్ క్యాలెండర్ పై నిరుద్యోగులు, పోటీ పరీక్షల విద్యార్థులు హర్షం

**విశాఖ సిటీ , మార్చి 20 (మనసులో మాట) :** ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ పై నిరుద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు శుక్రవారం విశాఖలోని ఎంవిపి కాలనీ లో హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# విశ్వ హిందూ పరిషత్ సేవలు దేశానికి శ్రీరామరక్ష

- సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేది విశ్వ హిందూ పరిషత్ మాత్రమే
- ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు
- విశ్వ హిందూ పరిషత్ ప్రముఖులతో భేటీ



**అనకావల్లి రూరల్ , మార్చి 20 (మనసులో మాట) :** విశ్వ హిందూ పరిషత్ సేవలు దేశానికి శ్రీరామ రక్ష అని ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామిక వేత్త , ఆధ్యాత్మిక వేత్త ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం వి ఆర్) ను విశ్వహిందూ పరిషత్ (వి హెచ్ పి) జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం పట్టణం, నర్సింగ రావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచారానికి మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారంగా ఎం.వి.ఆర్ ఒక లక్ష రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించి, విశ్వ హిందూ పరిషత్ ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్నకార్యక్రమాలకు తన మద్దతును తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా కోట్లాది రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీలోకి వస్తున్నారనే వార్త పట్ల వి. హెచ్.పి నేతలు హర్షం వ్యక్తం చేశారు. హిందూ సంప్రదాయాలనుగౌరవిస్తూ, ధర్మ రక్షణకు అండగా ఉంటూ రాష్ట్రంలో ఎవరు చేయని విధంగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ఎం.వి.ఆర్ రాజకీయాల్లోకి రావడం మాకు ఆనందంగా ఉందని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులుతెలియజేశారు. ట్రస్టు ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలలో మంచి స్పందన రావడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విహెచ్‌పి అధ్యక్షులు డాక్టర్ డి.డి. నాయుడు, సహ కార్యదర్శి పీలా హేమ జగదీష్ నాయుడు, ఉపాధ్యక్షులు రాపిడి రామకొండరావు, కటకం లక్ష్మణరావు, కాళహస్తి రమేష్ లతో పాటు ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి ఇంచార్జ్ గైపూరి రాజు,అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదలకు ఎంతో చేయూత

- సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రగడ నాగేశ్వరరావు

**మునగపాక , మార్చి 20 (మనసులో మాట) :** మునగపాక మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మునగపాక మండలంలో అనారోగ్యానికి గురై హాస్పటల్లో చికిత్స చేయించుకున్న వారికి బాసటగా సీఎం సహాయ నిధి కింద మంజూరైన మునగపాక గ్రామానికి చెందిన గోగుల నెహ్రూకు రూ.30,383, మళ్ళ మణీంద్రకు రూ.32,500, అలాగే తోటాడ గ్రామానికి చెందిన సేనాపతి అప్పలరాజుకు రూ.16వేలు సాయం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, దాడి శివ, కాంద్రేగుల శంకర్, ఉల్లింగల గోవింద, దాడి శ్రీను, నాయుడు, పెటకంశెట్టి రాజునాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# రుణాలు తీసుకోకపోతే కొనుగోలు చేయరా

- ఆదివాసులు ఉంటే అంత చులకన ... మన్య ప్రజల పొట్ట కొడుతున్న జి సి సి సహకార సంస్థ
- రుణాలు తీసుకున్న రైతుల కాపీ గింజలు మాత్రమే జిసిసి అధికారులు కొనుగోలు చేస్తారా
- జిసిసి నుండి కాపీ రైతులు రుణాలు తీసుకున్న తీసుకుపోయినా గిరిజన సహకార సంస్థ గిట్టుబాటు ధర కల్పించి కాపీ రైతులు దగ్గర ఉన్న ఆర్గానిక్ కాఫీ కొనాల్సిందే ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

**చింతపల్లి , (మననులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ. గిరిజన సహకార సంస్థ నుంచి రుణాలు తీసుకున్న రైతుల నుంచి కాఫీ గింజలు కొనుగోలు చేయుచున్నట్లు డివిజనల్ మేనేజర్ డి సింహాచలం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తారు. కొనుగోలు విషయంపై గిరిజన సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాం మనీ అని అన్నారు చింతపల్లి మండలం ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్రబందల గ్రామంలో గిరిజన రైతులు జిసిసి కాఫీ గింజలు కొనుగోలు చేయాలని ఆందోళన చేశారని జిసిసి డివిజనల్ మేనేజర్ డి .సింహాచలం స్పందించిన విషయం తెలిసినదే. ఈ ఏడాది డివిజన్ పరిధిలో అపెక్స్ కమిటీ నిర్దేశించిన లక్ష్యం మేరకు కాఫీ గింజలను కొనుగోలు చేసాం అనడం అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు 2016 నుండి 2025 వరకు ఒక రైతుకి కనిష్టంగా ఒక ఎకరానికి 10 వేలు గరిష్టంగా రెండు ఎకరాలకు 20 వేలు. ఇచ్చామన్నారు సబ్ డివిజన్ పరిధిలో నుసుమారు మూడు కోట్ల రుణాలు పెండింగ్లో ఉన్నాయని. మేము ఇచ్చిన రుణం వరకే కాఫీ గింజలు కొను గోలు చేస్తాం మిగతా కాఫీ గింజలు కొనుగోలు చెయ్యం అనడం వలన కాఫీ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నానని అని అన్నారు ఆర్గానిక్ చెర్రీ కాఫీ కిలో 270 పార్చ్మెంట్ కిలో 450 రోబస్ట్ కాఫీ కిలో 170. రూపాయలకు కొను గోలు చేస్తాం అని కాఫీ రైతులకు జీసిసి అధికారులు సమావేశాలు పెట్టి కరపత్రాలు పంచి కాఫీ రైతుల దగ్గర ఉన్న కాఫీ గింజలు కొనుగోలు చేయకుండా డివిజన్ పరిధిలో అపెక్స్ కమిటీ నిర్దేశించిన లక్ష్యం మేరకు కొనుగోలు చేసాం అని అనడం వలన రైతులు అందరూ నిరాశ చెందుతున్నారని అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేట్ వ్యాపారస్తుల తో కుమ్మక్కై ఆర్గానిక్ కాఫీ కొనకుండా గిరిజన సహకార సంస్థ ఖజానా ఖాళీ చేసి నాణ్యత లేని కాఫీ గింజలు కొని జిసిసి అధికారులు జేబులు నిప్పుకుంటు గిరిజన సహకార సంస్థకు చెడ్డపేరు తీసుకుని వస్తున్నారని జీసీసీ అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని అని అన్నారు. ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్రబందల గ్రామంలో సుమారు 70 టన్నుల కాఫీ గింజలు ఒక గ్రామంలోని నిలువలు ఉన్నాయని అలాగే చింతపల్లి జికె వీధి మండలాలలో అనేక గ్రామాల్లో కాఫీ గింజలు భారీ ఎత్తున నిల్వలు ఉన్నాయని జి సిసి గిట్టుబాటు ధర కొంటుందని నమ్మి మోసపోయారని పేర్కొన్నారు. గిరిజన సహకార సంస్థ అధికారులు మాటలు ఇలా నమ్మాలని ప్రశ్నించారు. జిసిసి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని కాపీరైతుల దగ్గర ఉన్న ఆర్గానిక్ కాఫీ గింజలు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.



# గేట్ ఫలితాల్లో సత్తా చాటిన హర్షిత్

**దేవరావల్లి , మార్చి 20 (మననులో మాట) :** మండలంలోని నాగయ్యపేట గ్రామానికి చెందిన వేచలపు హర్షిత్ గేట్ ఫలితాలలో ఆల్ ఇండియా 67 ర్యాంకు సాధించి ఫలితాల్లో సత్తా చాటాడు. తల్లిదండ్రులు వేచలపు నరేంద్ర, పార్వతిదేవి దంపతులు కుమారుడు సాధించిన విజయానికి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గతంలో వీళ్ళ అమ్మాయి వేచలపు వర్షిణీ ఎంబిబిఎస్ లో సత్తా చాటి గవర్నమెంట్ మెడిసిన్ కాలేజీలో ఎంబిబిఎస్ చదువుతున్నారు. ఆ పిల్లలు చదువు పట్ల ఉన్న శ్రద్ధకు సాధిస్తున్న విజయాలకు ఆ గ్రామంలోని వారంతా ఆ ప్రతిభావంతులైన వర్షిణీ, హర్షిత్ కు పలువురు పెద్దలు, గ్రామంలోని యువత వారికి అభినందనలు తెలియజేశారు.



మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రాజ్ కుమార్ కు రోలుగుంట రైతుల తరపున శుభాకాంక్షలు : బంటు రాజు



**రోలుగుంట , మార్చి 20 (మనసులో మాట) :** రోలుగుంట మండల కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ కుమార్కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం లభించడం మండల రైతులలో మకరందానందాన్ని మేల్కొల్పింది. రైతు సంక్షేమానికి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలుకు చేసిన అసాధారణ కృషికి ఈ గొప్ప గుర్తింపు వచ్చింది. రోలుగుంట మండల రాజ్ కుమార్ను హృదయపూర్వకంగా ఐటీడీపీ అధ్యక్షులు బంటు రాజు డాక్టర్ అభినందించారు. డాక్టర్ రాజ్ కుమార్ మా మండల రైతులకు ఆధునిక వ్యవసాయ శాస్త్రం, పంటల సంరక్షణ, మట్టి పరిశీలన వంటి కార్యక్రమాల ద్వారా అపార సేవలందించారు. ఈ ఉగాది పురస్కారం వారి అల్ప కృషికి తగిన గౌరవం. మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాలని మా రోలుగుంట మండల రైతుల తరపున ఆకాంక్షిస్తున్నాము' అని బంటు రాజు తెలిపారు.

## ఇందన రేట్లు పెరుగుదలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం : సీపీఐ



**పార్వతీపురం , మార్చి 20 (మనసులో మాట) :** ఇందన రేట్లు పెరుగుదలకు,కొరతకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ కుమార్ అన్నారు. ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధ ప్రభావాలు భారత్ పై నెమ్మది నెమ్మదిగా ఆ ప్రభావం చూపిస్తుందని దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు. నెమ్మది నెమ్మదిగా ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ఇటీవల గ్యాస్ ధరపై 60 రూపాయలు పెంచగా నేడు పెట్రోల్ పై రెండు రూపాయల యాభై పైసలు పెంచి వినియోగదారులపై భారాన్ని పెంచుతున్నారు. ఇప్పటికే గ్యాస్ మార్కెట్లో కృత్రిమశీ గా గిరాకిని పెంచి అధిక రేట్లకు అమ్మకాలు జరుపుతున్న సంఘటన వల్ల పేద ప్రజలు పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యిందన్నారు.ఈ యుద్ధం వలన ఎవరికి లాభం ఎవరికి నష్టం అనేది బేరేజ్ చేసుకుంటే అంతిమంగా ప్రజల పై బారాన్ని మోపే దిశగా అడుగులు వేయటం ముమ్మాటికీ ఇది పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఇప్పటికైనా ప్రజలపై భారాన్ని పెంచకుండా తగు చర్యలు ముందస్తుగా చేపట్టాలని ఆయన కోరారు.

## వ్యవసాయ పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**దేవరాపల్లి , మార్చి 20 (మనసులో మాట) :** అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఉమామహేశ్వరరావు , డాక్టర్ చంద్రశేఖర్ స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్.వై. కాంతమ్మతో కలిసి మండలంలోని మారేపల్లి, తెనుగుపూడి, దేవరాపల్లి వివిధ గ్రామాల్లో క్షేత్ర పరిశీలన చేసి వివిధ పంటలను పరిశీలించారు .ముఖ్యంగా నువ్వుల పంట పూతదశలో ఉన్నది కాబట్టి ప్రస్తుత పడిన కొద్దిపాటి వర్షాలకు పంటకు అనుకూలమా, కాదా అనే విషయం రైతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పిందె దశలో ఉన్న వేరుశనగ, కార్సీ దశలో ఉన్న చెరుకు పంటను పరిశీలించారు. వేరుశనగ పంటలో అక్కడక్కడ మొక్కలు చనిపోవడం జరుగుతుందని గమనించి ఎక్సో కొనజోల్ 1 లీటరు / 2 ఎం. ఎల్ మందును, అలాగే ప్రొపి కొనజోల్ 1లీటర్ కు / 1 ఎం. ఎల్ మందును మొక్కలు మొదలు తడిసే విధంగా పిచికారి చేయాలని సూచించారు. రాబోవు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా నీరు బయటకు పోయే విదంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పారిశ్రామిక ప్రాంత విలేఖర్ల సంఘ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**మల్కాపురం , మార్చి 20 (మనసులో మాట) :** తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని "పారిశ్రామిక ప్రాంత విలేకరుల సంఘ" సభ్యుల ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు ముప్పిడి వెంకటగిరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ గణబాబు తో పాటు, జనసేన పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు అంగ ప్రశాంతి, మల్కాపురం శాంతి భద్రతల విభాగ సీఐ గొలగాని అప్పారావు, సీనియర్ పాత్రికేయులు, కళా రత్న అవార్డు గ్రహీత సుంకర చలపతిరావు, అభయ ఆంజనేయస్వామి ఆలయ ట్రస్టు చైర్మన్, సత్యాల శ్రీను, 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్న, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పండితులతో పంచాంగ శ్రవణం పఠించి అతిథులు చక్కగా ఆలకించారు. అనంతరం కవులు తమ తమ కవిత్వాలను వినిపించారు. తదుపరి సంఘ సభ్యుల సమక్షంలో శాసనసభ్యులు గణబాబుకు సాలువా కప్పి ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం అయినటువంటి సింహాద్రి అప్పన్న విగ్రహాన్ని బహుకరించడం జరిగింది. అదేవిధంగా గణ బాబు చేతుల మీదుగా అంగ ప్రశాంతి, సీఐ గొలగాని అప్పారావు, సుంకర చలపతి రావు, సత్యాల శ్రీను తో, పాటు కవులకు పురోహితులకు, సాలువలు కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ రోజున పారిశ్రామిక ప్రాంతం విలేకరులు సంఘ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణంతోపాటు కవి సమ్మేళనం నిర్వహించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని, వక్తలు పేర్కొన్నారు. తదుపరి పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పాత్రికేయ రంగంలో 30 వసంతాలు పూర్తి చేసుకున్న "ఆంధ్రజ్యోతి "దినపత్రిక పాత్రికేయులు ముప్పిడి వెంకటగిరి కి గణబాబు తో పాటు సంఘ సభ్యులు అందరూ కలిసి సాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు పాత్రికేయులతోపాటు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## జీవ జాతులలో అంతరించిపోతున్న పిచ్చుకలు

- ప్రయోజనకారి పిచ్చుక ను రక్షించికోవాలంటున్న జీవ వైవిధ్య సంరక్షకులు
- పంటలను ఆశించే క్రిమి కీటకాలను సైతం నాశనం చేసి రైతుకు మేలు చేకూర్చే పిచ్చుక
- సెల్ టవర్స్ రేడియో ధార్మికత ప్రభావం తోనే పిచ్చుక జాతి మనుగడకు ముప్పు
- మన ఇంట పిచ్చుకలను -మనమే రక్షించుకుందాం నినదించిన విద్యార్థులు
- పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన
- రాష్ట్ర జీవవైవిధ్య సంరక్షణ, వృక్ష మిత్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** కిచకిచమంటూ ఇళ్ళ ముందు తిరిగాడే పిచ్చుక లు మన చిన్న నాటి నేస్తం, బాల్యపు జ్ఞాపకం, చిన్న ప్రాణి తో మనిషికి ఉన్న సంబంధం ఏనాటిదో. నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం. పిచ్చుకను ఇంటి పిచ్చుక గా కూడా పిలుస్తుంటారు. వ్యవసాయం ప్రారంభించిన తొలినాళ్ళ లో పశుపక్షాదుల పట్ల శ్రద్ధ వహించేవాటిలో పిచ్చుక ఒకటి. అందుకే పండిన వరి ధాన్యపు కుంచెలను ఇళ్ళ ముంగిట వేలాడదీస్తే ఆహారం గా తీసుకునేవి. రైతులకు పిచ్చుకల పట్ల అంత శ్రద్ధ చూపడానికి, పంటలను ఆశించే క్రిమి కీటకాలను సైతం నాశనం చేసి రైతుకు ఎంతో ఉపయోగపడుతుండేవి. అలాం టిది ప్రస్తుత పరిస్థితి లలో అంతరించి పోతున్న జీవ జాతులలో పిచ్చుకలు చేరిపోయాయి. దీనంతటికీ సెల్ టవర్స్ యొక్క రేడియో ధార్మికత ప్రభావమేనని పలువురి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రయోజనకారి పిచ్చుకలను కాపాడుకునే బాధ్యత అందరిదేనని జీవ వైవిద్య సంరక్షకులు అంటున్నారు. ఏదేమైనా పిచ్చుక జాతి ని కాపాడుకోవడానికి తక్షణ కర్తవ్యం గా బావించి ఇళ్ళ ముందు గూడు కట్టి పిడికడు గింజలు, కాసిన్ని నీళ్ళు పెడితే కొంత మేర సంరక్షించినట్టవుతుంది. కాగా అనకాపల్లి మండలం ఎరుకువానిపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రపంచ పిచ్చుక ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షమిత్ర, రాష్ట్ర జీవ వైవిద్య సంరక్షణ అవార్డు గ్రహీత, మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్ మాట్లాడుతూ పిచ్చుక జాతి ని రక్షించాలన్న తక్షణ కర్తవ్యం ప్రతి ఒక్కరూ ఇంటింటా గూడు కట్టి, పిడికిడి గింజలు కాసన్ని నీళ్లు పెట్టి పిచ్చుకలను కాపాడుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో జీవ వైవిధ్య సంరక్షణలో కర్తవ్యం నిర్వహించాలని విద్యార్థులను చైతన్యపరిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో ధాన్యపు కుంచులను,నీరు తాగే పాత్రలను పక్షుల కొరకు గూళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం విద్యార్థులు అందరు ఉత్సాహంగా వేసవికాలంలో పక్షుల కోసం ప్రతి విద్యార్థి కొన్ని నీళ్ళు, కాసిన్ని తిండి గింజలు ఏర్పాటు చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కె.ఎన్ మూర్తి , బి.వై.వి.ఎస్ కృష్ణారావు, డి.శ్రీలత, జి. ఉమా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అరిగా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో సర్జరీ చేయించుకున్న జనసేన గోపిను ఫోన్లో పరామర్శించిన కొణతాల

- గోపి ని కలసి ధైర్యం చెప్పిన జనసేన అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్ కి



**అనకావల్లి టౌన్ , మార్చి 20 (మనసులో మాట) :** మండలం లోని కొప్పాక గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గోపి నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తూ బైక్ నుండి పడిపోయి కాలికి గాయం అయి శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. కొణతాల వీరాభిమాని, రాంకీ ముఖ్య అనుచరుడు తమ జనసైనికుడు ప్రమాదంలో గాయపడ్డాడు అని తెలిసి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్టీ అనకాపల్లి ఇన్చార్జి రామ్కిని వెళ్లి పరామర్శించమని ఆదేశాలు జారీ చేశారు. రామకృష్ణ ఆదేశాల మేరకు అందరికీ అందుబాటులో ఉండే రాంకీ తక్షణమే ఈత గోపి స్వగృహానికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అక్కడనుండే రామకృష్ణ ఫోన్ ద్వారా గోపిని పరామర్శించి ధైర్యం తెలిపారు. రామ్ కి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ అవసరమైన మేమున్నామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. తన నివాసానికి వచ్చి ధైర్యం చెప్పిన రాంకీ కి ఫోన్ ద్వారా పరామర్శించిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ మనిషి కష్టంలో ఉంటే తక్షణమే స్పందించే నాయకుడు మా రామ కృష్ణుడు అన్నారు. ఈ పరామర్శలో కొప్పాక జనసేన నాయకు లు 84 వ వార్డు ఇంచార్జ్ దుర్గ, జగదీష్, బాలాజీ, గిరీష్, రాజా, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రతపై ఏకలవ్యలో అవగాహన



**డుంబ్రిగుడ , మార్చి 20 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని స్థానిక ఏకలవ్య పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల భద్రతకై ప్రభుత్వం,, పోలీసులు తీసుకున్న చర్యలపై విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ గంజాయి రవాణా చేయడం, సేవించడం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పరచడంతో పాటు వాటి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పరిచారు. వచ్చే వేసవి సెలవులలో విద్యార్థినిలు విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు గురి కావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా గ్రామీణ విద్యార్థులకు ఢిల్లీ ఫిజిక్స్ వాలా సహకారంతో

## మండల స్థాయి ఐఐటీ నీట్ కోచింగ్ ప్రారంభం



**రోలుగుంట , మార్చి 20 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా. ఢిల్లీ ప్రముఖ ఫిజిక్స్ వాలా, సమర్పణ సేవా, వేద విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు తక్కువ ధరలో నాణ్యమైన కోచింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు.సమర్పణ సంస్థ స్థాపకుడు కిల్లాడ సత్యనారాయణ, వేద విద్యా సంస్థ నిర్వాహకుడు పోతల ప్రసాద్ నాయుడు జరుగుతుందని, సుమారు 50 మంది ఐఏఎస్,సమక్షంలోఈ బృహత్తర కార్యక్రమం నిర్వహణ ఐపీఎస్ అదికారులు, ప్రముఖుల పర్యవేక్షణలో కోచింగ్ ఏర్పాట్లు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఐఐటీ జెఈ మెయిన్ అధునాటిక్, నీట్ అండర్ గ్రాడ్యుయేట్, 8,9, 10 తరగతుల ఫౌండేషన్ కోర్సులు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, జీవ శాస్త్రం సబ్జెక్టుల్లో అందించబడతాయి. అనుభ వజ్ఞుల అధ్యాపకులు, సంక్లిష్ట ఆధారిత బోధన, ప్రతి 15 రోజులకు పరీక్షలు విశ్లేషణ, సందేహ నివృత్తి సమావేశాలు, పోటీ పరీక్షల మార్గదర్శనం, ఆన్ లైన్ గ్రంథాలయం, అధ్యాపకుల గమనికలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యక్తిగత ప్రగతి విశ్లేషణ వంటి ప్రత్యేకతలతో ఈ కోచింగ్ జరుగుతుంది. నగరాలకు వెళ్లి లక్షల రూపాయల ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు, ఇంటి దగ్గరే ప్రశాంతంగాఇంటి భోజనంతో ఏకాగ్రత చదువు, బలమైన సంక్లిష్ట పునాది,ఆత్మవిశ్వాసం, సరైన పరీక్షా వ్యూహం, వ్యక్తిగత అధ్యయన ప్రణాళికలు వంటి ప్రయోజనాలు విద్యార్థులకు లభిస్తాయి.పరిమిత సంఖ్యలో విద్యార్థులతో నాణ్య బోధన జరుగుతుంది. అలాగే జాతీయస్థాయిలో సివిల్స్ లో 22వ స్థానం సాధించిన కిల్లాడి సత్యనారాయణశిష్యురాలు గీతిక అరోరా ఈ యొక్క సంస్థలో తన వంతు భాగంగా 100 మందిని దత్తత తీసు కోవడానికి ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మాకవరపాలెం వెంకటరమణ నిర్వహణలో ఎంట్రన్స్ పరీక్ష కొండల అగ్రహారం జీవన్ రాయ్ విద్యా సంస్థలో 29 మార్చి 2026 ఉదయం 9గంటలకు 7,8,9 తరగతులకు వేర్వేరుగా గణితం, భౌతిక రసాయన శాస్త్రాలు, జీవ శాస్త్రం 100 మార్కుల పరీక్షలు.ఈ పరీక్షల్లో మొదటి 50 మంది మంచి మార్కులు సాధించిన విద్యార్థులకుఉచిత కోచింగ్ అందుతుంది. ఏప్రిల్ మొదటి వారంలో తరగతులు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు

## అనకాపల్లి జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం జనరల్ సెక్రటరీగా గొంది సిద్దు



**రోలుగుంట , మార్చి 20 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం జనరల్ సెక్రటరీ గొంది సిద్దు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల పై యువతి పాత్ర చాలా ముఖ్యమైనదని వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్యంగా యువతకి ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా నాకు ఈ అధికారం దక్కిందని ఆయన అన్నారు.ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలు బలోపేతానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కూడా స్పందిస్తూ, పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పని చేయాలని సూచించారు. అలాగే నేను పుట్టిన జన్మస్థలంతో పాటు నా సొంత మండలం రోలుగుంట యూత్ ని బలోపేతం చేసేందుకు వారికున్న సమస్యలపై పోరాడేందుకు నా చాయిశక్తుల పార్టీకి టైం కేటాయించి వారికి నేను వెన్నంటే ఉంటూ సమస్యల పరిష్కారానికి ముందుకు నడుస్తానని ఆయన వెల్లడించారు. ఈ ప్రెస్ మీట్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో ఘనంగా బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



**అనకావల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** అనకాపల్లి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈవెంట్ ఆర్గనైజర్ కర్రీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భరత నాట్యం, తెలంగాణ బోనాలు నృత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయినందున సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కాగా తెలుగు తొలి పండగ ఉగాది ఉత్సవాలు బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు నర్సింగరావు, చైర్మన్ పి.ఎస్ అప్పారావ్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎస్.ఎం.కె జోగినాయుడు, పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భర్సికాన శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ. బుద్ధశివ, ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, క్లబ్ డైరెక్టర్లు బుద్ధ శ్రీనివాసరావు, అప్పలనాయుడు, బుద్ధ లక్ష్మణరావు, బొడ్డేడ రాజేష్, పీ.వీ సత్యనారాయణ, కాండ్రేగుల జగ్గారావు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొత్స వారమ్మాయికి గట్టి పరీక్షే..!

**చీపురుపల్లి , మార్చి 20 (మనసులో మాట) :** బొత్స సత్తిబాబు..చీపురుపల్లి నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడుగా చలామణి అయిన ఆయన.. మొన్న ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు.. కాని..అంతకుముందే ఆయనకు తన నియోజకవర్గంలో ప్రాభవం తగ్గిపోతూ వచ్చింది.. ఎందుకు అలా..? ఢిల్లీకి రాజైనా.. ఈ సూత్రాన్ని మాత్రం బొత్స సత్యనారాయణ ఉరఫ్ సత్తిబాబు ఒంటబట్టించుకోలేదు.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినా కుప్పాన్ని ఏ దశలోనూ విస్మరించలేదు.. అలాగే.. రాజశేఖరరెడ్డి కూడా.. ఢిల్లీ వెళ్ళినా..సీఎం పీఠాన్ని అధిరోహించినా ఆయన ప్రాధాన్యత కడప జిల్లా.. మరీ ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గం..ఈ ఇద్దరు పెద్ద నేతలూ తాము ఎంత స్థాయికి ఎదిగినా..ఇంకెంత బిజీగా ఉన్నా కూడా సొంత జిల్లాలను..సొంత నియోజకవర్గాన్ని విడిచిపెట్టలేదు.. తమ నియోజకవర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ.. అక్కడి ప్రజలు నిరంతరం తమ నామస్మరణే చేసుకునేలా వ్యవహరించారు.తాము బిజీగా ఉంటూ నియోజకవర్గాన్ని సందర్శించే వీలు పెద్దగా ఉండని పరిస్థితుల్లో తమ తరపున వ్యవహారాలు నడిపేందుకు సొంత మనుషుల్ని ఏర్పాటు చేసుకున్నా మొత్తం వ్యవహారాల్ని వారి మీద వదిలేయకుండా.. ఆయా వ్యక్తులకు ఎప్పటికప్పుడు చెక్ పెడుతూ తమ ఉనికిని కాపాడుకుంటూ వచ్చారు..ఇక్కడే సత్తిబాబు దెబ్బతిన్నారు..2009 నుంచి.. ఆయన జిల్లాకు దూరం అవుతూ వచ్చారు.ఇక 2014 ఓటమి తర్వాత మరీ నల్లపూస అయిపోయారు. 2014..19 మధ్య ఆయన జిల్లాకు ఎప్పుడు వచ్చిందీ.. వెళ్లిందీ..ఎవరికీ తెలియని పరిస్థితి..2019 లో మళ్ళీ గెలిచి మంత్రి అయినా ఆయన వ్యవహారశైలిలో మార్పు లేదు..జిల్లాకి..సొంత నియోజకవర్గానికీ చుట్టపు చూపే..ఆయన రాష్ట్రంలో మంత్రిగా అధికారంలో ఉండగానే ఇక్కడ జిల్లాలో అధికారం చేజారిపోయింది.. "ఇంకొకరి" చేతుల్లోకి వెళ్ళిపోయింది..అంతలోనే 2024 ఓటమి..మాజీ హోదా..తర్వాత శాసనమండలి సభ్యుడిగా అవకాశం దక్కినా.. మండలిలో ఇప్పుడు జిల్లాకి ఆయన మరీ దూరం అయ్యారు.. నియోజకవర్గంలో జనం సొంత పార్టీలోనే వేరే గూటిలోకి చేరిపోయారు.. బొత్స ఉండేది విశాఖలో.. ఆయన్ని కలవడం కష్టం.. ఇదంతా ఆయనకే నష్టం.. జనం ఇప్పటికీ ఆయన పేరును జపిస్తున్నా ఆయన వైభోగం కోసం తపించడం మానేశారు.. ఆయన ఇప్పుడు సర్వం సహా చక్రవర్తి కాదు..నిర్దేశకుడూ కాడు..మా సత్తిబాబు అంతే.. ఇది ప్రాకృతం కాదండోయి.. స్వయంకృతం..! ఇలాంటి దశలో సత్తిబాబు తన కుమార్తెకు చీపురుపల్లిలో పట్టాభిషేకం జరిపించేందుకు ఉద్యుక్తం అవుతున్నారు. జనం అయితే ఆమెకు బాగానే జేజేలు పలుకుతున్నారు. అయితే కొన్ని శక్తుల ప్రభావాన్ని దాటి ఆమె జనంలోకి దూసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. సత్తిబాబు ఆరోగ్యం అంతగా సహకరించని పరిస్థితుల్లో తండ్రి ప్రత్యక్ష ప్రమేయం కంటే ఆయన పేరే తన బలిమి పెరగడానికి దోహద పడే పరిస్థితుల్లో ఆమె ఎదుట ఉండేది పెద్ద సవాలే.. చూడాలి..బొత్స వారి పట్టి ఈ పరిస్థితిని ఎంత గట్టిగా అధిగమిస్తుందో..!

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## గంజాయి అక్రమ రవాణా.. నిందితుడికి పదేళ్ల కఠిన కారాగారం



**చోడవరం , మార్చి 20 (మనసులో మాట) :** భారీ స్థాయిలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డ నిందితుని కి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ స్థానిక 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణరావు శుక్రవారం తీర్పు వెలువరించారు . కారాగార శిక్ష తోపాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించ లేనట్లయితే అదనంగా మరో రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సిం దిగా న్యాయ మూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు . ఇదే కేసులో రెండవ నిందితుడు పరారీలో ఉండి ఏళ్ల తరబడి అతనిపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ పెండింగ్ లో ఉండడంతో నిందితులు ఇద్దరిని వేరు చేసి మొదటి నిందితుడు విజయనగరం జిల్లా వాసి కోరుకొండ అప్పలనాయుడు అలియాస్ రాజు(32)పై మోపిన నేరాభియోగాన్ని జిల్లా జడ్జి విచారించి తుది తీర్పు చెప్పారు. అనకాపల్లి ఎస్పీ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు . 2015 సంవత్సరం జూలై నెల 16వ తేదీన అప్పటి చోడవరం పోలీసు సబిన్స్పెక్టర్ బి.వి.రమణయ్య తన సిబ్బందితో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా బీఎన్ రోడ్డు లో తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో మోటార్ సైకిల్ పైలట్ సహాయంగా లారీపై 175 కిలోగ్రాముల గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి. గంజాయి తోపాటు లారీ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు ప్రధాన నిందితుడు కోరుకొండ రాజుతో పాటు ఆరుగురు నిందితులపై ఎన్ డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసారు. కేసుకు సంబంధించి పరారైన రెండవ నిందితుడు కిల్లో బాబూరావు పై ఎన్బీడబ్ల్యూ పెండింగ్ లో ఉండడంతో అతనిపై ఉన్న కేసును వేరుచేసినాడు దర్యాప్తు కొనసాగిస్తూ ప్రధాన నిందితుడు రాజు కేసులో మోపిన అభియోగాలు రుజువు చేయడంలో చోడవరం పోలీస్ యంత్రాంగం, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురుపల్లి సూర్య నారాయణ, కోర్టు మానిటరింగ్ సిబ్బంది సఫలీకృతం అయ్యారని ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా అభినందించారు . గంజాయి అక్రమార్కుల ఆట కట్టించడంలో వెనకడుగు వేయబోమని, అక్రమ రవాణా కు పాల్పడిన వారెంతటి వారైనారు ఉక్కుపాదం మోపిన అణచివేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## 'ఏరువాక" కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



**విజయనగరం విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** సంస్కృతి,సాంప్రదాయాలకు భారతదేశం పుట్టినిల్లు. వాటిని భవిష్యత్తు తరాలకు అందించే విధంగా ముందుకు తీసుకువెళ్లడం మనందరి బాధ్యత అని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం వి. ఎన్. పురం గ్రామంలో కుటుంబ సభ్యులు, నాయకులు, రైతులతో కలిసి ఉగాది సందర్భంగా, సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగంగా పశువులను పూజించి నాగలితో భూమిని దున్ని "ఏరువాక" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది అంటే కొత్త ఆరంభం, కొత్త ఆశలు, కొత్త సంకల్పాల ప్రారంభ మని, మనం గత సంవత్సరంలో ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేసుకుంటూ, ఈ కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగా లని, ప్రధానమంత్రి ,ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ తో అన్న దాతల అభ్యున్నతికై వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ సాంకేతికతను జోడిస్తూ రైతులకు ఇస్తున్న ప్రోత్సకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, రైతులందరూ సేంద్రి య వ్యవసాయం చేయాలని దానికి అనుగుణంగా నా వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత పెరిగే విధంగా కృషి చేస్తానని తెలుపుతూదేశం,రాష్ట్రం అభివృద్ధి చెందడానికి రైతులు,కార్మికులు, యువత అందరూ కలిసి పనిచేయాలని, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో మెరుగులు చేర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ "

**పాడేరు (టౌన్ క్రైమ్ న్యూస్ ) , మార్చి 20 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడరాయి గ్రామం మరియు కుమ్మరి వంచుల గ్రామం, అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధి పోలీసులు సోదాలు నిర్వహించారు. డి జి పి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ,పర్యవేక్షణలో, అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పి అమిత్ బార్దర్ ఆద్వర్యములో బొమ్మల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయని పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌ను చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి ఆధ్వర్యంలో అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ,స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 15 మంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు, అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన



చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం సుమారు 50 మంది వ్యక్తులను తనిఖీ చేశారు. 22 వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 4 వాహనాలను గుర్తించారు. నేరాలకు సంబంధించి ఉన్న వాహనాలను ఏమి లేవు కావున స్వాధీనం (సీజ్) చేయలేదని అన్నారు. మొత్తం (2+3+4) 4 వాహనాలను సీజ్ చేశారు. పాత కేసుల్లో పరారీ లో ఉన్న ముద్దాయిలు ఎవరు లేనందున ఎవరిని పట్టుకోలేదని అన్నారు. ప్రస్తుతానికి ఎటువంటి కేసులు నమోదు చేయలేదని తెలిపారు. వాహనాల యొక్క సరియైన పత్రాలు తెచ్చిన వారికి వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అక్రమంగా ఉన్న ఆయుధాలు ఏమి లేవని , ఎటువంటి ఆయుధాలు స్వాధీనం చేసుకోలేదని అన్నారు. పాత గంజాయి కేసులో ఉన్న ముద్దాయిలను, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను వెంటనే పిలిపించి వారికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగాల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో కలిసి" ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని అన్నవరం పోలీస్ , అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.





## అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

- డివిఎంసి మెంబర్ సూదికొండ మాణిక్యాలరావు విమర్శ



**అనకావల్లి టౌన్ , మార్చి 20 (మనసులో మాట) :** స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం నర్సింగరావుపేట జంక్షన్ వద్ద అసంపూర్ణంగా వదిలేసిన కరెంటు స్తంభం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేషనల్ ఫోరం ఫార్ సోషల్ జస్టిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీవీఎంసీ మెంబర్ సూదికొండ మాణిక్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు .

రోడ్డు మధ్యలో డివైడర్ కు ఆనుకొని అసంపూర్ణంగా వదిలిపెట్ట బడిన ఇనప కరెంటు స్తంభం యొక్క అసంపూర్ణ భాగం వలన ప్రతిరోజు అనేక మంది ప్రజలు ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు ప్రమాదాల కు గురవుతున్నారని స్థానికులు అన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం ప్రయోజనం లేదని ఎవరు పట్టించుకోవట్లేదు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు విజ్ఞప్తి మేరకు ఈరోజు ఫారమ్ ఫర్ సోషల్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు కొల్లి చిన్న అప్పారావు, స్థానికులతో కలిసి మాణిక్యాలరావు నిరసన తెలిపారు .

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు . సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి నిర్లక్ష్యం వీడి ఆ ప్రదేశం లో అసంపూర్ణ కరెంటు స్తంభాన్ని పూర్తిగా అక్కడ నుండి తొలగించాలని ఆ రహదారి మరమ్మతులు చేపట్టాలని ప్రజలను ఇబ్బందుల నుండి ప్రమాదాల నుండి కాపాడే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పూర్ణపాడు వంతెనకై కాంగ్రెస్ పోరాటం..!

## 9 పంచాయతీలు 43 గ్రామాల ప్రజల బాధలు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** గిరిజనులకు ఎంతో ఉపయోగకరమైన పూర్ణపాడు లాభేసు వంతెన కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోందని జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. శుక్రవారం ఆయన కొమరాడ మండలంలోని బాధిత గ్రామాలైన పొడుగువలస, శిఖవరం, కొరిశీల గ్రామాలలో పూర్ణపాడు లాభేసు వంతెన సాధన యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వంతెన నిర్మాణం జరగకపోవడంతో వలన పడుతున్న ఇబ్బం దులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వంతెన కోసం గత 20 సంవత్స రాలుగా ఎదురు చూస్తున్నామన్నారు. అయినా నిరాశ ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే భాగి ప్రపంచంతో సత్సంబంధాలు తెగిపోతాయన్నారు. విద్యా, వైద్యం, నిత్యవసరాలకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో నాగావళి, గుమ్మిడి గెడ్డ ఉధృతి కారణంగా అత్యవసర సేవలు అందకపోవడంతో పలువురు మృత్యువాత పడిన సంఘటనలు గుర్తు చేశారు. ధైర్యం చేసి నదిలో దిగిన పలువురు నదిలో కొట్టుకుపోయిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. వంతెన నిర్మాణం ప్రారంభించి 20 ఏళ్లు గడిచిన పూర్తి



కాకపోవడం తమ దౌర్భాగ్యమని గిరిజనులు వాపోయారు. వారి ఆవేదన విన్న డిసిసి వంగల దాలినాయుడు మాట్లాడుతూ పాలకులు ఎన్నికల హామీగానే పూర్ణపాడు లాభేసు వంతెనను వాడుకో వడం బాధాకరమన్నారు. మిగిలిన మూడు పిల్లర్ల నిర్మాణం మూడు పార్టీలకు కూటమి నిర్మించలేరా అని ప్రశ్నించారు. తొమ్మిది పంచాయతీలు 43 గ్రామాల ప్రజల బాధలు గుర్తించాలన్నారు. ఇప్పుడు వేసవిలో పనులు ప్రారంభం కాకపోతే మరో ఏడాది కాలయాపన జరిగే అవకాశం ఉందన్నారు. మే నెల కొరకు ఋతుపవనాలు వర్షాలు కురిస్తే నది ఉధృతికి నదిలో పనులు జరిగే అవకాశం లేదన్నారు. నదిలో పనులు చేసేందుకు ఇదే సరైన సమయం అన్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి పూర్ణపాడు లారీ వంతెన పనులు ప్రారంభించాలన్నారు.

గిరిజన ప్రజల కోసం గిరిజన పాలకులు స్పందించాలన్నారు. వంతెన ప్రారంభించి 20 ఏళ్లు కావస్తుండటం వల్ల, పాతబడిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రక్కనే ఉన్న ఒడిస్సా అతి తక్కువ కాలంలో వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వాన్ని చూసిన పాలకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. చిన్నపాటి వంతెన నిర్మాణానికి 20 ఏళ్ళు నిండినా పూర్తి కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో కలిసి నినదించారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పరితపిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# విజయనగరంలో జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

**మార్చి 24న విజ్జి స్టేడియంలో నిర్వహణ : జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు**

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలను మార్చి, 24న విజ్జీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 24న మంగళవారం ఉదయం 8 గంటలకు విజ్జీ స్జేడియం లో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

35 సంవత్సరాలు పైబడిన వారు మరియు 45 సంవత్సరాలు పైబడిన వారు (పురుషులు మరియు మహిళలు) విభాగంలో 100 మీటర్లు, 400 మీ., 800 మీ., 1500 మీ. పరుగు పందెములు, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, హై జంప్, జావెలిన్ త్రో మరియు 4ఇ400 రిలే రేస్ క్రీడలు నిర్వహించబడతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ విధానం విధానం గురించి వివరిస్తూ ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారిక వెబ్‌సైట్ https://sports.ap.gov.in/ తమ ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయిన వారు మాత్రమే జిల్లా స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్ , పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరన్నారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఎంపికైన అథ్లెట్లు, ఈ నెల 30 మరియు 31వ తేదీలలో గుంటూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడలకు సంబంధించి మరిన్ని వివరాలకు 9491767327, 8019519505 నంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

# 31న అనకాపల్లి లో రైతు బజారు ఏర్పాటు జరిగేనా..?

- రైతు బజారు కోసం
ఆమ్ ఆద్మీ పార్టీ 28 రోజుల పాటు నిరహార దీక్ష
- ఆదికారులు హామీ తో దీక్ష విరమణ
- నెలలు గడుస్తున్న అమలుకాని హామీ
- స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వలంటున్న ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు




**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 20 (మనసులో మాట) :** ఎట్టకేలకు అనకాపల్లి లో రైతు బజార్ ఏర్పాటుకు సన్నహాలు జరుగుతున్నాయి. అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డు లో ఈనెల 31 న రైతు బజారు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆదికారులు అంటున్నారు. గతంలో ఇలానే రైతు బజారు ఏర్పాటు చేస్తామని పలుమార్లు చెప్పినప్పటికి ఆది ఇంతవరకు కార్యరూపం దాల్చని పరిస్థితి ఏర్పడింది. ఈ సారైనా రైతు బజారు ప్రారంభిస్తారా లేదా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా అనకాపల్లి లో రైతు బజారు ఏర్పాటైతే ఇటు ప్రజలకు ఆటు రైతులకు ప్రయోజనమే కల్గుతుంది. అనకాపల్లి పరిసర ప్రాంతాల నుంచి పండించిన కూరగాయలు రైతు బజార్లో అమ్ముకోవడానికి వీలుగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు రైతులకు దరఖాస్తు ఫారంలు అందజేశారు. అయితే ఎక్కడ నుంచైనా తీసుకోచ్చి అమ్ముకునే వెసలుబాటు ఉందని ఆదికారులు చెబుతున్నారు. అనకాపల్లి తోపాటు చుట్టు ప్రక్కల రైతులు పండించే కూరగాయల కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కొణతాల హరనాథ్ బాబు అంటున్నారు. కాగా అత్యధిక శాతం రైతులు అనకాపల్లి మండలం వల్లూరు, మునగపాక మండలం సిరసపల్లి, మునగపాక, నాగులపల్లి, గవర్ల అనకాపల్లి, కశింకోట, అచ్చుతాపురం మండలం, హరిపాలెం తదితర ప్రాంతాల రైతులు ఎక్కువగా పండిస్తుంటారు. వారందరు అనకాపల్లి లో రైతు బజార్ వస్తున్నందుకు ,రైతు కష్టాలు తీరుతాయని, ఎండకు,వానకు తడవలసిన పనిలేదని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## సిమెంట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**పాయకరావుపేట , మార్చి 20 (మనసులో మాట) :** పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ నిర్మాణానికి శుక్రవారం కూటమి నాయ కులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెది రెడ్డి చిట్టిబాబు, టిడిపి మండలం అధ్యక్షుడు చించలపు



పద్దు,టిడిపి టౌన్ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,కంకిపాటి వెంకటేశ్వరావు, బొంది కాశి విశ్వనాథ్,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్ యాదవ్, సత్యవరం గ్రామం శాఖ అధ్యక్షుడు వడ్డాది వాసు,సిద్ది రెడ్డి నాగేశ్వరావు,కంకిపాటి సంజూ, పెదిరెడ్డి శ్రీ రామ్,గోళ్ళ సన్యాసి రావు,బొలిశెట్టి నాగేశ్వరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహానికి భక్తులు విరాళాలు

**దేవరావల్లి , మార్చి 20 (మనసులో మాట) :** మండల కేంద్రం దేవరాపల్లిలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి 36 అడుగులు నిలువెత్తు విగ్రహానికి భారీగా విరాళాలు గ్రామస్తులు అందిస్తున్నారు. ఉగాది సందర్భంగా స్థానిక రామాలయంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పిలుపుమేరకు గ్రామానికి చెందిన కొంత మంది శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం కోసం విరాళాలు అందించారు.

**విరాళాలు ఇచ్చిన దాతలు**

గుల్లిపల్లి మురళి ( ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం చైర్మన్ 20, వేలు, నీలం సూర్య



నారాయణ, చంద్రకళ దంపతులు రూ.10 వేల 116, కొల్లి ఈశ్వరావు (వార్డు మెంబర్ ) 10 వేలు, గొర్లి దేముళ్ళు (మేస్త్రి )10 వేలు, కొరుప్రోలు చంద్రరావు 5 వేలు చొప్పున శ్రీ అభయాంజనేయ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి లలితా నాయుడు, ఎల్లెటి కరుణాకర రావు, వెత్సా రమేష్, వాలేటి నాగరాజు, బంధం అప్పలరాజు, అల్లు బద్దం, సబ్బవరపు మాలి బాబు, కొల్లి సురేష్, కంచిమాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## అండి బోయిన అప్పారావు లక్ష్మి లకు సన్మానం



**గాజువాక , మార్చి 20 (మనసులో మాట) :** ఉడా కాలనీ వినాయక నగర్ 72వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ అడ్వైజర్స్ కమిటీ మెంబర్ తిప్పల నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా యాత విభాగ అధ్యక్షుడిగా అండిబోయిన అప్పారావుకు వైయస్సార్ జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గా అండి బోయిన లక్ష్మి కి బాధ్యతలను అప్పగించిన సందర్భంగా యాత శెట్టిబలిజ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వనము నాగేశ్వరరావు అండి బోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు స్వీకరించిన అండి బోయిన అప్పారావు లక్ష్మి లకు సాలువ కప్పిపూలమాలలు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మన కులస్తులకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు కల్లుగీత కార్మికులకు సకాలంలో పెన్షన్ వచ్చే విధంగా మరియు చెట్టు మీద నుండి పడి మరణించిన వారికి ఎక్స్గ్రేషియా హాస్పిటల్ ఖర్చులకు ప్రభుత్వమే ఆదుకునే విధంగా వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తక్షణమే పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు, కల్లుగీత కార్మికులకు వృత్తి చేసుకోవడానికి వీలుగా రోడ్లకు ఇరువైపులా గవర్నమెంట్ స్థలాల్లోనూ తాటి,ఈత,జిలుగు చెట్లను పెంచి గవర్నమెంట్ కల్లు గీత కార్మికులను ఆదుకోవాలని నీరా ప్రాజెక్టులు తీసుకువచ్చి కల్లు గీత కార్మికుల పిల్లలకు నిరుద్యోగు లకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వనము రమణ, మల్లుల సూర్య నారాయణ,వంగల నూకరాజు,బత్తిన రాము, నెల్లి రాజు, వంగల రమణ,సురేష్ పట్నాల అప్పల రాజు, దొమ్మేటి అప్పలరాజు,బత్తిన నవీన్,బత్తిన మోహన్,దొమ్మేటి తేజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** నెల్లిమర్ల లో ఉన్న ఈవిఎం గోదాములను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. మూడు నెలలకు ఒకసారి గోదాముల లోపల తనిఖీ లో భాగంగా గోదాము షట్టర్లకు అమర్చిన సీల్స్, తాళాలను తెరిపించి లోపలి గదులను, ఈవీఎం యంత్రాల నిల్వను సమగ్రంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గోదాం పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సిహెచ్ సత్తి బాబు, ఇంచార్జి ఆర్డిఓ డి వెంకటేశ్వర రావు, నెల్లిమర్ల తహసీల్దార్ టి శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. లక్ష్మీవరప్రసాద రావు, సముద్రాల రామారావు, డి గౌరీశంకర్, బివి రామారావు, టి శ్రీనివాసరావు, టివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కోలాటం బృందానికి చీరలు పంపిణీ



**దేవరాపల్లి , మార్చి 20 (మనసులో మాట) :** మండలంలోని వాలాబు పంచాయతీ సర్పంచి పోడెల వెంకటలక్ష్మి, సత్యన్నారాయణ(బుజ్జి), కోలాట బృందానికి చీరలు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాల్లో మహిళా కోలాట బృందాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గ్రామ సర్పంచి వెంకటలక్ష్మి, బుజ్జి దంపతులు శుక్రవారం ఈ బృందానికి చీరలు అందజేశారు. ఈ సందర్భంగా కోలాట బృంద సభ్యురాల్లు, గ్రామస్తులు, సర్పంచి దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాలు చట్టం చేయాలి : ఆదివాసీ జెఏసీ



**చింతవల్లి , మార్చి 20 (మనసులో మాట) :** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యో నియమకాల చట్టం చేయాలని ఏప్రిల్ 3 న పాడేరులో జరిగే ఆదివాసీ సత్య గ్రహయాత్ర భారీ ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు,అల్లూరి సీతరామరాజు జిల్లా చైర్మన్ రామ రావుదొర పిలుపునిచ్చారు. మండలం లోని దేరాల గ్రామం నుంచి ఆదివాసి సత్యాగ్రహ యాత్రను ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రామరావుదొర మాట్లాడుతూ సత్య గ్రహయాత్ర ఈ రోజుతో 130 వ రోజుకు చేరుకుం దని, రాష్ట్రంలో అనేక గ్రామాలను పర్యటిస్తూ, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకల చట్టం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా మని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయడం కోసం ఆదివాసి ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసీ లకే కల్పించేలా చట్టం చేస్తామని పలు సందర్భాల్లో ఆదివాసి ప్రాంతాలహా పర్యటన లో హామీ ఇచ్చి ఇప్పుడు మరిచిపోయారన్నారు. 2025హా ఆగస్టు 9 న పాడేరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు ఈ చట్టం చేస్తామని ఆదివాసి జేఏసీ కి, ఆదివాసులకు హామీ ఇచ్చా రన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేసేంతవరకు ఆదివాసులందరూ ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ చట్టం చేయడం ఆదివాసులకు చారిత్రక అవసరమే కాదు కూటమి ప్రభుత్వం యొక్క గురుతర బాధ్యత కూడా అని రామారావు దొర అన్నారు. అలాగే ఏజెన్సీ చట్టాలు రాజ్యాంగ పరిధులు పరిగణలోకి తీసుకొని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం కూర్పు లో స్టేట్ కేడర్ పోస్టులలో 30శాతం, జోనల్ కేడర్ పోస్టులలో 50శాతం, లోకల్ కేడర్ పోస్టులన్నిటిని స్థానిక ఆదివాసీలతో భర్తీ చేసే విధంగా సమగ్రమైన చట్టం చేయాలని పలుదఫాలుగా ప్రభుత్వం తో జరిపిన చర్చలలో ఆదివాసి జేఏసీ స్పష్టం చేసింది, ఇప్పటికైనా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే,గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా మరో మారు ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరగనుందని ఆదివాసి జేఏసీ హెచ్చరిస్తుంది. కావున కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే , షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయకపోతే ఆదివాసి జేఏసీ ఉద్యమాలు తీవ్రతరం చేసి ప్రభుత్వనికి డిమాండ్ చేస్తామని హెచ్చరించారు.ఆదివాసీ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు మాట్లాడుతూ జిఓ నెంబర్ 3 రద్దు చేయడంతో ఆదివాసీలకు తీవ్ర నష్టం జరిగిందని, గిరిజన సలహా మండలి (టిఏసి)ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ చట్టాలైనా భూబదాలయింపు నిషేధ చట్టం,పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ చట్టాలను సక్రమంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసీ నాయకులు లకే రామచంద్రుడు,జెఏసి మీడియా ప్రతినిధి మరియు గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మణుగూరు బాబుజీ, పార్థసారథి,స్వామి మరియు మొట్టడం రామరావు, వనపల జోగిరాజు,లకే ఈశ్వరి, వనపల దేవేంద్రతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేరాల, గూడెం కోలనీ, ఆర్వీనగర్, వంచుల, కొత్తపాలెం, జర్రెల, మొండిగెడ్డ, రింతాడ, సంకాడ,పెదవలస,డొకులూరు,లక్కవరపుపేట, దేవరాపల్లి తో పాటు వివిధ గ్రామాలకు ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథం వెళ్లి ఏప్రిల్ 3 వ తారీకున పాడేరులో జరిగేర్యాలీ విజయవంతం చేయాలని ప్రచారం చేసారు.

## మునగపాక జగనన్న కాలనీలో 26 లక్షలతో సిసి రోడ్లు ఏర్పాటు

**- భూమి పూజ చేస్తున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం**



**మునగపాక , మార్చి 20 (మనసులో మాట) :** మండల కేంద్రం మునగపాక జగనన్న కాలనీలో 26 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడానికి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాము భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయని, మునగపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ సిసి రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాలకు పండగ శోభ తీస్తున్నామని, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు జగనన్న కాలనీ ప్రజలు తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పరశురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి అప్పలనాయుడు, మల్ల ప్రసాద్, వెంకట్, కాంట్రాక్టర్ శీను, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతతో హుకుంపేటలో హోటళ్లకు తీవ్ర ఇబ్బందులు

- టిఫిన్ సెక్షన్ మూత
- భోజనాలకే పరిమితమైన హోటళ్లు
- చింతల విధి హోటల్ లో కట్టెల పొయ్యిలో బిర్యాని వంటలు



**హుకుంపేట , మార్చి 20 (మనసులో మాట) :** హుకుంపేట మండలంలో గ్యాస్ కొరత కారణంగా హోటల్ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా జగదంబ టిఫిన్ హోటల్ సహా అనేక హోటళ్లలో టిఫిన్ వంటలు పూర్తిగా నిలిచిపోయాయి. గ్యాస్ అందుబాటులో లేకపో వడంతో టిఫిన్ సెక్షన్లు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని హోటళ్లు పూర్తిగా మూత పడగా, మరికొన్ని హోటళ్లు కేవలం భోజనాలకే పరిమిత మయ్యాయి. బ్లాక్‌లో గ్యాస్ సరఫరా నిలిపివేయడంతో హోటల్ యాజమాన్యాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఇక ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు టిఫిన్ అందుబాటులో లేకపోవడంతో భోజనాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీనివల్ల వారికి కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్యాస్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని హోటల్ యాజమాన్యాలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో రోగులకు వైద్య సేవలు అందించే దిశగా పి.హెచ్.సీ లను తీర్చిదిద్దడమే లక్ష్యం : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు



**పార్వతీపురం , మార్చి 20 (మనసులో మాట) :** ఆరోగ్య కేంద్రాలను సందర్శించే రోగులకు ఆహ్లాదకర వాతావరణం అందించే దిశగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎన్.సి.డి అధికారి డా టి. జగన్ మోహనరావు తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి విభాగం,వార్డు,ల్యాబ్,ఫార్మసీ పరిశీలించారు. రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకొని, వారు సంతృప్తి చెందే దిశగా వైద్య సేవలు అందించాలన్నారు .హెచ్.పి.వి వ్యాక్సిన్ ను పరిశీలించారు. టీకా లక్ష్యం, ఎంత మంది బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కాన్పు కోసం అడ్మిట్ అయిన గర్భిణీ ఆరోగ్యాన్ని వార్డులో పరిశీలించారు. ఆసుపత్రి లోపల,బయట ఆవరణలను పరిశీలించారు. పి. హెచ్.సీ ను ఆహ్లాదకరంగా, సుందరీకరణ గా తీర్చిదిద్ది ముస్తాబు కై సిద్ధం కావాలన్నారు. రోగులకు వైద్యంతో పాటుగా వారికి మానసిక ప్రశాంతత, సాంత్వన చేకూర్చే దిశగా ఆసుపత్రి వాతావరణం ఉండాలన్నారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా తమ వినూత్న ఆలోచనలతో జిల్లా కలెక్టర్ గారు ఆర్.ఆర్.బి పురంలో ఈ మధ్యే ప్రారంభించిన పిహెచ్సీ ముస్తాబు కార్యక్రమాన్ని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరును పరిశీలించారు. దోమల లార్వా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వివ రాలు వి.సి హెచ్ యాప్ లో నమోదు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, వైద్యాధి కారి డాక్టర్ జి. ధరణి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటనాయుడు, జయలక్ష్మి , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల నియోజకవర్గం నుంచి కూలీలను వలసలు నివారించాలి..పనులు కల్పించాలి



**వి మాడుగుల , మార్చి 20 (మనసులో మాట) :** మాడుగుల నియోజకవర్గం నుంచి వ్యవసాయ కూలిలును వలసలు నివారించాలని ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంబించాలని పాత పద్దతిలో పనులు చేయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న డిమాండ్ చేసారు శుక్రవారం దేవరాపల్లి మండలం లోని వలస పోతున్న గిరిజన కూలిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడారు అనకాపల్లి జిల్లా లోని నాన్ షేడ్యూల్డ్ ఏరియాలో పనులు లేక వేలాది మంది గిరిజనులు వలసలు పోతున్నారని తక్షణమే పనులు ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేసారు! ఇప్పటి వరకు ఉపాధి హమి చట్టంకు అమలుకయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేదని తెలిపారు చట్టంలో మార్పులు వల్లను,దేశ వ్యాప్తంగా వ్యవ సాయ సంక్షోభం కరోనా లాంటి విపత్తులు నేపథ్యంలోను కోట్లాది మంది గ్రామీణ ప్రాంత ప్రజానీ కానికి ముఖ్యంగా మహిళలు, దళితులు, గిరిజన ఆదివాసులకు ఈపథకం జీవనాడిగా అంది వచ్చిందని తెలిపారు! అటు వంటి చట్టాన్ని మోడీ ప్రభుత్వం 2025 లో తీసు కొచ్చిన వి.బి గ్రామ పథకం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్వభావాన్నే పూర్తిగా నీరు గార్చే సిందని తెలి పారు.గతంలో ప్రజలు డిమాండ్ చేస్తే ఉపాధి కల్పించే పరిస్థితి పోయి మోడీ తీసుకు వచ్చిన పథకంతో ఢిల్లీ పెద్దలు కేటాయించే నిధులను బట్టి ఉపాధి దొరికే పరిస్థితులు ఎదురు



కానున్నాయని తెలిపారు.ఇప్పటికే పన్ను వసూళ్ళలో రాష్ట్రాలకు అందాల్సిన న్యాయమైన వాటాలు చెల్లించ కుండా రాష్ట్రాలను ఆర్థికంగా ఎండగ దుతున్న మోడీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన వి.బి. గ్రామ్ పథకం అమలు కయ్యే ఖర్చులో 40 శాతం రాష్ట్రాలు భరించాలని మెలిక పెట్టిందని తెలిపారు. ఉపాధి పనుల కేటాయింపులో పంచాయతీలకు ఉండే అధికారాలపై కోత పెట్టి. ప్రజాస్వామిక ప్రణాళికలు రూపొందిం చుకునే హక్కును కాలరాసి కేంద్రీకృత డిజిటల్ నియంత్రణ కిందకు తీసుకొచ్చిందన్నారు. వ్యవసాయ పనుల సీజన్లో ఈ పథకం అమలును స్తంభింపచేయడం ద్వారా గ్రామీణ ప్రాంత ధనిక రైతాంగం వ్యవసాయ కార్మికుల శ్రమ శక్తినికారు చౌకగా దోచుకునే వర్గ పక్ష పాతంతో కూడుకున్న పథకం ఇది అవుతుందని అన్నారు.

## నిజమైన కవి సమయం..యువస్పందన సమ్మేళనం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 20 :** కవిత్వం ఎవరు కోసం రాయాలి... ఎవరిగురించి రాయాలి? అంటూ ప్రశ్నించి కష్ట జీవి కుడి, ఎడమల నిలిచేవాడే నిజమైన కవి అని భావించి , నాలుగు దశాబ్దాల క్రితం కొన్ని యువకవుల గొంతులు ఒక్కటై ఏర్పాటు చేసిందే..."యువస్పందన " సాహితీ సంస్థ. మధ్యలో కొంతకాలం విరామం అది తుఫాన్ల జన్మ స్థానం అని రుజువు చేస్తూ... ఉగాది పర్వదినాన్న స్థానిక గురజాడ అప్పారావు స్వగృహంలో మరలా కవిసమ్మేళనం ఏర్పాటుచేసింది. తెలంగాణ నుంచి....పార్వతీపురం వరకు, విశాఖపట్నం, గజపతినగరం,నెల్లిమర్ల, చీపురుపల్లి ఇలా నాలుగుదిక్కుల నుంచి 36 మంది యువతీ యువకులు తమ కవితాగానాన్ని శ్రోతలకు అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక సభ్యులు సీనియర్ పాత్రికేయులు ఎం.విజయభాస్కర్ మాట్లాడుతూ చాంధసభావాలనుంచి...వర్తమాన, సమకాలీన సమస్యలపై అవగాహన పెంచుకుని కవిత్వం నిలబడాలని ఆదశలో ఉద్భవించిన యువస్పందన నుంచి వచ్చిన కవులు రాష్ట్రంలో నేడు గుర్తింపుకలిగిన కవులుగా తమ సత్తా చాటుతున్నారని అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ ఇవుటూరి విజయేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ రామసూరి వారి ప్రయత్నంతో ప్రారంభమైన సంస్థ నేటికీ అభ్యుదయ భావాలతో కవులకు ఒక వర్క్‌షాపులా మారిందని



తెలిపారు. మరువాడ భానోజీరావు మాట్లాడుతూ ఎందరో యువ కవులకు వేదికగా మారి తన అస్థిత్వాన్ని నిలబెట్టుకుంటున్నాదని తెలిపారు. కె.ఎస్.ఎస్.బాపూజీ (హైదరాబాద్ ) మాట్లాడుతూ కవిత్వానికి మార్గ నిర్దేశం చేస్తూ కవితలను ఎప్పటికప్పుడు పిరిశీలిస్తూ డాక్టర్ రామసూరి..తదితర కవులు కొత్తవారిని తీర్చిదిద్దిన సంస్థ యువస్పందన అని అన్నారు. అనంతరం డా. బొద్దూరు విజయేశ్వర రావు , మానాపురం రాజా చంద్ర శేఖర్ ,మరువాడ భానోజీరావు (విశాఖపట్నం), బసు పోతన (విశాఖపట్నం), మొయిద శ్రీనివాసరావు (నెల్లిమర్ల), బాల సుధాకర మౌళి (నెల్లిమర్ల),రెడ్డి శంకరరావు , రెడ్డి నిర్మల , రత్నాల బాలకృష్ణ ,ఎం.విజయ భాస్కర్ , చిన సత్యనారాయణ, భావ నారాయణాచార్యులు, శ్రీనివాస రావు ,కొల్లూరు పద్మజ (గజపతినగరం), వి.ఎం.కె. లక్ష్మణ రావు , భళ్ళమూడి నాగేంద్ర ప్రసాద్ ,భళ్ళమూడి ధరణీ, చౌదరి,పల్లి. శ్రీనివాసరావు ,. సాలూరు సంతోషి, రమాగీత దేవి, చెల్లపిల్ల శ్యామల, మిరియాల కృష్ణారావు (చీపురుపల్లి), శ్రీకాంత్ ,డా. స్పర్శ , కుసుమంచి శ్రీదేవి, రమ్య బెహరా (గజపతినగరం) ,కె.ఎస్.ఎస్. బాపూజీ (హైదరాబాద్), తమ కవితలను విన్పించారు. సభలో కవితా సమీక్షను మానాపురం రాజాచంద్రశేఖర్ సమీక్షిస్తూ. .. యుద్ధ నేపధ్యంలో వచ్చిన కవితలు, అలాగే ఇతర సామాజిక రాజకీయ విషయాలపై వచ్చిన కవితలు నేటితరానికి నూతన ఉత్సాహాన్ని, కల్గించాయని ఒకోక్క కవితలో ఉన్న భావ గంభీర్యాన్ని తెలిపారు. సభ వి.ఎం.కె. లక్ష్మణ రావు , వందన సమర్పణతో ముగిసింది.

## మానస మహాలక్ష్మి సీఈఓ తో పుట్ట బలరాం కు సన్మానం



**వి మాడుగుల , మార్చి 20 (మనసులో మాట) :** ఉగాది పండుగ సందర్భంగా మానసా మహా లక్ష్మి సంస్థ సీఈవో తో పుట్ట బలరాం కు సంస్థ పరమేష్ శిరీషత్కారం దుస్సాలువతో సత్కరించారు, బల రాం మాడుగుల అనేక సేవా కార్య క్రమంలో చేస్తూ ఉన్నారు మాడుగుల లో వేలుకొలుపు కార్యక్రమాన్ని ముఖ్యపాత్ర వహిస్తూ పాత్రలో పాల్గొన్న చిన్నపిల్లలు విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటి నుండే హిందూ హిందుత్వంపై భక్తి భావము పెంపొందించే కార్యక్రమాల్ని చేపడుతూ సుమారుగా 100 నుండి 150 మంది పిల్లలను తన వంతు సహకారంతో భక్తి విజ్ఞానాన్ని అందిస్తూ మరియు వారికి సింహాచలం మరియు విజయనగరం జిల్లాలోని రామ నారాయణ దేవాలయ కు తన సొంత ఖర్చులతో పిల్లలను తీసుకుని వెళ్లి వారికి దైవభక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టమన్నారు. దానికి గాను మానస సంస్థ ఉగాది పర్వదినమున పండగ సందర్భంగా వారికి మనస్ఫూర్తిగా అభినందించి సన్మాన కార్యక్రమం సంస్థ కార్యాలయంలో సిబ్బంది ద్వారా సన్మానం జరిగింది సంస్థ సెక్రెటరీ పరమేశ్వరావు మాట్లాడుతూ చిన్న పిల్లలను ఇప్పటినుండే వారికి భక్తి భావం అలవాటు చేయడం వారికి భగవంతునిపై దృష్టి పెట్టే విధంగా వారిని భవిష్యత్తులో కూడా వారు నూతన సాంప్రదాయాలు హిందువులుగా చిరస్థాయిగా ఉండే విధంగా ఇలాంటి కార్యక్రమాలను చేయిస్తున్న బలరాముపై మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న బలరాముకి ఈ చిన్న చిరు సత్కారం చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఆఫీసురు ఇన్చార్జి యాలగడవెంకటేష్ ,పద్మ ,హేమావతి,విజయ ,దేవి ,నాగమణి ,లక్ష్మి పాల్గొన్నారు,

## చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**గొలుగొండ , మార్చి 20 (మనసులో మాట) :** గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్.24/2026, ఖ/o 331(4), 305(ఖ) బి ఎన్ ఎస్ కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకొని దొంగిలించబడిన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 19 వ తేదీన జి.కొత్తూరు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు రొంగలి దేముడు తన ఇంట్లో తాను లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి సుమారు 2 తులాల బంగారు ఆభరణాలు ఒక జత వెండి కాళ్లబొచ్చు మరియు నగదు దొంగిలించారని ఫిర్యాదు చేయగా వెంటనే కేసు నవెూదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నర్సీపట్నం డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు దొంగను పట్టుకొనుటకు మూడు స్పెషల్ టీములు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నెల 20న జి.కొత్తూరు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక అనుమానిత వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా అతను 17 సంవత్సరాలు 4 నెలల వయస్సు గల బాలుడు అని తెలిసింది. మధ్యవర్తుల సమక్షంలో విచారించగా అతను నేరాన్ని స్వచ్ఛందంగా ఒప్పుకొని తాను దాచిన ప్రదేశం నుండి దొంగిలించిన బంగారు 23.71 గ్రాముల బంగారపు త్రాడు 5.610 గ్రాముల శతమానాలు 3.100 గ్రాముల బంగారం ఉంగరం మొత్తం 32.42 గ్రాముల బంగారం 75.820 గ్రాముల బరువు గల వెండి పట్టిలు ఆభరణాలను మొత్తం 5 లక్షల రూపాయలు విలువ గల బంగారం వెండి వస్తువుల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దొంగిలించబడిన ఆస్తి పూర్తిగా రికవరీ చేయబడింది. తదుపరి విచారణలో ఫిర్యాదుదారుడు ఒక వ్యక్తితో స్నేహంగా ఉండి అతనిని పలుమార్లు తన ఇంటికి తీసుకువచ్చి షెల్టర్ ఇవ్వడం జరిగినట్లు తెలిసింది. ఆ వ్యక్తి మరో వ్యక్తికి, ప్రస్తుత నేరం చేసిన బాలుడికి ఆ ఇంటిని చూపించడం ద్వారా ఇంటి వివరాలు తెలిసి, ఈ చోరీ జరగడానికి కారణమైంది. సదరు బాలుడు గతంలో కూడా పలు చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించబడింది. పోలీసులు చట్టపరమైన అన్ని నిబంధనలు గౌరవ సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూ బాలుని తల్లికి సమాచారం ఇచ్చి, వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు సూచనలు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలు కింది జాగ్రత్తలు తీసుకోవాల ని పోలీసులు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులను లేదా పరిచయం లేని వ్యక్తులను ఇంటికి తీసుకురావద్దు. వ్యక్తిగత సమాచారం ఎవరికి పడితే వారికి ఇవ్వవద్దు..ఇంట్లో విలువైన వస్తువులు భద్రంగా ఉంచుకోవాలి..వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలిఇళ్ల వద్ద అవకాశం ఉంటే సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 112,100 కి సమాచారం ఇవ్వాల ని గొలుగొండ ఎస్ ఐ రామారావు తెలిపారు .

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత లోకేష్ బాబుదే

### - రాష్ట్ర శాప్ డైరెక్టర్ బుచ్చిరాజు స్పష్టం



**నబ్బవరం , మార్చి 20 (మనసులో మాట) :** రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ప్రతీ యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం తోపాటు తక్షణ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకే దక్కుతుందని రాష్ట్ర క్రీడా శాఖ డైరెక్టర్ పి.బి.వి.ఎస్. ఎన్ రాజు ( బుచ్చిరాజు) అన్నారు. శుక్రవారం ఇరువాడ తన విశ్రాంత గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత ను ప్రోత్సహించేందుకు రాష్ట్ర క్రీడా శాఖ ను బలోపేతం చేసి, శాప్ శాఖ పాలక వర్గం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల కు ప్రాధాన్యత కల్పిస్తున్నారని బుచ్చిరాజు గుర్తు చేశారు. తను శాప్ డైరెక్టర్ అయిన తర్వాత విశాఖ జిల్లాతో పాటు అన్ని జిల్లాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నారని , సబ్బవరం మండలం బాట జంగాలపాలెం లో మినీ స్టేడియం నిర్మాణానికి 10 ఎకరాల విస్తీర్ణం స్థలాన్ని కేటాయించినట్లు ఇటీవల పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మీడియా కు తెలిపిన సంగతి రాజు గుర్తు చేశారు. ఇకపై కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు యువజన సర్వీసుల శాఖ ను బలోపేతం చేయటంతో పాటు యువత ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : చింతపల్లి అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా



**చింతపల్లి , మార్చి 20 (మనసులో మాట) :** మాదకద్రవ్యాల రహిత రాష్ట్రమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్' శుక్రవారం చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని కందులగాది గ్రామంలో ఉధృతంగా సాగింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ చీఫ్ ఆర్.కె. రవికృష్ణ ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచనలతో ఈ భారీ మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. శుక్రవారం వేకువజాము నుంచే చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా నేతృత్వంలో సుమారు 30 మంది పోలీసు అధికారులు, సిబ్బంది కందులగాది గ్రామాన్ని దిగ్బంధించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఎస్ఐలు వీరబాబు, వెంకటరమణ తమ బృందాలతో కలిసి గ్రామంలోని ప్రతి సందును, అనుమానిత ప్రాంతాలను జల్లెడ పట్టారు. ముఖ్యంగా గతంలో గంజాయి కేసుల్లో ఉన్న నిందితులు, పాత నేరస్తుల ఇళ్లలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 80 ఇళ్లను సోదా చేయగా, 20 వాహనాలను తనిఖీ చేశారు. వీటిలో సరైన పత్రాలు లేని 7 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పాత కేసుల్లో సంబంధం ఉన్న 10 మంది ముద్దాయిలను గుర్తించారు. తనిఖీల అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల



వినియోగం వల్ల యువత భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, గ్రామంలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. నేర స్వభావం వీడి సన్మార్గంలో నడవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామస్తులతో కలిసి 'ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ' చేశారు. చింతపల్లి ప్రాంతాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ వినోద్ బాబు కోరారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే మాదకద్రవ్యాల మహమ్మారిని రూపుమాపగలమని అధికారులు స్పష్టం చేశారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

### - ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్

**నర్సీపట్నం , మార్చి 20 (మనసులో మాట) :** స్థానిక కోమటి వీధిలో వేంచేసియున్న 18వ శతాబ్దం నాటి చారిత్రాత్మక శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామి వారి తిరువీధి మహోత్సవం, అనంతరం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను



పాల్గొంటానని ఈ సందర్భంగా తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కమనీయం తోటాడ భావనారుషి, భద్రావతి కళ్యాణం

**మునగపాక ,మార్చి 20 (మనసులో మాట) :** మండలంలోని పురాతన శైవ క్షేత్రం తోటాడ శ్రీ భావనారుషి కాశీ విశ్వేశ్వర దేవస్థానంలో భావనారుషి,భద్రావతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తుల శివనామ స్మరణ, మేళ తాళాలు,మంగళ వాయిద్యాల నడుమ అర్చక బృందం కళ్యాణ తంతు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపైకి ఉత్సవ మూర్తులను తోడ్కొని వెళ్ళి కళ్యాణం జరిపించారు.భావనారుషి,భద్రావతి దేవిని పూజించడం వలన కలిగే ఫలితాన్ని అర్చకులు



వివరించారు.ఆలయ ధర్మకర్తలు దొడ్డి సూర్య నారాయణ ,త్రినాథ్, సన్యాసిరావు, తాతబాబు, సత్యనారాయణ దంపతులు తొలి పూజలో పాల్గొనగా చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన అశేష భక్తజనం కళ్యాణాన్ని కనులారాతిలకించారు.పద్మశాలి సేవా సంఘం నిర్వహణలో రెండు రోజుల పాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పులి వాహనం ఉత్సవవిగ్రహాలనుతోటాడ పరిసర ప్రాంతాలలో ఊరేగించారు.

## అర్ధరాత్రి దారుణ హత్య

### - ఇసుకతోటలో ఇంట్లోకి చొరబడి కత్తులు, రాడ్లతో దాడి
### - ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం



**కంచరపాలెం , మార్చి 20 (మనసులో మాట) :** నగరంలోని ఇసుకతోట ప్రాంతం బుధవారం అర్ధరాత్రి దారుణ హత్య కలకలం సృష్టించింది. రామాలయం సమీపంలో జరిగిన దాడిలో బచ్చు వెంకటేష్ అనే యువకుడు కత్తిపోట్లకు గురై మృతిచెందగా, బాకి సంతోష్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసుల వివరాలు మేరకు రంగస్థలం ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ పల్లా అనిల్ తన అనుచరులు సాయి గణేష్, వెంకటేష్ అలియాస్ వెంకీ, నాగేంద్ర అలియాస్ నాని, రాజేష్ తదితరులతో కలిసి ఈ దాడికి పాల్పడ్డారు. పాత వైరం నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. రాత్రి దుకాణం మూసిన అనంతరం పసల చందు తన స్నేహితులు బాకి సంతోష్, అసిరి నాయుడులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో నిందితులు ఒక్కసారిగా ఇంట్లోకి దూసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు చందును అదుపులోకి తీసుకోగా, మరికొందరు ఇంట్లో ఉన్న మహిళలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు అన్నదమ్ములపై కత్తులు, ఇనుపరాడ్లతో దాడి జరిపారు. రౌడీ షీటర్ పల్లా అనిల్ ,బచ్చు వెంకటేష్పై కత్తితో దాడి చేయగా, బాకి సంతోష్పై ఇనుపరాడ్తో విచక్షణారహితంగా దాడి చేసినట్లు తెలిపారు. తీవ్ర గాయాలతో బయటకు పరుగెత్తిన సంతోష్ను నిందితులు వెంటాడినట్లు స్థానికులు చెబుతున్నారు. మరోవైపు వెంకటేష్ అలియాస్ వెంకీ ఫిర్యాదుదారుడు చందుపై తల, కాళ్లపై రాడ్తో దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు అరుపులు విని చేరుకునే సరికి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.

తీవ్రంగా గాయపడిన బాకి సంతోష్ను వెంటనే మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. రామాలయం సమీపంలో కుప్పకూలిన బచ్చు వెంకటేష్ మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించి పోస్టుమార్టం కోసం భద్రపరిచారు. ఘటనపై ఎంవిపి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ప్రధాన నిందితులతో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దాడికి దారితీసిన అసలు కారణాలు, పూర్వ విభేదాలపై విచారణ కొనసాగుతోంది.

## బాయ్స్ - 1 పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ

**కొయ్యూరు , మార్చి 20 (మనసులో మాట) :** ఈ రోజు శుక్రవారం స్థానిక సీఏ హెచ్ స్కూల్ బాయ్స్-1 పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు,మంప ఎస్.ఐ శ్రీనివాస్, పాఠశాల హెడ్మాస్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 9వ, 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావే శమై పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గంజాయి సహా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, కొనుగోలు, అమ్మకం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అలాగే రోడ్డు భద్రతపై విద్యార్థులకు సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.



హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు.సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పిస్తూ సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని హెచ్చరించారు. అనుమానాస్పద మెసేజ్లు లేదా కాల్స్ వచ్చినపుడు వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇంకా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, లక్ష్యసాధనతో కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గం లో గల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక , మార్చి 20 (మనసులో మాట) :** రంజాన్ మాసం చివరి రోజు సందర్భంగా గాజువాక క్లబ్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్రంలోని ఉన్న ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. పవిత్ర రంజాన్ భక్తికి ఉపవాశానికి, దానధర్మాలకు ఆత్మ పరిశీలనకు ప్రతీకమని తెలిపారు. క్షమా గుణానికి ప్రాధాన్యత నిచ్చే మాసం రంజాన్ మాసం అని అన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో తీసుకెళ్లేలా ఖురాన్ బోధనలు ఉంటాయని తెలిపారు, దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ అన్ని మతాల ఔన్నత్యాన్ని గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల



శ్రీనివాస్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావు, నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ కర్ణం రెడ్డి నరసింగరావు మాజీ కార్పొరేటర్లు లేళ్ళ కోటేశ్వరరావు, దల్లి గోవిందరెడ్డి, రాజాన రామారావు, తిప్పల వంశీ రెడ్డి,పల్లా శ్రీనివాసరావు, నరసింహ పాత్రుడు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 25న మన్యం జిల్లాకు గిరిజన తెగల కమిషన్ చైర్మన్ శ్రీ సోల బొజ్జిరెడ్డి రాక

**- రెండు రోజుల పాటు గిరిజన ప్రాంతాల్లో పర్యటన**
**- 26న కలెక్టరేట్లో అధికారులతో సమీక్షా సమావేశం**
**- గిరిజన సంఘాల సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్**

**పార్వతీపురం , మార్చి 20 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ గిరిజన తెగల కమిషన్ గౌరవ చైర్మన్ (కేబినెట్ హోదా) సోల బొజ్జిరెడ్డి ఈ నెల 25, 26 తేదీలలో పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (ఐటీడీఏ) పర్యటన వివరాలను వెల్లడించారు. సోల బొజ్జిరెడ్డి మార్చి 25న విజయవాడ నుండి బయలుదేరి జిల్లాకు చేరుకుంటారు. మొదటి రోజు జిల్లాలోని వివిధ విద్యా సంస్థలు మరియు గిరిజన హాస్టళ్లను సందర్శించి, గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలిస్తారు. రెండవ రోజైన మార్చి 26వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి 10.00 గంటల వరకు వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. వారి వినతులను స్వీకరించి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకుంటారు. అనంతరం, ఉదయం 10.15 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అజెండా ప్రకారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అత్యం వైనింగ్ ప్రాంతంతో పాటు చినగూడబ మరియు చినకెర్జల గ్రామాలను సందర్శించి స్థానిక గిరిజనుల స్థితిగతులను పర్యవేక్షిస్తారు. జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు, ప్రతినిధులు ఈ పర్యటనను ఒక సదవకాశంగా భావించి, పెద్ద ఎత్తున హాజరై తమ ప్రాంత సమస్యలను చైర్మన్ గారి దృష్టికి తీసుకువెళ్లాలని ఐటీడీఏ అధికారులు కోరారు. గిరిజనుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కోటవురట్ల మండల అధికారులకు నక్కపల్లిలో డ్యూటీ

**కోటవురట్ల , మార్చి 20 (మనసులో మాట) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 23వ తేదీన నక్కపల్లి మండలం ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్ శంకుస్థాపనకు వస్తున్న నేపథ్యంలో కోటవురట్ల అధికారులకు ఆ మండలంలో డ్యూటీ వేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు తదితరులు నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జట్టీల వరకు పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. వారితోపాటు మండలం నుంచి 20 మంది పారిశుద్ధ్య కార్మికులను తీసుకువెళ్లి పనులు



చేస్తున్నారు. ముఖ్యంగా తుప్పలను తొలగించి వ్యర్థాల ను ఏరివేయించి పరిశుభ్రం చేస్తున్నారు. సీఎం పర్యటన ముగిసే వరకు అధికారులు అక్కడే డ్యూటీ చేయాల్సి ఉంటుంది.

## నేడు జరగాల్సిన పది పరీక్ష వాయిదా..ఏప్రిల్ రెండో తేదీన ఇంగ్లీష్ పరీక్ష

**దేవరాపల్లి , మార్చి 20 (మనసులో మాట) :** ప్రస్తుతం జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అంతరాయం నెలకొంది. శనివారం నిర్వహించాల్సిన ఇంగ్లీష్ పరీక్ష రంజన్ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా ఈ ఇంగ్లీష్ పరీక్ష వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారని మండల విద్యాశాఖ అధికారి వి.వి. ఈశ్వరరావు తెలిపారు. యధావిధిగా సోమవారం మ్యాథమెటిక్స్ పరీక్ష కొనసాగుతుందని, వాయిదా పడ్డ ఇంగ్లీష్ పరీక్ష ఏప్రిల్ 2 తేదీన ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,



విద్యార్థులకు, తెలియజేశామన్నారు.

## సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీరు లేక హమాలీలు విల విల



**రావికమతం , మార్చి 20 (మనసులో మాట)** : మండల కేంద్రం సివిల్ సప్లై గోదాము వద్ద త్రాగునీటి సౌకర్యం లేక హమాలీలు విల విల లాడుతున్నారు గర్నికం పంచాయతీ పరిధిలో అగ్నిమాపక కేంద్ర వెనుక భాగంలో సుమారు 20 లక్షల రూపాయలు నిధులతో సివిల్ సప్లై సంస్థ గోదాము నిర్మించింది. దీనిని 10 ఏడాది నవంబర్లో ప్రారంభించారు. రావికమతం, బుచ్చయ్య పేట మండలాల పరిధిలో ఉన్న రేషన్ డిపోలకు బియ్యం పంచదార తదితర నిత్యవసర సరుకులు ఇ గోదాము నుంచి ప్రతినెల పంపిస్తున్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు 15 మంది హమాలీలు ఎక్కడ పనిచేస్తున్నారు. వీరికి త్రాగునీటి సౌకర్యం కోసం బోరు నిర్మించలేదు, అలాగే విశ్రాంతి కోసం గది కూడా ఏర్పాటు చేయలేదు. వీటికోసం పలుమార్లు సివిల్ సప్లై సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీస స్పందన లేదని హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

## డుంబ్రిగుడ శ్రీను శెట్టి కి డాక్టరేట్



**డుంబ్రిగుడ , మార్చి 20 (మనసులో మాట)** : విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్టాటిక్స్ ప్రొఫెసర్ బి మునిస్వామి ఆధ్వర్యంలో సమ్ అప్లికేషన్స్ అఫ్ అడ్వాన్స్ ఎకనామెట్రిక్ కౌంట్ డేటా రిగ్రేషన్ మోడల్స్ పెర్టిలిటీ ప్యార్టన్స్ అనే అంశంపై పరిశోధన చేయగా స్థానిక మండల కేంద్రంలోని డుంబ్రిగూడ గ్రామానికి చెందిన శెట్టి శ్రీనుకు విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయనకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆ డిపార్ట్ మెంట్ లోని అధ్యాపకులు ,స్కాలర్లు ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఆయన భవిష్యత్తులో విద్య,వృత్తి. ప్రస్థానంలో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.ప్రపంచవ్యాప్తం గా సిజేరియన్ ద్వారా జరిగే ప్రసవాల శాతం సుమారు 21 శాతం పెరిగినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది.దీంతో పాటు అదనంగా వివిధ పరిశోధనల ఆధారంగా 2030 నాటికి 29 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఈయన చేసిన పరిశోధనలో 15 నుండి 49 ఏళ్లు గల మహిళల ఆరోగ్య పరిస్థితులు సాధారణ ప్రసవానికి అనుకూలమని పరిశోధిం చారు.దీంతో పాటు మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలను, దీనిపై అవగాశ కల్పించడం ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేయడం, అవసరమైన సైజీరియన్ సెక్షన్ ప్రసవాలను తగ్గించవచ్చని ఈ రీసెర్చ్ యొక్క లక్ష్యమిమని, తద్వారా మహిళల ఆరోగ్యం మెరుగు పడి కుటుంబ సంక్షేమం,జనాభా వృద్ధి పరంగా సానుకూల ప్రభావాలు కలుగవచ్చని ఈ రీసెర్చ్ లో తేలినట్లు డాక్టరేట్ పొందిన శ్రీను తెలిపారు.

## దేవరాపల్లిలో భారీ వర్షం



**దేవరాపల్లి , మార్చి 20 (మనసులో మాట)** : ఉగాది పర్వదినంతో మొదలైన వర్షపు జల్లులతో పల్లెలు పులకరిస్తున్నాయి. మామిడి పింజలు, జీడి పిక్కల సాగు రైతుల ఒకపక్క ఆనందం, మరోపక్క పంట పోతుందేమో అన్న భయం రైతన్నల్లో మొదలైంది. శుక్రవారం సాయంత్రం కూడా ఒకసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో కాయగూరల రైతులు, అపరాల పంటలు సాగు చేస్తున్న రైతులకు కొంత ఉపశమనం కలిగిన, పోత దశలో ఉన్న పంటలు ఈ వర్షాలు కారణంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే వాతావరణంలో ఈ మధ్యకాలంలో వేడిగా ఉండటంతో ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరైన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు.

# ఈ నెల 29న పౌర గ్రంథాలయంలో కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్

### రైటర్స్ అకాడమీ, సమతా సాహితి, సిక్కోలు బుక్స్, ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక నేతృత్వంలో... ప్రొఫెసర్ కెఎస్ చలం




**కంచరపాలెం , మార్చి 20 (మనసులో మాట)** :ఉత్తరాంధ్ర ప్రాముఖ్యత, విశిష్టతను చాటి చెప్పేందుకు కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ పేరుతో సాహితీ సంబరాలు (జాతర) నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య కేఎస్ చలం వెల్లడించారు. ఈ మేరకు డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సాహితీ జాతర పౌర గ్రంథాలయంలో ఈ నెల 29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రచయితలు కవులు హాజరవుతున్నారన్నారు. ఒడిశా, జయపురం సంస్థానం రాజు విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ (కీ.శే విక్రం దేవ్ వర్మ మనవడు ) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు చెప్పారు. రైటర్స్ అకాడమీ, సమతా సాహితి, సిక్కోలు బుక్స్, ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, మహానది నుంచి గోదావరి వరకు మధ్యలో ఉన్న ప్రాంతం కళింగాంధ్ర అన్నారు. మద్రాస్ రాష్ట్రం లోని విశాఖపట్నం, గంజాం జిల్లాలలోని తెలుగు వారి అపూర్వ సంస్కృతి. నిజానికి యీ జిల్లాలు రెండు రాష్ట్రాలు ఆంధ్ర, ఒరిస్సా గా విడిపోయినా, యిక్కడి ప్రజల జీవనసారం బ్రతుకు తీరు తూర్పు కనుమలతో గల సాన్నిహిత్యం, తీరంలో గల అనుబంధం యిక్కడ నివసిస్తున్న సామాజిక వర్గాల మధ్య విడదీయరాని బంధంగా ఉన్నాయని వివరించారు. ఉత్తరాంధ్ర కవులు రచయితలు సాహిత్య అకాడమి అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ ప్రాంత భాషసాహిత్యం, కళలు, వినోద ప్రదర్శనల ప్రత్యేకతలు కాపాడుకోవడానికి లిటరేచర్ ఫెస్టివల్ దోహదం చేస్తుందన్నారు. సమావేశంలో డాక్టర్ మాటూరి శ్రీనివాస్, దుప్పల రవికుమార్, బండి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గాలివాన బీభత్సం చెట్లు విరిగిపోవడంతో నిలిచిన విద్యుత్ సరఫరా



**చీడికాడ , మార్చి 20 (మనసులో మాట)** : మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ గాలి వర్షం పడింది చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది గాలి వర్షానికి చెరుకు తోటలు నువ్వు పంట ఆరుతడి పంటలు నేలకు ఒరిగాయి భారీ పంట నష్టం వాటిల్లింది విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు

## బైలపూడి లో గాలికుంటు వ్యాధి తీకాలు కార్యక్రమం




**చీడికాడ , మార్చి 20 (మనసులో మాట)** : మండలంలో బైలపూడి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీడికాడ పశువైద్యాదికారిణీ కె.రాఘువమ్మ రైతులను ఉద్దేశించి ఆవులకు,గేదెలకు,పెయ్యలకు,ఎద్దులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలని సూచించారు. గాలి కుంటు వ్యాధి సోకడం వలన పశువులకు అధిక పాల ఉత్పత్తి,ఎద్దులలో పని సామర్థ్యం తగ్గుతుంది అని పెయ్యలకు మరణాలు సంభవిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రత్నం, మనోజ్ పాల్గొనారు.

## ఘనంగా అరకులోయ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం వేడుకలు



**అరకులోయ , మార్చి 20 (మనసులో మాట)** : అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు పి.నాగబాబు అధ్యక్షతన అంతర్జాతీయ అటవీ దినోత్సవం శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకులోయ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి. కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మానవుని యొక్క సర్వతో ముఖాభివృద్ధి అడవులతోనే ముడిపడి ఉందనీ మా వంతు బాధ్యతగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ సంరక్షణ కొరకు అన్ని కార్యక్రమాలు చేస్తూ ఉన్నామని అందుకుప్రజల సహాయ సహకారాలు అవసరమన్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కృష్ణం నాయుడు మాట్లాడుతూ అభివృద్ధికి ఆశ్రయానికి సుస్థిరతకు అనుకూలంగా ఉండే మొక్కలను నాటి అడవులను అభివృద్ధి చేయాలన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి.ఉద్దంగి మాట్లాడుతూ మొక్కలను నాటి అడవులను అభివృద్ధి చేయడం గురించి గ్రామాల్లో అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు బి.లచ్చన్న మాట్లాడుతూ అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2026 థీమ్ అడవులు మరియు ఆర్థిక వ్యవస్థలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఓలు వై .విజయలక్ష్మి ఎం.అనిత కుమారి అధ్యాపకులు డాక్టర్ ఎం.కృష్ణమోహన్, పి.సుందరరాణి, వి.కామేశ్వర రావు, ఎస్ రాజు, ఎస్ సోంబాబు బోటని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అనంతరం కళాశాలప్రాణంగాంలో అంతర్జాతీయ ఫారెస్ట్ డే మార్చి 21 సందర్భంగా యూజీనియా అలంకార మొక్కలు నాటారు.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత



**నక్కవల్లి , మార్చి 20 (మనసులో మాట)** : నక్కపల్లి మండలంలో ఈ నెల 23న నిర్వహించనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణరాజు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, డీఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన హోం మంత్రి, ప్రధాన వేదిక మరియు హెలిపాడ్ ప్రాంతాలను పరిశీలించారు. భారీ బహిరంగ సభకు మంత్రులు, ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కార్యక్రమ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హోం మంత్రి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

# సాహితీ ప్రస్థానంలో అరసం కు 90 ఏళ్లు

**- కొనియాడిన సాహితీ సంస్థల ప్రతినిధులు..**
**- ద్విభాష్యం రాజేశ్వరరావు ఆవిష్కరించిన కె.ఎన్.వై పతంజలి కథలు పుస్తకం**



**కంచరపాలెం , మార్చి 20 (మనసులో మాట)** : ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ద్వారకా నగర్, పౌర గ్రంథాలయంలో శుక్రవారం మహాసభ ఘనంగా జరిగింది. బసు పోతన స్వాగతోపన్యాసము చేసి, అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. సభకు అధ్యక్షత వహిస్తూ అరసం విశాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లోనూ అరసం సభలు జరుగుతున్నాయని, అందులో భాగంగా నేడు ఈ సభ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథి పూర్వ యు.పి.యస్.సి.సభ్యులు ప్రొఫెసర్ కె.యస్.చలం మాట్లాడుతూ పతంజలి కథలను ఆవిష్కరించడం ఆనందంగా అన్నారు. అరసానికి ప్రాపంచిక దృక్పథం ఉందన్నారు. అభ్యుదయానికి ఆధ్యాత్మికానికి మధ్య ఉన్న వైవిధ్యాన్ని సాహితీ వేత్తలు చెప్పగలగాలన్నారు. ప్రధాన వక్త, జాతీయ అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ ప్రసంగిస్తూ అరసం 90 సంవత్సరాలు ప్రయాణం చేసిందంటూ 1936లో ఇది స్థాపించబడిందన్నారు. ప్రగతిశీలమైనది అరసమని, దీనికి ఉత్తర ప్రదేశ్ లో బీజం పడిందన్నారు , ప్రేమచంద్ సహకారం, సరోజినీ నాయుడు ఆశీస్సులు అరసం కు ఉన్నాయన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ అరసం వేదికపై ప్రసంగం చేశారని గుర్తు చేశారు. అరసం ప్రమాణానికి సంభందించిన కవిత చదివి వినిపించారు. అరసం గొప్ప ప్రణాళికతో ప్రారంభమైందన్నారు. సాహితీవేత్తల విధులను అరసం నిర్దేశిస్తుందన్నారు. మనిషిని కేంద్ర బిందువుగా చేసుకొనే సాహిత్యం రావాలని అరసం కోరుకుందన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ పాఠకులు తగ్గుతున్న ఈ రోజుల్లో పాఠకులను పెంచడానికి, అరసం కృషి చేస్తుందన్నారు. యువతరం కోసం ఒక ప్రయోగం మేమే చేసి , తక్కువ ధరకు పుస్తకాలు అందజేస్తున్నామని ఉద్ఘాటించారు. వేదికపై పొలిశెట్టి రామకృష్ణ, అప్పన్న చిరంజీవి ప్రజానాట్యమండలి గీతాలు ఆలపించారు. సభలో వల్లూరు శివప్రసాద్ ప్రచురించిన కె.ఎన్.వై.పతంజలి కథలును ప్రఖ్యాత కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు ఆవిష్కరించారు. పిదప పతంజలి కథలను చదివి వినిపించారు. మిత్ర సాహితీ వర్మ పతంజలి కథా పుస్తకాన్ని సమీక్షిస్తూ, 1971 నుండి పతంజలి కథలు వ్రాసారని, ముందు ఆనాటి పరిస్థితులను తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. సమాజంలో పతంజలి కోరుకున్న మార్పును కథల్లో పతంజలి గుప్పించారని వివరించారు. మరణ మృదంగం కథను విశ్లేషిస్తూ, ఇందులో రచయిత సృజనాత్మకత కనిపిస్తుందని వివరించారు. సభలో శరత్ చంద్ర జ్యోతిశ్రీ, అరసం రాష్ట్ర కార్యదర్శి, అడపా రామకృష్ణ అధ్యక్షులు విశాఖ రచయితల సంఘం, శేఖర మంత్రి ప్రభాకర్ అధ్యక్షులు సహృదయ సాహితి, డా.డి.వి. సూర్యారావు విశాఖ సాహితి, ఆచార్య వెలమల సిమ్మన్న దళిత సాహిత్య పీఠం, డా.బండి సత్యనారాయణ సమతా సాహితీ ఆత్మీయ సందేశం అందించారు. పి.శ్యామ్ సుందర్ వందన సమర్పణతో ముగిసిన సభలో సాహితీ వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం మోసం

**- ఐదు వేలు కాదు పదివేలు ఇస్తామని ఎన్నికల హామీ గుర్తులేదా ?**
**- గ్రామ వాలంటరీ యూనియన్ నాయకుడు ఆనంద్ డిమాండ్!**



**అరకులోయ , మార్చి 20 (మనసులో మాట)** : గ్రామ వార్డు సచివాలయం వాలంటీర్లను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని గ్రామ వార్డు సచివాలయం వాలంటరీ యూనియన్ నాయకుడు ఆనంద్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల 60 వేల గ్రామ వార్డ్ వాలంటీర్లకు 5 వేల రూపాయల నుంచి పదివేల రూపాయలు వేతనాలు పెంచుతామని మాయ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. 2024వ సంవత్సర ఉగాది రోజున చెప్పిన మాట నెరవేర్చలేదని నేటికీ రెండు సంవత్సరాలు గడిచిపోతున్న వాలంటీర్లకు పట్టించు కోవడం లేదన్నారు. దీంతో గ్రామ వార్డు వాలంటీర్ల కుటుంబాలు జీవన ఉపాధి లేక రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి తక్షణమే గ్రామ వార్డు వాలంటీర్లను వీధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, రాజు బాబు, నగేష్ మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్రెస్ హాల్ట్ ఎమ్మెల్యే కృషి ఫలితం..సేవలను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**పాతపట్నం , మార్చి 20 (మనసులో మాట)** : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం రాజ్యా రాణి ఎక్స్ప్రెస్ రైలు హాల్ట్ కల్పించడం లో సేవలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ప్రారంభంతో పాతపట్నం చుట్టుప్రక్కల ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పాతపట్నం లో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో పాతపట్నం నుండి వారంతపు ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదల కు కృషి చెయ్యాలని కోరారు. అనంతరం పాతపట్నం లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కీలక హామీలు ఇచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా. ఒక జిల్లాలో 45 రోజుల వ్యవధిలోనే ఆరు నూతన హాల్టు ల మంజూరు జరగడం ఆనందంగా ఉందని అన్నారు. మూలపేట పోర్ట్ ఏర్పాటు నేపథ్యంలో ఆ పోర్టుకు ఒరిస్సాను అనుసంధానం చెయ్యడం లో పాతపట్నం స్టేషన్ కీలకంగా మారుతుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులకు, జల్ జీవన్ మిషన్ కు, కరకట్టల నిర్మాణం కు అధిక కేటాయింపులు జరుగుతున్నాయి అన్నారు. ప్రధాని మోదీ ధీటైన నాయకత్వంతో దేశం అభివృద్ధి వైపు వేగంగా పయనిస్తూ ఉంటే. సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుధని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం వైపు పెట్టుబడులు వెతుక్కుని వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ రైల్వే డి.ఆర్.ఎమ్ లలిత్, ఖుర్దా డి.ఆర్.ఏం సునీల్, యార్లగడ్డ వెంకన్న చౌదరి, రైల్వే అధికారులు, ఒడిస్సా పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి,కూటమి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్పీ

**పార్వతీపురం , మార్చి 20 (మనసులో మాట)** : నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది శాఖాపరమైన,ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.




KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 21 మార్చి 2026


# వర్మ.. అలా డిసైడయ్యారా?!

- ▶▶ మెల్లమెల్లగా రాజకీయాలకు దూరమవుతారా??
- ▶▶ పిఠాపురంలో టీడీపీ..భవిష్యత్తులో మాయమా..
- ▶▶ అంతా జనసేన మయమా..
- ▶▶ కోడై కూస్తున్న సోషల్ మీడియా.. నెటిజన్ల అనుమానాలు..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ రాజకీయాలపై విరక్తి చెందారా?..రాజకీయాలను వీడి హోటల్ వ్యాపార రంగంపై దృష్టి పెడుతున్నారా?..టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలు, చర్యల కారణంగా వర్మ ఈ నిర్ణయం తీసుకుంటున్నారా?, పిఠాపురంలో జనసేన మెల్లమెల్లగా బలపడుతున్న వేళ..శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ అన్న నినాదం జనసేన పార్టీ నేతలు, ఆ పార్టీ శ్రేణులు పదేపదే చేస్తున్న వేళ..వర్మ రాజకీయాలకు దూరం అవుతున్నారనే ప్రచారం చాలా గట్టిగా వినిపిస్తోంది. సోషల్ మీడియా అయితే ఇదే విషయాన్ని పదే పదే ఊదరగొట్టేస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవాస్తవాలు ఎంత అనేది వర్మ నోరు విప్పి తన మనసులోని మాట బయట పెట్టే వరకూ.. అందరి నోటా వినిపించే 'అవునా..అవునా' అనే సందేహాలకు సరైన సమాధానం అయితే దొరకదు. వర్మను రాజకీయంగా దూరం పెట్టేందుకు టీడీపీ, జనసేన నిర్ణయం తీసుకున్నట్టు కూడా ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో జనసేనానికి అడ్డు రాకుండా..ఎదురు లేకుండా, ప్రశ్నించకుండా..ఉండే వ్యూహంలో భాగంగానే సీఎం చంద్రబాబు వర్మతో కుదుర్చుకున్న లోపాయికారీ ఒప్పందంలో భాగంగానే మాజీ ఎమ్మెల్యే వర్మ ఈ నిర్ణయం తీసుకున్నారనే వదంతులలో ఎంత వరకూ కరెక్ట్ అనేది స్పష్టంగా చెప్పలేం. కాకపోతే.. వర్మ డిసైడ్ అయ్యారు.. అది రాజకీయాలకు దూరమా, వ్యాపార రంగంలో రాణించేందుకు సిద్ధమా..అనేది వర్మ చెబితేనే సరైన క్లారిటీ వస్తుంది.

**వర్మను టీడీపీ దువ్వుతోందా..**

వర్మ ఏమి మాట్లాడినా దానిని రాజకీయంగా రాద్ధాంతం చేస్తున్న ఆయనంటే పడని రాజకీయ నేతలు..సోషల్ మీడియా ప్రచారం..టీడీపీకే కాదు జనసేనకూ పెద్ద తలపోటు అవుతోందన్నది నిజం. పిఠాపురంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నది జనసేన. టీడీపీ నేతగా వర్మ హడావిడి అంతా ఇంతా కాదు. ఎమ్మెల్యే పవన్ చూస్తే అందరికీ అన్ని బాధ్యతలు అప్పగించి ఉప ముఖ్యమంత్రి హోదాలో బిజీ అయిపోతున్నారు. క్షేత్ర స్థాయిలో చూస్తే..అందరూ పవన్ కళ్యాణ్ లే. అందరూ ఎమ్మెల్యేలే. ఎవరి పెత్తనం వారిది. ఒకవైపు జనసేన..అదే సేనలో కలిసిన జగన్ సేన. పిఠాపురంలో జనసేనకు మంచి జరుగుతోందో..నవ్వుల పాల్జేయడానికి కంకణం కట్టుకున్నారో ఎవరికీ తెలియడం లేదు. ప్రజలైతే పిఠాపురం రాజకీయాలు, రాజకీయ నేతల హంగామా చూసి చిరాకపడుతున్నారట. నాయకుడి పేరు చెప్పి..అందిన కాడికి దోచేయడం, పెత్తనం చేయడం చూసి ప్రజలతో పాటు అధిజారులు సైతం నివ్వెరపోతున్నారట. పిఠాపురంలో జరుగుతున్న పరిణామాలు చూసి, జనసేన పార్టీ ముసుగులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వర్మ తనదైన శైలిలో నిరసన గళాన్ని వినిపిస్తూనే ఉన్నారు. అయితే ఆయన చేసిన విమర్శలు ఒకరిపై అయితే.. ఏకంగా జనసేనాని అధినేతనే విమర్శిస్తున్నారన్న ప్రచారం చేయడంలో జనసేనలో 'కొందరు' నేతలు సఫలీకృతం అయినట్లే వాతావరణం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం 'వర్మ' తో డీల్ కుదుర్చుకుందనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయం సామాజిక మాధ్యమాలలో జోరుగా ప్రచారం జరుగుతోంది. కాకినాడలో ఫైవ్ స్టార్ హోటల్ కు కావాల్సిన గ్రీన్ సిగ్నల్ 'కూటమి' బేషరతుగా ఇచ్చేసిందని. ఇటీవలే 3.4 ఎకరాల భూమిని కేటాయిస్తూ ..రాయితీలతో కూడిన జీఓ కూడా జారీ చేసిందనేది మీడియా కథనం.

**పిఠాపురం టీడీపీ కోట..జనసేన వశమా..**

రాష్ట్రంలో పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం అంటేనే తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట. అంతే కాదు..సంచలన రాజకీయాలకు వేదిక. రాజకీయ చైతన్యం ఎక్కువ. అలాగే ఓటర్లు కూడా సెంటిమెంట్ కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. నాయకుల జిమ్మిక్కులు కూడా బహు బాగుంటాయి. దేనినైనా రక్తి కట్టించగల సమర్థులు. పోటీచేసి ఒకసారి ఓడిపోతే..'పోనీలే ఈ సారి గెలిపిద్దాం..' అనుకుంటారు. సీటు ఇవ్వకుంటే..బోరున ఏడిస్తే..ఓటర్లు కరిగిపోతారు. అధిష్టానం టికెట్ ఇస్తానని ఆశ చూపి ఇవ్వకుంటే..ప్రజలంతా ఏకమై గెలిపించి ఎమ్మెల్యే చేసి..అసెంబ్లీకి పంపిస్తారు. ప్రజల నాడి కనిపెట్టేసిన పార్టీలు, నాయకులు..ప్రజల సానుభూతి కోసం రకరకాల రాజకీయ వ్యూహాలతో..ఎట్టకేలకు తామనుకున్న ఫలితాలు సాధించి..తమ ఖాతాలో పిఠాపురాన్ని వేసుకుంటారు. ఇప్పటి వరకూ పిఠాపురంలో జరిగిన రాజకీయ వ్యవహారాలు, వ్యూహాలూ ఇవే.

**మారిన రాజకీయ పరిస్థితులు..**

అయితే పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేసే వరకూ..రాజకీయ పరిస్థితులు వేరు. గెలిచిన తరువాత రాజకీయ పరిణామాలు వేరు. మొత్తం అన్నీ తారుమారయ్యాయి. పిఠాపురం టీడీపీలో ఒకప్పుడు వెన్నా నాగేశ్వరరావు కింగ్. ఆ తరువాత ఎస్వీఎస్ఎన్ వర్మ. నిజానికి వర్మకు టీడీపీ టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి..ఆ తరువాత టీడీపీలో చేరి అధికార పార్టీ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. అదిగో అప్పట్నుంచీ.. వర్మ టీడీపీ కింగ్ అయ్యారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడని పేరుంది. కానీ ఏమి లాభం?..వర్మ రాజకీయంగా అనుకున్నవేమీ సాధించలేకపోయారు. అవమానాలు, అపనిందలు తప్ప. 2024 ఎన్నికలలో పిఠాపురం జనసేన పార్టీకి కేటాయించారు. మొదట తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను బరిలో నిలపాలని ఆ పార్టీ భావించింది. వర్మకు, తంగెళ్ళకు పొసగలేదు. సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో..జనసేన, టీడీపీ శ్రేణులు జబ్బలు, తొడలు చరుచుకున్నారు. మీసాలు మెలేశారు. ఈ సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబును వర్మ తన అనుచరులతో కలిసినప్పుడు అధికారంలో రాగానే ఎమ్మెల్సీగా వర్మకు మొదట ఇచ్చిన తరువాతే మిగిలిన వారికి అని సముదాయించి పంపారు. ఆ తరువాత జనసేన పార్టీ తన నిర్ణయాలను మార్చుకుని తంగెళ్ళను కాకినాడ లోక్ సభ అభ్యర్థిగాను, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయక తప్పలేదు. పవన్ కు మాజీ ఎమ్మెల్యే వర్మ పూర్తి మద్దతు ఇచ్చారు. తానే అభ్యర్థి అన్నట్టు విస్తృత ప్రచారం చేశారు. పవన్ అఖండ మెజారిటీతో విజయం సాధించారు. "వర్మ రుణం తీర్చుకోలేనిదని" పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. మీ శ్రమను మరిచిపోలేమని..మీకు ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుందని వర్మతో పవన్ బహిరంగంగానే అన్నారు.

**పిఠాపురం రాజకీయాలలో వర్మ ఇమడలేకపోతున్నారా?..**

ఆ తరువాత పిఠాపురంలో జరిగిన పరిణామాలు..వర్మకు నిరాశ, నిస్పృహ, అవమానాలు, అవహేళనలు.. అడుగడుగునా భరించక తప్పలేదు. అయినా 'కూటమి'లో ఉన్నాం కాబట్టి.. కట్టలు త్రెంచుకున్న ఆగ్రహావేశాలు అన్నిటినీ దిగమింగుకుంటూ.. అధిష్టానం పిలుపు కోసం నిరీక్షిస్తూ వచ్చారు. కానీ చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం..ఎమ్మెల్సీ ఇవ్వలేదు. కనీసం ఏ పదవీలోనూ నియమించలేదు. ఈ లోగా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా నియమించారు. వర్మకు మరోసారి అవమానం. టీడీపీ అధిష్టానం వర్మను రాజకీయంగా దూరం పెట్టడం వెనుక 'పవన్' ఉన్నారనే ప్రచారం విస్తృతంగా వినిపించింది. వర్మకు రాజకీయ పదవులిస్తే..తనకు ఇబ్బంది అని ఏకంగా కేంద్ర బీజేపీ అగ్రనేతలతో చంద్రబాబుకు చెప్పించినట్టు వార్తలు వచ్చాయి. టీడీపీ నేతలు చెవులు కొరుక్కున్నారు. కూటమిగా జనసేన టీడీపీ తో ఉన్నంత కాలం వర్మకు గడ్డు కాలమేనని టీడీపీ అగ్ర నేతలు, రాజకీయ విశ్లేషకులు చెబుతూనే వచ్చారు. పవన్ గెలుపుతో వర్మ పేరు ప్రపంచంలో తెలుగు వారందరికీ బాగా తెలిసిపోయింది. ఎంత వేగంగా వర్మ పేరు దూసుకుపోయిందో..అంత వేగంగా విమర్శలు భరించక తప్పడంలేదు. ఒకప్పుడు వర్మ వల్లే జనసేన అధినేత పవన్ భారీ మెజారిటీతో గెలిచారన్న నోళ్ళే..మాటలు వదిలారు. వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అన్నిటినీ భరించారు. కానీ..తమ పార్టీ అధినేత చంద్రబాబుకు అవమానం జరిగితే మాత్రం అంతెత్తుకు ఎగిరి ఆగ్రహం వ్యక్తం చేసేవారు. జనసేనాని అడ్డాలో వర్మ ఏమిచేసినా సంచలనమే. పవన్ గెలుపునకు రాత్రింబవళ్ళు కష్టపడిన వర్మ..ఇప్పుడు నోరు విప్పితే "వర్మ రాజకీయ లబ్ధి కోసమే" అన్న విమర్శలు జనసైనికుల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన ఒక కార్యక్రమం వేదికపై సీఎం చంద్రబాబు ఫొటో చిన్నది పెట్టడాన్ని నిరసిస్తూ వర్మ కమిషనర్ పై చిందులు తొక్కారు. క్షణాల్లో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. నెటిజన్ల ముసుగులో జనసైనికులు వర్మను ఉద్దేశించి రకరకాల కామెంట్లు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అధికారంలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. అన్నదమ్ముల్లా కలిసి పనిచేస్తున్నారు. ప్రతిపక్షాల నోళ్ళకు తాళాలు వేసేలా సీఎం, డిప్యూటీ సీఎం ఒకే మాట, ఒకే బాటగా వ్యవహరిస్తున్నారు.

**అందుకే వర్మ అలా నిర్ణయించుకున్నారా?!**

ఈ సమయంలో..పవన్ గురించి ఎవరెన్ని చెప్పినా వినే పరిస్థితుల్లో చంద్రబాబు లేరనే విషయాన్ని వర్మ గ్రహించారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న వర్మ..ఇక ఇప్పట్లో మన అవసరం టీడీపీకి లేదని నిర్ధారించుకున్నట్లే కనిపిస్తోంది. అందుకే సైలెంట్ అవడం మంచిదని వర్మ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. వ్యాపార రంగం వైపు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. కాకినాడలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నట్టు టాక్. ఇటీవలే..3.4 ఎకరాల భూమిని కేటాయిస్తూ, రాయితీలతో కూడిన జీవో కూడా జారీ చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇక వర్మ రాజకీయాలకు స్వస్తి చెప్పి హోటల్ రంగంలో కొత్త ప్రయాణం మొదలు పెడతారని సోషల్ మీడియా కోడై కూస్తోంది. ఇదే నిజమైతే..మరి దశాబ్దాల కాలం పాటు తెలుగుదేశం పార్టీ జెండాను భుజాన్న మోసి..ఇటుక ఇటుకా పేర్చి కోటను నిర్మించిన పార్టీ శ్రేణుల పరిస్థితి ఏంటనేది సమాధానం లేని ప్రశ్న. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అనేక కష్టాలు, కేసులతో నలిగిపోయిన తెలుగు తమ్ముళు ళ.. జనసేన శ్రేణులతో కూడా అవమానాలు భరిస్తూ..వర్మను అంటిపెట్టుకుని నడుస్తున్న టీడీపీ కేడర్..రాజకీయ భవిష్యత్తు ఏంటి?..వర్మ రాజకీయాలకు స్వస్తి చెప్పి హోటల్ వ్యాపార రంగంలో బిజీ అయిపోతే..టీడీపీ పరిస్థితి ఏంటి?, జనసేన వీరందరికీ తలుపులు తెరచి స్వాగతిస్తుందా?, ఒకవేళ జనసేనలో తప్పనిసరి పరిస్థితుల్లో చేరినా..టీడీపీలో ఉన్న గౌరవ మర్యాదలు లభిస్తాయా!, జనసైనికులతో రాజీ పడగలరా?, జనసేనలో చేరిన జగన్ సేనతో సర్దుకుపోగలరా?..ఇప్పుడు పిఠాపురం టీడీపీ శ్రేణులలో దొలిచేస్తున్న ప్రశ్నలు, సందేహాలు. మరి వీటికి ఎవరు సమాధానం చెవుతారో చూడాలి.

## నగర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**- కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** రంజాన్ పర్వదినం సందర్భంగా నగరంలోని ముస్లిం సోదర సోదరీమణులకు కమిషనర్ రాహుల్ మీనా శుభాకాంక్షలను తెలియజేశారు. మండుటెండలను కూడా లెక్కచేయకుండా కఠోర ఉపవాస దీక్షలను పూర్తిచేసిన ముస్లిం సోదరులకు అల్లాహ్ శక్తినివ్వాలని ప్రార్థించారు. ఈ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందన్నారు. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని.. అల్లాహ్ దీవెనలతో నగర ప్రజలకు సకలశుభాలు కలగాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తూర్పు గోదావరి జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు, ముస్లిం పోలీసు అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 30 రోజులు పాటు కఠిన ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదర, సోదరీమణులందరూ రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎస్పీ ఈద్ -ఉల్ -ఫితర్ ముబారక్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాల నడుమ ముస్లిం సోదర సోదరీమణులు వారి కుటుంబ సభ్యులతో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆశించారు.

### అమరావతి లోని ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు

## గోదావరి నదిలో ఐదుగురు గల్లంతు

- ▶ ఇద్దరు మృతదేహాలు లభ్యం
- ▶ ఉగాది సెలవులకు భద్రాచలం మిత్రులందరికీ వచ్చి మృత్యువు ఒడిలోకి చేరే
- ▶ గోదావరి నదికి స్నానానికి వెళ్లిన ఏడుగురి యువకులలో ఐదుగురు ఆంధ్ర ఇద్దరు భద్రాచలం వాసులు
- ▶ ఘటన స్థలాన్ని పరిశీలించిన చింతూరు ఏఎస్పి బి.హేమంత్





**ఎటపాక( మనసులో మాట) మార్చి 20:** ఆంధ్ర తెలంగాణ సరిహద్దున ఉన్న పురుషోత్తపట్నం సమీపంలోని గోదావరి నదిలో అమరావతి లోని ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఐదుగురు గోదావరి నదిలో గల్లంతయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అమరావతి లోని ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ఉగాది సెలవులకు భద్రాచలంలో నివాసం ఉంటున్న వారి స్నేహితుల దగ్గరకు భద్రాచలం వచ్చారు. వారు భద్రాచలం సీతారాములను దర్శించుకుని అనంతరం సమీపంలోని గోదావరి నదిలో స్నానం చేయడం కోసం ఏడుగురు విద్యార్థులు దిగగా గోదావరి నది ఉధృతికి ఏడుగురు కొట్టుకుపోయారు.వారిలో ఇద్దరు ఈత రావడంతో సురక్షితంగా బయట పడగా మరో ఐదుగురు గోదావరి నది లో గల్లంతయ్యారు. గల్లంతైన వారు విజయనగరానికి చెందిన అభిరామ్, ఉయ్యూరు కి చెందిన నవదీప్, తేజ మదనపల్లికి చెందిన సతీష్ అలాగే భద్రాచలానికి చెందిన శ్రీకర్ (భద్రాచలం రామాలయంలోని అర్చకుడు) గోదావరి నదిలో గల్లంతయ్యారు.

సమాచారం అందుకున్న పోలీసుల గజతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా శ్రీకర్ (భద్రాచలం) నవదీప్ ( ఉయ్యూరు ) ఇద్దరు మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగిలిన ముగ్గురు కోసం పోలీసులు జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

గోదావరి నదులు యువకులు గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ ఎటపాక సీఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పలరాజు ఘటన స్థలానికి చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలను సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు విద్యార్థులను విచారించారు. వరాభవనావం సంవత్సర ఉగాది సెలవలకు వచ్చి మృత్యు ఒడీ చేరడంతో వారి స్నేహితులు కన్నీటి పర్వతం అయ్యారు. మృతదేహాల కోసం రెస్క్యూ టీమ్గాలింపు చర్యలు చేపట్టింది

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి - సి.ఐ. జి. శ్రీనివాస్



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 20 :** పట్టణంలోని ఉప్పాడ రోడ్ సెంటర్ వద్ద శుక్రవారం సాయంత్రం "నో డ్రగ్స్ బ్రో " పేరిట మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. జి. శ్రీనివాస్, ఎస్.ఐ. మణికుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్లకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల విక్రయం, రవాణా వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## డ్రెయినేజీ సమస్యపై తక్షణ పరిష్కారం

**- పరిస్థితిని పరిశీలించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** నగర పరిధిలోని కోరుకొండ రోడ్డులో నగర పాలక సంస్థ కమిషనర్ రాహూల్ మీనా ఇతర అధికారులతో కలిసి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పర్యటించారు. బ్రదరన్ చర్చ్ వద్ద మేజర్ డ్రెయినేజీ బ్లాక్ అయ్యి రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తున్న విషయం తెలియడంతో ఆయన వెంటనే అక్కడకు చేరుకుని అధికారులతో మాట్లాడి సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

## రేపు ఆర్ఎంసీ హ్యాపీ ఫెస్ట్

**- కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న 'హ్యాపీ ఫెస్ట్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోని ప్రజలందరూ ఒక రోజు ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి మార్చి 20న 'వరల్డ్ హ్యాపీనెస్ డే'ను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం'ను పురస్కరించుకుని ఆర్ఎంసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఈట్ స్ట్రీట్ నుంచి కంబాల చెరువు వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల ఆటవిడుపు కోసం గేమ్ జోన్ (టేబుల్ టెన్నీస్, ట్రంపోలిన్, చెస్, క్యారెమ్స్, హ్యూమన్ సైజ్ స్నేక్స్ అండ్ ల్యాడర్స్, చిన్నారుల ఆటలు), ఎంటర్‌టైన్మెంట్ జోన్ (డ్యాన్స్, లైవ్ మ్యూజిక్, సెల్ఫీ పాయింట్స్, ఇన్స్టంట్ ఫోటో ప్రింట్స్), టాలెంట్ షో జోన్ (స్టాండప్ కామెడీ, మిమిక్రీ, మ్యాజిక్ షో, కామెడీ స్కిట్స్) ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వేడుకలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని.. కావున నగర ప్రజలు తప్పక పాల్గొనవలసిందిగా కమిషనర్ రాహుల్ మీనా కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# యువత సమయాన్ని వృధా చేసుకోకండి..

**- పోటీ పరీక్షలకు సిద్ధం కండి**
**- ఉగాది కానుక జాబ్ క్యాలెండర్ విడుదల**
**- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** యువత తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకుండా.. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని తెలిపారు.

**శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు..**

జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీసు శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3 వేల ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని తెలిపారు.

**పారదర్శకతకు పెద్దపీట..**

నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళం లేకుండా తమ ప్రిపరేషన్ ను ప్రణాళికా బద్ధంగా కొనసాగించే వీలు కలుగుతుందన్నారు. "జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదు, అది నిరుద్యోగులకు ఇచ్చే ఒక భరోసా" అనే సదుద్దేశంతో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందన్నారు. పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.

**యువత భవిష్యత్తును నాశనం చేసిన జగన్..**

ఎన్నికలకు ముందు 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశాడని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకు రాక పోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేసిందని దుయ్యబట్టారు. జగన్ పాలనలో యువత ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జగన్ పాలనలో విడుదల చేసిన ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్తుని ప్రశ్నార్థకం చేశారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు.

# 22న శాలివాహన చక్రవర్తి - అతుకూరి మొల్ల సాంస్కృతిక వైభవం

**-గోడ పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** ఈ నెల 22న విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "శాలివాహన చక్రవర్తి అతుకూరి మొల్ల సాంస్కృతిక వైభవం" కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్సీ సోము వీర్రాజు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరిశాలివాహన ప్రజాపతులతో పాటు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. కుమ్మరి వృత్తి మన సంస్కృతి, జీవన విధానానికి ప్రతీక. ఆ సంప్రదాయం నుంచి వెలుగొందిన మహా కవయిత్రి అతుకూరి మొల్లమాంబ "మొల్ల రామాయణం" ద్వారా తెలుగు సాహిత్యానికి విశేష సేవ చేశారు. అలాగే శాలివాహన చక్రవర్తి ధైర్య సాహసాలకు ప్రతీకగా శాలివాహన శకంతో చరిత్రలో నిలిచారు. ఈ నెల 13న మొల్లమాంబ జయంతి, 22న శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహిస్తోంది. విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ హాల్ గ్రౌండ్ వద్ద ఉదయం 8 గంటల నుండి టెర్రకోట, కుమ్మరి ఉత్పత్తుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 4 గంటలకు మహాసభ ఉంటుంది. రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్య సాయిరాం, అడబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీబీఎన్ ఆచారి, బొట్టా శ్రీ రామ క్రిష్ణ, అత్తిలి పోశేశ్వర రావు, పచారి నరసింహమూర్తి, రేలంగి వెంకటేశ్వరరావు, కే అచ్చియ్య, దాసరి సుబ్బారావు, గుంటముక్కల శ్రీనివాస్, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# నటభూషణ్ శోభన్ బాబుకు ఘన నివాళులు

**- శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో 18వ వర్ధంతి..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** అందాల నటుడు నటభూషణ్ శోభన్ బాబు 18వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు ఘన నివాళు లర్పించారు. శుక్రవారం 'శోభన్ బాబు సేవా సమితి' రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో స్థానిక గోదావరి బండ్ రోడ్ లో ఉన్న శోభన్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ సలహాదారు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటికీ అభిమానులు ఇంతటి అభిమానం చూపుతున్నారంటే.. ఆయన తెలుగు సినిమా ఉన్నంత కాలం తెలుగు ప్రజల హృదయాలలో తమ విలక్షణమైన నటనతో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నందుకేనని అన్నారు. ఆయన మా అభిమానులందరికీ ఒక క్రమ శిక్షణ అలవాటు చేసి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా అభిమానులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కొనకళ్ల శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి పూడి శ్రీనివాస్, కే ఆనంద్, ఎస్ఎన్ రావు, ఎవీఎస్డీ ప్రసాద్ (సోగ్గాడు ప్రసాద్), ఏ అన్నవరం, ఆర్వీబీఎస్ శర్మ, కే ప్రసాద్, నవాబ్ పాలెం శర్మ, వీబీ శంకర కుమార్, పీ శివ కేశవ శర్మ, ఎం ప్రకాష్, జీ సింహాచలం, జే త్రినాథ్ (వైజాగ్), చాముండేశ్వరనాథ్ (ఏలూరు), కేవీస్ ప్రకాశరావు, వీ న్యూటన్ బాబు, ఎం సూర్యనారాయణ, సూర్యనారాయణ మురమండ, మొతికి సత్యనారాయణ, ఏలూరు, తణుకు, కాకినాడ, భీమవరం, అమలాపురం, వైజాగ్ శోభన్ బాబు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కడియంలో ముగ్గుల పోటీలు

**- విజేతలకు పవన్ కళ్యాణ్ సినిమా టికెట్లు, బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తూర్పు గోదావరి జిల్లా కడియం మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కడియం పాత వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ సినిమా టిక్కెట్లు, ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు గెల్చుకున్న విజేతలకు ఖరీదైన బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాస్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ప్రథమ బహుమతిని మామిడిశెట్టి మాధవి, దీప్తి లకు, ద్వితీయ బహుమతిని వనం గోపీసుందరి, పుట్ట గిరీషలక్ష్మి, తృతీయ బహుమతిని కట్టా వీరమని ,లక్ష్మీ ప్రసన్న , చతుర్థ బహుమతిని కాండ్రేగుల విశాలాక్షి, నరాల అరుణ, పంచమ బహుమతిని కేతా ప్రవీణ గంగ, దివ్య లను ప్రకటించారు. ఔత్సాహిక మహిళామణులు మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వర్ణ వైవిధ్యమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా కడియంలో ఉగాది వేడుకలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను చాటుతాయని జీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోరంట్ల రవి కిరణ్, కడియం మండల పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి నాని, గ్రామ సర్పంచ్ మోసిగంటి సత్యవతి, బీసీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, వనం సూరిబాబు, గెద్దాడ అర్జునరావు, కొప్పిశెట్టి సురేష్, తమ్మిశెట్టి ప్రసాద్, ఎంపీటీసీ పుట్టా అనురాధా, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ చిలుకూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరి అన్నపూర్ణయ్య జీవితం మార్గదర్శకం

**-మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కు 'మద్దూరి అన్నపూర్ణయ్య' స్మారక అవార్డు**
**-పలు రంగాల ప్రముఖులకు అవార్డుల ప్రదానోత్సవం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా నేతాజీ మద్దూరి అన్నపూర్ణయ్య జీవితం మార్గదర్శకమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మద్దూరి అన్నపూర్ణయ్య 127వ జయంతిని పురస్కరించుకుని ఆయన పేరిట అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ప్రకాశం నగర్ లోని ధర్మంచర కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. తొలుత జండా పంజా రోడ్డులో ఉన్న మద్దూరి అన్నపూర్ణయ్య పార్క్ లో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీజీసీ సభ్యుడు రౌతు సూర్యప్రకాశరావు, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకర్రావు, రాజమహేంద్రవరం పార్లమెంటు కాంగ్రెస్ ఇంచార్జ్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు పొలసానపల్లి హనుమంతరావు, డాక్టర్ లంక సత్యనారాయణ, ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముళ్ల మాధవ్ తదితరులు మద్దూరి అన్నపూర్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మంచర కమ్యూనిటీ హాల్లో అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మద్దూరి అన్నపూర్ణయ స్మారక అవార్డును మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కు, స్వాతంత్ర్య సమరయోధుడు అరవ ఆదినారాయణమూర్తి అవార్డును యోగ శిక్షకుడు మన్యం శ్రీనివాస్ కు, ఉండవల్లి వెంకటసుబ్బారావు అవార్డును పొలసానపల్లి హనుమంత రావుకు, ఏసీవై రెడ్డి అవార్డును బుద్ధ శ్రీనివాస్ కు, చల్లా అప్పారావు అవార్డును డాక్టర్ పిల్లాడి పరమహంసకు, తులసి గంగాధర రామారావు అవార్డును అమీర్ పాషాకు, మద్దూరి అన్నపూర్ణయ్య పురస్కారాన్ని అడుసుమిల్లి వెంకట సూర్య సత్యనారాయణ బాబు చౌదరికి, మద్దూరి అన్నపూర్ణయ్య పురస్కారాన్ని అల్లు జయశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర పోరాటంలో మద్దూరి అన్నపూర్ణయ్య చేసిన పోరాటాలు స్ఫూర్తి దాయకమన్నారు. భార్యా పిల్లల్ని పోషించే బాధ్యత కూడా దేవుడిపై భారం వేసి, దేశం కోసం 55ఏళ్ళు దీక్షగా శ్రమించి, అందులో 11సంవత్సరాలు జైలులో గడిపిన మహాత్యాగి మద్దూరి అన్నపూర్ణయ్య అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అనేక అపూర్వ త్యాగాలు చేసి స్వాతంత్ర్యం రాగానే జాడ కనిపించకుండా పోయిన మహోన్నత నాయకులలో మద్దూరి కూడా ఒకరని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ మద్దూరి అన్నపూర్ణయ్య జీవితం నేటి తరం తెలుసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్రిటిష్ వారిని ఎదిరించి ఎన్నో పోరాటాలు చేశారని, పాత్రికేయుండి గా ఆయన రాసిన రచనలు విప్లవాన్ని సృష్టించాయన్నారు. ఆయన పేరిట అవార్డును డొక్కా మాణిక్య వరప్రసాద్ కు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బోడా వెంకట్, యోగా శిక్షకుడు పతంజలి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సమితి ప్రధాన కార్యదర్శి బెజవాడ రంగారావు, సమితి ఉపాధ్యక్షుడు కూరెళ్ళ హనుమంతరావు, న్యాయ సలహాదారుడు కూనపరెడ్డి శ్రీనివాస్, సభ్యులు కోడూరి సుబ్రహ్మణ్యం, జాన్సన్ చాలిసరి, బీజేపీ ఆచారి, రుక్మాందరావు, శ్రీపాద శ్రీనివాస్, పొలసానపల్లి రాధాకృష్ణ, పొలసానపల్లి భద్రరావు, నీలం గణపతి, పెదిరెడ్ల శ్రీనివాస్, అందనాపల్లి సత్యనారాయణ, వైవీ ఉదయం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చుకల్ని పరిరక్షించుకుందాం!

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** ప్రకృతి నేస్తాలైన పిచ్చుకలని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని పందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాలలో పిచ్చుకలు, పక్షుల కోసం వరి కంకుల కుచ్చులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు, స్టాఫ్ సెక్రటరీ కర్రి వీర్రెడ్డి, పర్యావరణ మిత్ర చిలుకూరి శ్రీనివాసరావు, లయన్స్ ప్రతినిధి ద్వారంపూడి యువ రాజారెడ్డి తదితరులు ప్రకృతిలో పిచ్చుకల విశిష్టత, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అవి ఉనికి కోల్పోతున్న విధానం గురించి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి ఎంతో ఉత్కృష్టమైనది



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తెలుగు సంస్కృతి ఎంతో ఉన్నతమైనదని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం రూరల్ కడియంలో ప్రముఖ శతావధానులు తిరుపతి వేంకట కవులు, స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి కళాశాల సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు పద్యాలు, కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవరపు నీలకంఠరావు, ఆకుల వీర్రాజు, ఆకుల సూర్యనారాయణ, తమ్మిశెట్టి ప్రసాదు, కొమ్మరపూడి రవిబాబు, బొర్రి రామకృష్ణ, అన్నెం దొరబాబు, డీటీవీఎస్ నాగేంద్ర, బొమ్మిరెడ్డి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ..ప్రజా వారధి

**- పలు సమస్యలపై ప్రజల విజ్ఞాపనలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 20:** 'మీ సమస్య – మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడబాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు, పాలమూరులో డ్రెయినేజీ, రోడ్లు, సీటీఆర్ రహదారిపై పెరిగిన దొంగతనాలు, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు బీజేపీ నేతలకు అందాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని అడబాల రామకృష్ణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. శుక్రవారం తమకు ప్రజా వారధి కార్యక్రమం ద్వారా అందిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమ జోనల్ ఇన్చార్జ్ బొమ్మల దత్తు, రాష్ట్ర నాయకులు రేలంగి శ్రీదేవి, జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామ కృష్ణంరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్, యానాపు ఏసు, పడాల హత్తి రామ్, వీర వీరాంజనేయులు, రాయుడు బాబ్జి, మాస్టర్ మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

# ఘనంగా 99 ఏండ్ల మహద్ చెరువు పోరాట దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** స్థానిక అంబేద్కర్ భవన్లో దాసి వెంకటరావు అధ్యక్షతన '99 ఏండ్ల మహద్ చెరువు పోరాట దినోత్సవం' నిర్వహించారు. ముఖ్య అతిథి విశ్రాంత ఎస్సెట్ మేనేజర్ ఓఎన్జీసీ డీఎం ఆర్ శేఖర్ మాట్లాడుతూ ఈ ఉద్యమం జరిగి వందేళ్లు జరిగినా కులవివక్షత ఇంకా కొనసాగుతోందని, హక్కులు నిరాకరించబడుతున్నాయని అన్నారు. గౌరవ అతిథి 'దళిత రత్న' కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ మహద్ చెరువు పోరాటం వందేళ్ల ఉత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని సూచించారు. ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అధ్యక్షుడు మర్రి బాబ్జీ మాట్లాడుతూ మహద్ చెరువు పోరాటం ప్రథమ మానవహక్కుల పోరాటం గా చెప్పుకోవాలని, దీని పై చర్చ జరిపి సమాజంలో మేలుకొలుపు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సుబ్బారావు, జార్జి ఆంటోనీ, నయనాల కృష్ణారావు, అంబటి సత్యనారాయణ, కొనాల లాజర్, బర్రె కొండబాబు, కొంకి రమేష్, దియ్యన ఠాగూర్, మెండి శ్రీరాములు, జే ప్రసాద్, అడ్వకేట్స్ బాబ్జీ, మోహన్, మనోహర్, అబ్బులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అకాల వర్షాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - రైతులకు పూర్తి సహాయం అందిస్తాం: మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు



**అమలాపురం మనసులోమాట మార్చి 20..** రాష్ట్రంలో రాబోయే 3-4 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 30-40 కి.మీ వేగంతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిం చిన నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఇంచార్జ్ కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం/ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర , ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం అధికంగా ఉండే అవకాశముందని మంత్రి తెలిపారు. అరటి, మామిడి,వరి మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి, నష్టాన్ని నమోదు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి కోనసీమ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురిసింది.

# ఆలోచింపజేసిన ఉగాది కవి సమ్మేళనం

## - శ్రోతులను మైమరిపించిన కవి కువలయ శీతకారుల కవిత పద్యాలు




**భీమవరం, (మనసులో మాట) మార్చి 20 :** శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో భీమవరం శ్రీమహిషాసుర మర్ధిని భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టిన ఉగాది కవి సమ్మేళనం అందరినీ ఆలోచింపజేసింది. కవి కువలయ శీతకారుల బ్రహ్మశ్రీ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, రసరాజు, ఇందుకూరి వెంకట లక్ష్మీపతిరాజు, డా జి రామకృష్ణంరాజు, బ్రహ్మశ్రీ కడిమిళ్ళ వరప్రసాద్ గురు సహస్రావధాని, డా కోరుకొండ సుజాత దేవి, చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, సరికొండ నరసింహరాజు లు మధురమైన కవిత్వం తో సాహితీ ప్రియులను అలరించారు. ఆద్యంతమూ వారి కవితలు సదస్యులను కట్టిపడేశాయి. డా ముదునూరి గోపాల కృష్ణంరాజు అధ్యక్షతన విశ్రాంత ఐటి డైరెక్టర్ వెలమకన్ని రాజేంద్ర కుమార్ (హైదరాబాద్), మేళం జగదీశ్వరి, డా వేగేశ్న ప్రవీణ కుమారి, డా భూపతిరాజు ఐశ్వర్య, డా కట్రెడ్డి మౌనికలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు, రాయప్రోలు భగవాన్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, రాయప్రోలు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను, తెలుగు మూలాలను మర్చిపోకుండా ప్రతి ఏడాది వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరి సంపదలతో తూలతూగాలని అన్నారు. కార్యక్రమంలో సాహిత్య పరిషత్ సభ్యులు మంతెన రామ్ కుమార్ రాజు, బొండా రాంబాబు, నడింపల్లి మహేష్, పేరిచర్ల లక్ష్మణ వర్మ, చుక్కన నాని, సుందరం, స్వామి పాల్గొన్నారు.

# సామర్లకోటలో నీలమ్మ చెరువు ఆధునీకరణకు కృషి

## - పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 20;** సామర్లకోటలో నీలమ్మ చెరువు ప్రాజెక్టు ఆధునీకరణకు బృహత్ప్రణాళిక చేపట్టినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శుక్రవారం నీలమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ పనులను కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. చెరువు అభివృద్ధి కోసం 74 లక్షల రూపాయల నిధులను కూడా మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చిన రాజప్ప వివరించారు. తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో చెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయగా, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి ప్రాజెక్టును నిర్వీర్యం చేసినట్లు ఎమ్మెల్యే రాజప్ప ఆరోపించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు, చెరువు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, కాపవరపు కుమార్ ( కేకే), గుల్తి సత్యనారాయణ, నిడదవోలు వీర్రాజు, వల్లూరి శివశంకర్ దొరబాబు, మహిళ నేత రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వంగవీటి విగ్రహ నిర్మాణానికి స్థలం ఇప్పించండి ; యూత్ వినతి



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 20;** సమాజంలో బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల కోసం పోరాటం చేసిన వంగవీటి రంగ విగ్రహాన్ని సామర్లకోటలో ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని ఇప్పించాలని బహుజన దర్బార్ యూత్ సభ్యులు కోరారు. శుక్రవారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీవిద్య, ప్రత్యేక అధికారి రత్నమణి లకు యూత్ సభ్యులు వినతిపత్రాలు అందించారు. బహుజన్ దర్బార్ కన్వీనర్ కాకర ప్రసాద్ బాబు మాట్లాడుతూ పార్టీలకు రాజకీయాలకు అతీతంగా పేదల కోసం చివరి వరకు పోరాటం చేసిన మహానేత వంగవీటి రంగా అన్నారు. ఆయన పోరాటాన్ని త్యాగాన్ని పావి తరాలకు అందించాలన్న లక్ష్యంతో సామర్లకోటలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తోట సాయి వివరించారు. ఈ కార్యక్రమంలో సవాకుల గోపాల్, కసిరెడ్డి సంతోష్, కాపు యూత్ సభ్యులు పాల్గొన్నారు

# యువత ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 20;** రాష్ట్రంలో యువత ఉజ్వల భవిష్యత్తు కోసం కోటని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప తెలిపారు. శుక్రవారం పెద్దాపురంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు స్వగృహంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తో కలిసి ఎమ్మెల్యే చినరాజప్ప విలేకరులు సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలను యువతకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పెద్ద ఎత్తున యువత ఉద్యోగుల కల్పన చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు భారీగా ఉద్యోగాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటరీ ఉద్యోగం మినహా మంచి ఉద్యోగాలను యువతకు అందించలేని పరిస్థితికి చేరింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం ఫలితంగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడిందని, ఉద్యోగాల కల్పన లేకుండా పోయిందని ఆరోపించారు. యువత కోసం ఉద్యోగాలను అందిస్తుండగా దాన్ని మోసం అంటూ వైసీపీ నేతలు విమర్శలు చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సూరిబాబు రాజు, సరోజ్ వాసు, పోలమరశెట్టి సత్తిబాబు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# జాతర్ల లో శాంతిభద్రతలే లక్ష్యం - అదనపు సిబ్బందితో పటిష్ట బందోబస్తు



**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** జాతరలను భక్తి, ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని, అల్లర్లు, దాడులు, అశ్లీలతకు దూరంగా ఉండాలని కోరుకొండ సి.ఐ. ఎస్.వి.వి. ఎస్.మూర్తి తెలిపారు. భక్తి పూర్వకంగా మాత్రమే అమ్మవార్ల జాతరలను జరుపుకోవాలని జాతర్ల మాటున జూదం, అశ్లీల కార్యక్రమాలు పాల్పడితే కమిటీ సభ్యులు, అదే విధంగా నిర్వాహకుల పై చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నార్త్ జోన్ ఇన్-ఛార్జ్ రామకృష్ణ ఆదేశాల మేరకు సి.ఐ ఆధ్వర్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలే లక్ష్యంగా అదనపు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా డ్రోన్ కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గోకవరం ఎస్సై వి. ఎన్ . వి.పవన్ కుమార్, మహిళ ఎస్సై బి నాగమణి పాల్గొన్నారు



### వాండ్రం గ్రామ అభివృద్ధి దాతలు

# చరిత్రలో నిలుస్తారు

## - పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**ఉండి, (మంచి మాట) మార్చి 20 :** ఉండి మండలం వాండ్రం గ్రామంలోపలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరై పలు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద పార్కుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు అనంతరం రైతు సేవా కేంద్రం, గ్రామ సమైక్య భవనం, రామాపురం కాలనీ రింగ్ రోడ్డు, అంతర్గత భూగర్భ డ్రైనేజీ వంటి పలు ప్రాజెక్టులను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులు గ్రామ సమగ్రాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి స్థానికంగా కూడా విశేష సహకారం లభించింది. ద్వారంపూడి నారాయణరెడ్డి, ఎస్వీఎస్ ప్రసాద్ రెడ్డి సహకారంతో రూ.20 లక్షలు నిధులు మంజూరు కాగా, వెల్కమ్ ఫ్యాక్టరీ అధినేత ఆనంద్ మరో రూ.15 లక్షలు అందించారు. దీంతో గ్రామంలో అభివృద్ధి వేగం మరింత పెరిగిందని గ్రామస్తులు తెలిపారు.

గత ఐదు సంవత్సరాలలో గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ నాయకత్వంలో వాండ్రం గ్రామం అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉండి మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ, ఉప సర్పంచ్ స్వరూప శ్యామ్, మాజీ సర్పంచ్ యాడంగి సుజాత యేసు, రెడ్డిపల్లి సత్యనారాయణ, కరిమెరక నాగరాజు, గురుగుబిల్లి సత్యనారాయణ, సందక నాగరాజు, కందుల బలరాం, మీసాల అప్పల కృష్ణ, దాసరి అజయ్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన పథకానికి రూ.50 వేలు విరాళం



**కొత్తపేట మనసులో మాట మార్చి 20..** కోనసీమ తిరుమల గా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం చెందిన కాశీ విశ్వనాథ్ రవికుమార్, కుటుంబ సభ్యులు రత్న బంగారం, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు కు రూ, 51,116 విరాళం అందజేశారు. దాతలకు అర్చకులు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, అందజేశారు. చైర్మన్ స్వామి చిత్రపటం అందజేశారు.

# బాధిత కుటుంబానికి నిత్యాసర వస్తువులు పంపిణీ



**కాజులూరు (మనసులో మాట) మార్చి 20..** మండలంలోని తిప్పరాజుపాలెం గ్రామంలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గుదే బాలకృష్ణ కు చెందిన తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడ రెడ్ క్రాస్ సంస్థ నిత్యవసర వస్తువులు బట్టలు బియ్యం అందించుగా తాహాసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ బాలకృష్ణ తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో నష్టపోయారని అతనికి ప్రభుత్వం ద్వారా వచ్చే సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు గ్రామ రెవెన్యూ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అంజి బాబు
- ఉగాది పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ సూర్య
- విలేకరులకు సన్మానం

**భీమవరం, (మనుషులు మాట) మార్చి 20 :** ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరంలోని పంచారామ క్షేత్రమైన శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది వేడుకల్లో జిల్లాలోని పలువురి ప్రముఖులను, నలుగురు విలేకరులను పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా ఘనంగా సన్మానించి ఉగాది పురస్కారాలను అందించారు. ఉగాది సన్మానం అందుకున్న వారిలో ఆంధ్రప్రభ పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ఇంచార్జ్ గుత్తుల సూర్య, అడబాల సాయి శివకుమార్ (ఈనాడు), బోనం శ్రీను (ఎన్టీవీ), సాక్షి టీవీ రవిలు ఉన్నారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో శాసన, కార్య నిర్వాహక, న్యాయ వ్యవస్థలు మూడు స్తంభాలు అయితే కీలకమైన నాలుగో స్తంభం మీడియా అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే, వాస్తవాలను ప్రతిబింబించేలా వార్తలు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతలపాటి బంగారు రాజు, ఈవో డి.రామకృష్ణంరాజు, ఏపీఐఐసీ మెంబర్ చెనమల చంద్రశేఖర్, కూటమి నాయకులు ఇర్రింకి సూర్యారావు, భీమవరం ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, టిడిపి రాష్ట్ర నాయకుడు మెంటే పార్థసారథి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బండి రమేష్, పలువురు వేద పండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి; 20;** పెద్దాపురం పట్టణంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పథకాలను ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన్న రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి ప్రారంభించారు. వైసీపీ పాలకుల వైఫల్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. అభివృద్ధి కోసం నేతలు ప్రజాప్రతినిధులు పోటీ పడాలని డీసీసీపీ చైర్మన్ తుమ్మల బాబు కోరారు. 13వ వార్డులో 19 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను నేతలు ప్రారంభించారు. జనసేన పెద్దాపురం, సామర్లకోట టౌన్ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, సరోజ్ వాసు, తెలుగుదేశం నేతలు యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కాపవరపు కుమార్, రంది సత్యనారాయణ, వల్లూరి దొరబాబు, నిడదవోలు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

### అందాల నటుడు, కరుణా సముద్రుడు

# శోభన్ బాబు

## 230కి పైగా చిత్రాలతో ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయిన నటులు శోభన్ బాబు .. భట్టిప్రోలు



**భీమవరం, (మనసులో మాట) మార్చి 20 :** అందాల నటుడు, కరుణా సముద్రుడు శోభన్ బాబు అని, 230కి పైగా చిత్రాల్లోను కుటుంబ కథా చిత్రాలలో నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు, శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. నట భూషణ్ శోభన్ బాబు18వ వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్వర్యంలో భీమవరంలో శ్రీవెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1959లో 'దైవబలం' చిత్రంతో అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్ల కృషి తర్వాత తాసిల్దార్ గారి అమ్మాయితో స్టార్ హీరోగా నిలిచారని, 100 రోజులు ఆడిన చిత్రాలు, ఎన్నో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో 'సోగ్గాడు'గా లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారన్నారు. శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొండా రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికీ శోభన్ బాబు అంటే పడి చచ్చిపోయే అభిమానులు ఉన్నారని, ప్రతి ఏటా ఆయన వర్ధంతి, జయంతి సందర్భంగా భీమవరంలో సేవా సమితి ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పెదపాటి రాజబాబు, కారుమూరి భాస్కరరావు, లోయ బెనర్జీ, అడ్డాల సత్యనారాయణ, కంచర్ల భాస్కరరావు అభిమానులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్న నల్లా

**అమలాపురం( మనసులోమాట) మార్చి 20:** విజయవాడలో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పర్వదినం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం కుచెందిన శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త సీనియర్ తెలుగు లెక్చరర్,నడక కవి నల్లా నరసింహమూర్తి కి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సుజనాత్మకత సాంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కారం 2026ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. మహాకవి బోయిభీమన్న అవార్డు, శ్రీ శ్రీ అవార్డులను సాధించి నానీల ప్రక్రియలో నడక అంశంపై 117 పుస్తకాలు రచించి సమాజ ఆరోగ్యానికి పాటుపడినందుకు అవార్డు లభించింది.సమాజ ఆరోగ్యానికి నిరంతరం కృషి చేసినందుకు అవార్డు లభించింది. 1971 నుండి నేటి వరకు తెలుగు సాహిత్యంలో నిరంతరం కవిత్వాన్ని రాస్తూ, నాలుగు నూతన సాహిత్య ప్రక్రియ లనురూపొందించి, కడలి కెరటాలు నాటిక ను రచించిన నరసింహమూర్తి గత మూడున్నర దశాబ్దాల నుండి తెలుగు సాహిత్యానికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసి నట్లు పర్యటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ, విజయవాడ ఎమ్మెల్యే బోండా ఉమా, కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ బోడపాటి తేజస్విని నరసింహమూర్తిని అభినందించారు. తన సేవలను గుర్తించి ఉగాది పర్వదినాన అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని కవి నరసింహా మూర్తి చెప్పారు.

## దేవిన సిస్టర్స్ కు ఉగాది పురస్కారం

### - అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు



**అనపర్తి (మనసులో మాట), మార్చి 20:** తూర్పు గోదావరి జిల్లా రంగంపేటకు చెందిన సైకత శిల్పులు దేవిన సిస్టర్స్ సోహిత, ధన్యత లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. సైకత శిల్పాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని, అవగాహనను కల్పిస్తున్నందుకు ఉగాది పురస్కారాలతో సత్కరించారు. విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఉగాది పురస్కారాలను దేవిన సిస్టర్స్ కు అందజేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో సైకత శిల్ప కళ ద్వారా సమాజ చైతన్యానికి కృషి చేస్తున్న వీరిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు భవిష్యత్తులో సమాజ హితానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దేవిన సిస్టర్స్ సోహిత, ధన్యతలకు సూచించారు.

## నేడు రాజమహేంద్రవరం రానున్న మందకృష్ణ మాదిగ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం నగరానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు (శనివారం) రానున్నారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ గెస్ట్ హౌస్ లో నేటి మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ దుళ్లపల్లి సుబ్బారావు సంతాప సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాన్ సూరి మాదిగ తెలిపారు. కావున ఉమ్మడి జిల్లాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ అన్ని అనుబంధం సంఘాల నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది

### - ఉగాది పురస్కార మహోత్సవంలో ఎంపీ పురంధరేశ్వరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 19:** ప్రకృతితో ముడిపడిన పండుగ 'ఉగాది' అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. కాలం ఒక ప్రవాహం లాంటిది.. గడచిన, రాబోయే కాలం ఎలా ఉండబోతుంది అన్నది ఉగాది పంచాంగం అందిస్తుందన్నారు. తెలుగు క్యాలెండర్ మారడమే కాకుండా ప్రకృతి పురి విప్పి నాట్యమాడుతూ, కొత్త చిగురుతో ఆహ్వానం పలికేది ఉగాది అని ఆమె అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం స్థానిక జేకే గార్డెన్స్ లో ఎంపీ పురంధరేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ వాతావరణంలో సందడిగా సాగిన ఈ వేడుకలో కవి పండితులకు, కళాకారులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరం అంటే ఓటమి అనే భావనతో చాలా మంది ఆందోళన చెందుతారని, అయితే దుర్గుణాలకు, దురాచారాలకు పరాభవంగా, మంచికి విజయంగా భావించాలన్నది నిగూఢ అర్థం అని ఆమె విశ్లేషించారు. ఉగాది పచ్చడి అంటే షడ్రుచుల సమ్మేళనమని ఎంపీ పురంధరేశ్వరి తెలిపారు. చేదు స్వీకరిస్తేనే, వెంటనే తీపి వస్తుందని గుర్తించాలని అన్నారు. పంచాంగం మన జీవన శైలిలో అంతర్భాగమని, రాశుల గమనంతో పాటు మన గమనం ఎలా ఉండబోతోంది అన్నది పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకుని తద్వారా న డు చు కో వ డా ని కి వీలవుతుందని ఎంపీ పురంధరేశ్వరి అన్నారు. తొలుత విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శిష్యబృందం నృత్య ప్రదర్శనతో అలరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పుల్లెల సత్యనారాయణ పంచాంగ పఠనం చేశారు. ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకట్రాజు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బత్తుల వెంకట లక్ష్మి, ఓలేటి సత్యనారాయణ తదితరుల చేతుల మీదుగా మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, తెలుగు వెలుగు అరిపిరాల నారాయణరావు, మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ , సీహెచ్ కూర్మయ్య, తలారి వాసు, జిత్ మోహన్ మిత్ర, గూటం స్వామి, చాగంటి మాలతి, శ్రీపాద సీతామహాలక్ష్మీ, గొడవర్తి రమాదేవి, సీనియర్ జర్నలిస్ట్ సత్య తదితరులను సత్కరించారు. అనంతరం ఎంపీ పురంధరేశ్వరిని మహిళా బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొమ్ముల దత్తు, యర్రా వేణుగోపాలరాయుడు, ప్పొడి కొండల మాణిక్యాల రావు, నీరుకొండ వీరన్న చౌదరి, అడబాల రామకృష్ణ, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, నర్శిపల్లి హారిక, వాద్రేవు అలివేలు, లక్ష్మీనారాయణ జవ్వార్ మద్దిపాటి రజని, వీరా వీరాంజనేయులు, యానాపు ఏసు, కాలెపు సత్య సాయిరాం, తగరం సురేష్, పడాల నాగరాజు, శ్రీవిద్య, పన్నాల లక్ష్మీ సంతోషి, కొత్తపల్లి గీత, శెట్టిపల్లి శివనాగరాజు, మరుకుర్తి నరేష్ యాదవ్, రవిశంకర్, కొల్లాపు శీను, రాము, అధికారుల లక్ష్మి, మీనాక్షి రెడ్డి, రామారావు, అడపా వరప్రసాద్, కందుకూరి రమేష్, డాక్టర్ ఉమా, ఈశ్వర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు, కూటమి నాయకులు, పార్లమెంట్ పరిధిలో ఉన్న పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**అనపర్తి (మనసులో మాట) మార్చి 20:** గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మ జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం, అనపర్తి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గ్రామీణ సంప్రదాయాల మధ్య జరిగిన ఈ వేడుకలో పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తాడి సూరారెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీరాఘవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి సర్రెడ్డి, అనపర్తి మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ కార్యదర్శి కర్రి విజయ భాస్కర్ రెడ్డి, కొప్పవరం పార్టీ అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి, పోతంశెట్టి రాజశేఖర్ రెడ్డి, కర్రి వెంకట రెడ్డి, పి.వీర వెంకట సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద పులి వల్ల నష్ట పోయిన రైతులకు అటవీ శాఖ ద్వారా నష్ట పరిహారం పంపిణి...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** కాకినాడ జిల్లా, పోలవరం జిల్లా, తూర్పుగోదావరి జిల్లా లలో గత 15 నుంచి 25 రోజులుగా పెద్ద పులి సంచారంతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న తరుణంలో దానివల్ల నష్టపోయిన రైతులకు అటవీ శాఖ అధికారులు నష్టపరిహారాన్ని శుక్రవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా అందించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం రేంజ్ పరిధిలో సంచరించిన రాయల్ బెంగాల్ టైగర్ ప్రస్తుతము రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోనికి వెళ్ళయింది. మార్చి 12 వ తేది న తాడువాయి గ్రామములో నెక్కంటి శ్రీనివాసరావు కి చెందిన గేదె దూడ పై పులి దాడిలో చేసిన సంఘటన లో చనిపోయినది. దానికి సంబందించి వారికి 16000 రూపాయలునష్టపరిహారాన్ని 13 వ తేదిన అచ్చింపేట గ్రామములో బొట్ట చిన్న సత్యనారాయణ కి చెందిన ఆవు దూడ పులి దాడిలో చనిపోయినది. వారికి 25000 రూపాయలు నష్ట పరిహారం, మార్చి 15 వ తేది న మండపం గ్రామములో పోలెం తమ్మయ్య కి చెందిన గేదె దూడ పులి దాడిలో చనిపోయినది. వారికి 25000 రూపాయలు నష్ట పరిహారం చొప్పున అటవీ శాఖ నష్ట పరిహారం మంజూరు చేసింది. పెద్ద పులి దాడిలో చనిపోయిన పశువులకు నష్ట పరిహారము 20 వ తేది శుక్రవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా చనిపోయిన పశువుల యజమానులకు నష్టపరిహారము డి.డి రూపంలో అందజేయడమైనదని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## దాసరి రామచంద్రరావు దాతృత్వం..

### - కడియంలో భక్తులకు చల్లని నీటి సదుపాయం..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** రాజమహేంద్రవరం రూరల్ కడియం దేవి చౌక్ సెంటర్లో గల శ్రీ విఘ్నేశ్వర తాపీ పనివార్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దేవీ అమ్మవారి ఆలయంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం స్థానిక దాత దాసరి రామచంద్రరావు, శ్యామల దంపతులు సమకూర్చిన కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను దేవాలయానికి కానుకగా సమర్పించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం మండల పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఫ్రిజ్‌ను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు, ప్రయాణీకులకు, బాటసారులకు శుద్ధమైన చల్లని తాగునీరు అందించేందుకు ఈ ఫ్రిజ్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి నాని, మాజీ ఉప సర్పంచ్ తోరాటి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ
దాత దాసరి రామచంద్రరావు సేవా దృక్పథాన్ని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.
ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రిజ్‌ను అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం దాత దాసరి రామచంద్రరావు, శ్యామల దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కడియం సీఐ ఏ వెంకటేశ్వరరావు, దాసరి చిన్న, విఘ్నేశ్వరా తాపీవార్ల సంఘ సభ్యులు మర్రి సూర్యచంద్రరావు, గుద్దాల చంద్రరావు, కోల సురేష్, మర్రి శంకర్, దొమ్మేటి శ్రీను, టీ శ్రీను, చల్ల అంజి, బొల్లం సాయి, సురవరపు రాము, దోడ బుజ్జి, చిలుకూరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐరన్, హార్డ్ వేర్ మర్చంట్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** బాటసారుల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాలని 'ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్' అధ్యక్షుడు తవ్వా రాజా అన్నారు. ది రాజమండ్రి ఐరన్, హార్డ్ వెర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లోని చక్కా హార్డ్ వేర్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తవ్వా రాజా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొల్లేపర విశ్వేశ్వరరావు, సంఘ పూర్వ అధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ, బత్తుల శ్రీరాములు, సభ్యులు మట్టే కాళీ కృష్ణ, చక్క రాజా, నాళం కళ్యాణ్, యలమర్తి బాబు, పీ సుబ్రహ్మణ్యం, రమణ, మాటూరి రమేష్, మురళి, నాగు, అప్పన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## వేల్పూరు గ్రామంలో గడప గడపకు సీపీఐ

### పేదల సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

**తణుకు (మనసులో మాట)మార్చి 20..** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు.శుక్రవారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో గడప గడపకు సీపీఐ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలకు ఇళ్ళ స్థలాలు త్వరగా ఇవ్వాలని కోరుతూ ఈనెల 24 న తహసీల్దార్ కార్యాలయాల వద్ద సీపీఐ రాష్ట్ర వ్యాపిత ధర్నాలకు పిలుపునిచ్చిందన్నారు.ఇళ్ళు లేని పేదలు ఈధర్నాల్లో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భీమారావు కోరారు.ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు 50 ఏళ్ళు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు పెన్షన్స్, ఉద్యోగం లేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటి తదితర హామీలను అమలు చేయాలని కోరారు.సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి,సీపీఐ నాయకులు చుండ్రు వెంకట్రావు,ఎన్.రామశ్రీను, జక్కంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో సంగీత విభావరి..



**పిఠాపురం ( మనసులో మాట ) మార్చి 20:** స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో 'పీఠికాపుర స్వరాభిషేకం' ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. గ్రంథాలయ అధ్యక్షులు బాదం ఉదయ సూర్యప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పిఠాపురానికి చెందిన 9 మంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా పాత, కొత్త సినీ గీతాలను ఆలపిస్తూ గాయకులు ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ గాయకులు అల్లవరపు నగేష్, వరదా సత్తిబాబు, బాదంపూడి వెంకన్నబాబు, పులి గంగా పావని, ఆకుల హంసమణి, రేగిళ్ళ హరిప్రియ, గాంగేయుల వాగ్దేవి, ముమ్మిడి రమ్యశ్రీ, సురాడ సిరిలను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, కాగిత నాగేశ్వరరావు, కె.వి.ఎస్.ఎస్. ప్రసాద్ ప్రేక్షకులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ సేవాసమితి ఉగాది పచ్చడి పంపిణీ



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 20..** ఏలేశ్వరం పట్టణంలో బాలాజీ చౌక్ సెంటర్లో డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు.ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ముందుగా అందరికీ పరాభావ నామ సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.గత రెండు సంవత్సరాల నుంచి ఉగాది పచ్చడిని పుర ప్రజలకు పంపిణీ చేయడం జరుగు తుందని,పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయబాబు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్,మెల్లిపాక నాగేంద్ర,సిరి ఫుడ్ కృష్ణ,కుర్ర గోవిందు,పబ్లిక్ స్కూల్ మాస్టర్ సత్యనారాయణ,నడికట్ల వెంకన్న,తిరగటి సత్యనారాయణ,పంపన సూరిబాబు,స్కూల్ చైర్మన్ శ్రీను,డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి కి 108 గ్రాముల స్వర్ణ శఠగోపం బహుకరణ



**కొత్తపేట మనసులో మాట మార్చి 20..** ఏడువారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నకి చెందిన వుద్దరాజు సత్యవతమ్మ పేరున కుమారులు రాఘవ రాజు సూర్యనారాయణ రాజు, లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు 108 గ్రాములు స్వర్ణ శఠగోపం (రూ, 17 లక్షలు విలువ) అందజేశారు. దాతలకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయ విశిష్టత తెలిపి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్రపటాన్ని,అందజేశారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కుమార్తె డాక్టర్ సనాతని వివాహ ఆహ్వాన పెండ్లి పత్రికను ఎంపీ పురందేశ్వరికి ఎస్పి నరసింహ కిషోర్ కు

# అందజేత

ద



**అనపర్తి (మనసులో మాట) మార్చి 20:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె, డాక్టర్ నల్లమిల్లి సనాతని, పాణ్యం శాసనసభ్యురాలు,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు, జనార్దన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని రాజమహేం ద్రవరంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని, తూర్పుగోదావరి జిల్లా ఎస్పి డి.నరసింహకిషోర్ ఐపీఎస్ ని కోరుతూ శుభలేఖను అందజేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.

## కాలువ నీటిని మే15 నాటికి

# విడుదల చేయాలి

- రుద్రరాజు



**రాజోలు మార్చి 20 మనసులోమాట:** రైతులకు సార్వ వరినాట్లు వేసుకునేందుకు మే15 నాటికి కాలువలుకు నీరు విడుదల చేసేవిధంగా ఇరిగేషన్ అధికారులను చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడు రుద్రరాజు గోపాలకృష్ణరాజు ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలంలోని లక్కవరం గ్రామంలో శుక్రవారంఆయన మాట్లాడుతూ కాలువలపై బ్రిడ్జిలు, ఇతర పనులు చేయడానికి వెంటనే టెండర్లు పిలిచి కాలువలకు నీళ్లు ఇచ్చే ముందు అన్ని పనులు పూర్తి చేసి రైతులకు నీరు సక్రమంగా అందించాలని అన్నారు. కాలువలు ఎప్పుడు కట్టినా సార్వాకి నీరు మాత్రం మే15కి కచ్చితంగా విడుదల చేసేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో కాలువలకు నీరు వదిలిన తర్వాత మెయిన్ కాలువలకు అడ్డం వేసి పనులు పూర్తయిన తర్వాత నీరు ఇవ్వడంతో చివరిలో ఉన్న రైతులు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన సమయంలో నీరు అందించకపోవడం వలన దిగుబడులు తక్కువ వస్తున్నాయని, కొంత మంది రైతులు సార్వ వరి నాట్లు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజోలు పరిధిలో సుమారు 8 వేల ఎకరాలు ఆయకట్టుకు నీరు సక్రమంగా అందించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గోపాలకృష్ణ రాజు అన్నారు. మనమదరం రెండు పూటలు అన్నం తింటున్నామంటే రైతు వల్లేనని, రైతే రాజు, రైతు దేశానికి వెన్నెముకన్నారు. మురుకు కాలవ పంట కాలవలలో కూడా గుర్రపు డెక్క బాగా పెరిగిపోవడంతో నీరు సరిగా అంధక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు అన్ని రకాల ఎరువులపై సబ్సిడీ ఇచ్చి, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున గోపాలకృష్ణ రాజు డిమాండ్ చేశారు.

# శ్రీపాదుని ముందు ఎవరైతే ఏంటటా?!

## - మాజీ ఎమ్మెల్యే పేరుతో..నిబంధనలు అతిక్రమణ - ఇబ్బంది పడ్డ భక్తులు, పూజారులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** "స్వామి వారి పాదాల వద్ద ఈ శుభ లేఖ పెట్టి ఇవ్వండి".. సహజంగా శ్రీపాద శ్రీవల్లభుని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్వాహకులు, అర్చకులను కోరుతుంటారు. తప్పేమీ లేదు. శుభ కార్యం అంగరంగ వైభవంగా జరగాలని వేద మంత్రాల సాక్షిగా ఆలయ అర్చకులు ఆ 'శ్రీపాదుల' వారిని కోరి..అక్షింతలతో శుభలేఖ ఇస్తుంటారు. ఇక్కడే కాదు..ఎక్కడైనా వారి వారి ఇష్ట దైవాల వద్ద పెట్టి పూజల అనంతరం తీసుకుంటూ ఉంటారు. ఇందులో ఏ ఇబ్బంది, సమస్యా లేదు.
కాకపోతే.. పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ దేవస్థానంలో శుక్రవారం జరిగిన సంఘటన అటు దేవస్థానం అధికారులకు, ఇటు ఆలయ అర్చకులకు పెద్ద తలనొప్పి అయింది. మొదట శుభ లేఖ తెచ్చి స్వామి పాదాల వద్ద ఉంచి ఇమ్మన్నాడు. అలాగే చేసి శుభలేఖ తిరిగి ఇచ్చేశారు. మళ్ళా ఆ వ్యక్తి వచ్చాడు. మళ్ళా అదే శుభలేఖ ఇచ్చాడు. అదేంటి..ఇందాకా తెచ్చారు కదా..మళ్ళా ఇప్పుడు ఇలా ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. నేను మాజీ ఎమ్మెల్యే తాలూకా. వీడియో తీసుకోవాలి. సార్ తీయించుకు రమ్మన్నారు అన్నాడు ఆ వ్యక్తి. అలా గర్భ గుడిలో వీడియోలు తీయటానికి వీల్లేదని ఎంత చెప్పినా..ససేమిరా.. అని బలవంతం చేశాడు. కుదరదని దేవస్థానం నిర్వాహకులు, తప్పదని మాజీ ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకుంటున్న వ్యక్తి. ఈ సంఘటన చూసి భక్తులు విస్మయం వ్యక్తం చేశారు. ఆగమ శాస్త్ర ప్రకారం గర్భగుడిలో మూల విరాట్ ను ఎవరు పడితే వారు.. ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు తీయకూడదని ఆలయ నిర్వాహకులు, భక్తులు వాదన. దేవుడి ముందు ఎవరైనా ఒకటే. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల పేరుతో ఇటువంటి హడావిడి చేసే వ్యక్తులు పిఠాపురంలో ఎక్కువే. నాయకులు ఇటువంటి వారిని గుర్తించి కంట్రోల్ చేయకపోతే.. మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది.

## రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి

# సెక్యూరిటీ గార్డ్ కు రక్షణ కల్పించండి

## - ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు
## - తెల్లవారు జామున సెక్యూరిటీ గార్డ్ చేయి నరికేసిన పేషెంట్ తాలూకా



**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 19:** రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు రక్షణ కల్పించాలని ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక సెక్యూరిటీ గార్డ్స్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఒక పేషెంట్ తాలూకా దేశబత్తుల చిన్నారావు గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న (సెక్యూరిటీ గార్డ్) కండలి సూర్య ప్రకాష్ రావు ను కత్తి తెచ్చి నరకడానికి ప్రయత్నించగా అతను చెయ్యి అడ్డు పెట్టడంతో అతను చెయ్యి విరిగిందని, ఆస్పత్రిలో సర్జరీ చేశారని మధు తెలిపారు. ప్రస్తుతం నిందితులను పోలీసుల అరెస్టు చేశారని, అతడిని కఠినంగా శిక్షించాలని మధు డిమాండు చేశారు. అంతే కాకుండా ఆసుపత్రిలో నాలుగు వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మధు కోరారు.
ఓపీ దగ్గర ట్రీట్‌మెంట్ కోసం వచ్చిన వాళ్ళు సెక్యూరిటీ గార్డ్స్ వెయిటింగ్ చేయాలని కోరుతుంటే బూతులు తిడుతున్నారని.. మేము ఆ ఎంఎల్ఏ ఈ ఎంఎల్ఏ తాలూకా అంటూ రెచ్చిపోతున్నారన్నారు. మేము తలుచుకుంటే మీ ఉద్యోగాలు ఊడిపోతాయంటూ ప్రతి రోజు సెక్యూరిటీ గార్డ్స్ పై బయట వ్యక్తులు బెదిరింపులు ఎక్కువైపోతున్నాయని, ఆడవాళ్లు ఉన్నారని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని మధు తెలిపారు. దీనిపై ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంటు తక్షణమే జోక్యం చేసుకుని.. ఫిర్యాదు చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, శిక్షించాలని మధు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ప్రసాద్, నాగ నరసింహారావు, కుమార్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి కృషి

## - బాధ్యతలు చేపట్టిన మండపేట మునిసిపల్ ప్రత్యేక అధికారి
## - రాజమహేంద్రవరం మునిసిపల్ ఆర్ డి నాగ నరసింహరావు....



**మండపేట (మనసులో మాట ) మార్చి 20..** మండపేట పురపాలక సంఘం ప్రత్యేక అధికారి రాజమహేంద్రవరం రీజినల్ డైరెక్టర్(ఆర్డీ) మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సి హెచ్ నాగ నరసింహారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు చైర్ పర్సన్ ఛాంబర్ గా ఉన్న ఛాంబర్ ను ప్రత్యేక అధికారి ఛాంబర్ గా మార్చారు. ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఆయన్ని కమీషనర్ టీవీ రంగారావు, డి ఇ శ్రీనివాస్ , ఆర్ ఓ మాచిరాజు రవి, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు టౌన్ ప్లానింగ్ అధికారి రమ్యశ్రీ, ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు, మెప్మా సి ఎం ఎం పి సుజాత, స్వర్ణ వార్డు మేనేజర్ దంటు శ్రీనివాస్, మేనేజర్ శ్రీనివాస్ లు స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛలు అందజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఆర్డీ, మండపేట ప్రత్యేక అధికారి నాగ నరసింహారావు మాట్లాడుతూ మండపేట పురపాలక సంఘం పై పూర్తి అవగాహన ఉందన్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ పై దృష్టి సారించినట్లు చెప్పారు. పుర ప్రగతి కి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు నేరుగా తనని కలిసి చెప్పొచ్చన్నారు. తరచూ మండపేట వచ్చి పాలన పై దృష్టి పెడతానని చెప్పారు.

# పుణ్య ఫలాల మాసం రంజాన్

## ఆధ్యాత్మిక జీవన విధానం - క్రమశిక్షణ సహనం, పరోపకారం ఇస్లాం బోధనసారం
## రంజాన్ నెల ఐదవ శుక్రవారం ప్రార్ధనలు - ముగిసిన ఉపవాస దీక్షలు - రేపు ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగ



**మండపేట (మనసులో మాట ) మార్చి 20..** పుణ్య ఫలాల మాసం రంజాన్ మాసమని మండపేట హానఫీ అహలే సున్నత్ వల్ జామియా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ అన్నారు.మండపేట జామియా మస్జిద్ లో రంజాన్ మాసం చివరి శుక్రవారం, వీడ్కోలు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ ఆధ్యాత్మిక జీవన విధానం లో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు వలన క్రమశిక్షణ అలవాటు అవుతుందని పేర్కొన్నారు. సహనం గా వుండటం నేర్పుతుందన్నారు. దీక్ష వలన శరీరక, మానసిక ప్రయోజనం అంతర్లీనంగా దాగివుందని చెప్పారు. పరోపకారం ను ఇస్లాం అనునిత్యం బోధిస్తుందని తెలిపారు. మండపేట లోని సైదిలి పేట లోని హజరత్ హంజా మస్జిద్ గాంధీనగర్ లోని అల్ అమీనా మస్జిద్ విజయ లక్ష్మీ నగర్ లోని అక్సా మస్జిద్ లలో శుక్రవారం ప్రార్ధనలు నిర్వహించారు. అన్ని మసీదుల్లో ముస్లిం లు పోటెత్తారు. రంజాన్ నెలలో ఐదవ శుక్రవారం కావడం తో ఇతర రాష్ట్రాల్లో నుండి ఇక్కడి వచ్చి జీవనం సాగించే బెంగాల్, బీహార్, ఛత్తీస్ ఘడ్ యు పి లకు చెందిన ముస్లిం లు ఈ ప్రార్ధనలకు హాజరయ్యారు. రంజాన్ మాసంలో ముప్పై రోజులు పూర్తి అయ్యాయి. పవిత్ర ఉపవాస దీక్షలు సాయంత్రం ఇఫ్తార్ తో ముగిసాయి. ఈ సందర్భంగా మండపేట జామియా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ మాట్లాడుతూ మండపేట కలువపువ్వు సెంటర్ లోని ప్రసిద్ధి చెందిన హానఫీ అహలే సున్నత్ వల్ జామియా మస్జిద్ షాపింగ్ కాంప్లెక్స్ పై ఈదుల్ ఫితర్ ప్రార్ధనలు నిర్వహిస్తామని చెప్పారు. ఉదయం 10 గంటలకు ఈ రంజాన్ పండుగ ప్రార్ధనలు ఆరంభం అవుతాయని చెప్పారు. ఉదయం 9 గంటలకే చేరుకోవాలని సమయ పాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఆ అల్లాహ్ దయ వలన ఈ మాసంలో శాంతి సామరస్యం తో దీక్షలు పూర్తి చేసినట్లు చెప్పరు. మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా రసులుల్లాహ్ సల్లెలహు వ అలైహి వ సల్లెం వారి బోధనలు వివరించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ముస్లిం లు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం అమలు తీరును పరిశీలించిన సీఎంఓ



**ముమ్మిడివరం ( మనసులో మాట) మార్చి 20..** డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు తీరును సమగ్ర శిక్ష సీఎంఓ బొరుసు సుబ్రహ్మణ్యం పరిశీలించారు. శుక్రవారం ముమ్మిడివరం మండలం అయినాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మిడ్ డే మీల్ రుచి చూసి పూర్తి సంతృప్తి వ్యక్త పరిచారు.పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు పప్పు ఆకుకూర, (తోటకూర) వేయించిన గుడ్డు, చిక్కీ అందించారు. నాణ్యత తో కూడిన రుచికరమైన భోజనము అందించడం జరిగింది. రికార్డులు, మిడ్ డే మీల్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తున్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.రామలక్ష్మి, సిఆర్ఎంటి ఎం.సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది, నిర్వాహకులను ఆయన అభినందించారు.



# ఏపీలో వచ్చే 3 రోజులు పిడుగులతో వర్షాలు.!

**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** ఏపీలో రానున్న మూడు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ శుక్రవారం హెచ్చరించింది. ఈ విపత్తు నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండకూడదని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఏపీ లేటెస్ట్ వెదర్ రిపోర్ట్ ఇప్పుడు తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్ తీరం, పరిసర ప్రాంతాలపై సముద్ర మట్టానికి సగటున 3.1కిమీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఒకప్రకటన లో తెలిపారు. తమిళనాడు మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వెల్లడించారు.

రైతాంగం అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మినుము, మిరప, పసుపు ఆరబెట్టిన ఇతర పంటలు తడవకుండా జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉరుములతో కూడిన వర్షాలు పడే సమయంలో చెట్ల క్రింద, పొలాల్లో ఉండరాదన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు ఎలక్ట్రానిక్ వస్తువులను వాడటం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు ఏపిఎస్డిఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.శుక్రవారం (20 వ తేది న )రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

శనివారం (మార్చి 21వ తేదిన) శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

ఆదివారం (మార్చి 22 వ తేది ) శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో చెట్ల కింద ఎవ్వరూ ఉండరాదు.

# అంగరలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగింపు



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 20..** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్. పి. వి వ్యాక్సిన్ ను అంగర పిహెచ్సి పరిధిలో 14 ఏళ్ల వయసు ఉన్న 105 మంది బాలికలను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల అనుమతితో వ్యాక్సినేషన్ వేస్తున్నట్టు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పి ఎన్ ఎస్ డి రత్నకుమారి తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ ను మూడు నెలలపాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వేయడం జరుగుతుందని అర్హత కలిగినటువంటి బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించడం ద్వారా వారిలో వచ్చేటటువంటి గర్భాశయ క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చు అని, ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ఏ విధమైన దుష్పరిణామాలు ఉండవని, ఇది పూర్తిగా ఉచితంగా వేయబడుతుందని వైద్యాధికారిని తెలిపారు.

ఈ కార్యక్రమం లో అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎంపీహెచ్ఈఓ జె.మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, హెల్త్ సూపర్వైజర్ ఎం నాని బాబు, స్టాఫ్ నర్సు జె. బంగారు పాప, ఎం ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



ముమ్మిడివరం (మనసులో మాట)మార్చి 20.ది ముమ్మిడివరం ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం చెయ్యేరు గున్నేపల్లిలోని శ్రీ సత్తెమ్మ తల్లి గుడి వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గెడ్డం సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి,నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అసోసియేషన్ పనిచేస్తుందని, నూతన బాడీ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ వృత్తి గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గీతా రమణ,ధనరాజు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. నూతన బాడీలో గౌరవ అధ్యక్షులుగా వల్లభరెడ్డి పాపారావు, అధ్యక్షులుగా కముజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దిల్వర్ హుస్సేన్, కార్యదర్శిగా వడ్డి వీరేంద్ర, సహాయ కార్యదర్శిగా పంతగడ వంశీ, ట్రెజరర్‌గా కాంద్రేగుల త్రిమూర్తులు, సలహాదారులుగా గాలి దేవర సత్యనారాయణ, జిల్లా మెంబర్‌గా గుత్తుల నాగు బాధ్యతలు స్వీకరించారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి నూతన అధ్యక్షులు కముజు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా స్థాయి నాయకులు ముమ్మిడివరం మండల ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### యువతకు ఉగాది కానుకగా

# జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిన కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే వేగుళ్ళ**

**మండపేట (మనసులో మాట ) మార్చి 20..** రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు నూతన సంవత్సర కానుక గా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం పై రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని పేర్కొన్నారు .అది నిరుద్యోగులకు ఇచ్చే ఒక భరోసా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో యువత భవిష్యత్ ను సర్వ నాశనం చేశారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేయటంతో ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు విధ్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిస్తే జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్ ను ప్రశ్నార్ధకం చేశారని ఎమ్మెల్యే అన్నారు.

# అడ్డతీగల మండలం వీరభద్రపురం రిజర్వ్ ఫారెస్ట్ లో గల సరంపేట అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం



రంపచోడవరం మనసులో మాట మార్చి 19 గత కొద్ది రోజులుగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శరభవరం శంఖవరం తదితర రిజర్వ్ ఫారెస్ట్ లో సంచరించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్దపులి అది ఎక్కడినుండి అక్కడికి వెళ్లిందో తిరిగి మరల పోలవరం జిల్లాకే చేరుకోవడంతో ఈ ప్రాంత గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా సబ్ ప్లాన్ ఏరియా శంఖవరం అటవీ ప్రాంతాల నుండి బోర్నాగూడెం జడ్డంగి కోనలోవ వీరభద్రపురం రిజర్వ్ ఫారెస్ట్ లగుండా పోలవరం జిల్లాలోకి ప్రవేశించి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపులి సంచారం గత 20 రోజులుగా పోలవరం కాకినాడ జిల్లాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండగా అటవీ శాఖ అధికారులు మాత్రం తమ శాయి శక్తులుగా కృషి చేస్తున్నప్పటికీ అటవీశాఖ అధికారుల అంచనాలకు అది అందకపోవడంతో ఈ ప్రాంత గిరిజనులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సరంపేట 59 కొత్తూరుపాడు గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో అడవిలోకి వెళ్ళొద్దని పశు వులను ఎవరు కూడా విడిచి పెట్టొద్దని పరిసర ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

**ప్రజలను అప్రమత్తం చేస్తున్న జనసేన వీర మహిళ సీతామాలక్ష్మి**

జనసేన పార్టీ వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు పశువులను ఆవులను విచ్చలవిడిగా బయటకు వదలరాదని ప్రజల అప్రమత్తం గా ఉండాలని ఎవరు బయపడవలసిన అవసరం లేదని జనసేన నాయకురాలు పాతర సీతమహాలక్ష్మి సూచించారు.

# అనకాపల్లిలో భారీ స్టీల్ ప్లాంట్‌కు భూమి పూజ..!

**- మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం - ప్రజలు భారీగా తరలిరావాలి**

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తిల విజ్ఞప్తి.**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** అనకాపల్లి జిల్లాలో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఈ నెల 23న జరగనున్న భూమి పూజ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు కార్యకర్తలతో కలిసి కరప, కాకినాడ రూరల్ మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేసి కార్యక్రమ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి భారీ సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా రూ. 1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును స్థాపించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. తొలి దశలో రూ. 80 వేల కోట్ల పెట్టుబడితో ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 55 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, అనుబంధ పరిశ్రమలు పెరిగి యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఇంత భారీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన కృషి అభినందనీయమని అన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ 2,200 ఎకరాల్లో ఏర్పడి, ప్రారంభ దశలో 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేసి, భవిష్యత్‌లో 17.8 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోనుందని తెలిపారు. అదనంగా ఉత్తరాంధ్రలో గ్రీన్ హైడ్రోజన్, క్లీన్ టెక్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. మార్చి 23 వ తేదిన సాయంత్రం 4 గంటలకు నక్కపల్లి మండలం బంగారయ్యపేట లో జరిగే భూమి పూజ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి దారితీసే చారిత్రాత్మక ఘట్టమనివారు పేర్కొన్నారు.

### యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లకు

# పదవి విరమణ సందర్భంగా చిరు సత్కారం



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 20..** ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లుగా గత ఐదు సంవత్సరములుగా పనిచేసే ఈ నెల 17వ తేదీన పదవీకాలం ముగిసిన సందర్భంగా ఏలేశ్వరం పట్టణంలో ఉన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి పదవి విరమణ చేసిన కౌన్సిలర్లకు ఏలేశ్వరం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగల సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు వాకాడ కనకరాజు కోరాడ సత్తిబాబు రేఖ వైభోగం దుర్గాప్రసాద్ శివకోళ్ల మణికంఠ పట్నాల దుర్గా దేవర పోతురాజు వాకాడ వీరబాబు కోరాడ శివ ల సారధ్యములో ఘనంగా పూలమాలలు వేసి దుస్సాల వల్ల కప్పి సత్కారం చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పాలకవర్గమైన చైర్మన్ అలమండ సత్యవతి గా కౌన్సిలర్లు బోదిరెడ్డి గోపాలకృష్ణ, మూదీ నారాయణస్వామి, బదిరెడ్డి గోవింద్ బాబు, పైలా సుభాష్ చంద్రబోస్, ఆలమండ చలమయ్య,రాయుడు చిన్న, ధలే కిషోర్, పెండ్రా శ్రీను, కొనాల వెంకట రమణ, పైలా దీప్తి, దేగల శేషరత్నం, కోరాడ రామ లక్ష్మి దేవి, రొట్ట చిట్టీ గౌరీ, సామంతుల హైమావతి,సుంకర హైమావతి, శిడగం త్రివేణి, బదిరెడ్డి వెంకట రమణమ్మ, ఎండగొండి నాగబాబు, పాండ్రంకి దుర్గా భవాని, మశిరపు బుజ్జి,కోప్షన్ మెంబర్స్ వాగు బలరామ్,దిలాబార్ హుసేన్, దాకమర్రి వెంకట రమణ కుమారి లకు ఈ సందర్భంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఏలేశ్వరం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగుల సుబ్బారావు తో పాటు వాకాడ కనకరాజు, అప్పారావు, కోరాడ శివ, రేఖ గంగాధర్ సుంకర రాజు, మొవ్వల గంగరాజు, కాటమస్వామి, పడిపోయిన సోమరాజు షేక్ సత్తార్ బాబు వాగ్గాద రాజు కూర కుల చంటి కేసనకుర్తి వీరబాబు, పెనుగొండ శ్రీను సేనాపతి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం తక్షణమే సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు, సెలవులు, సమస్యలపై చర్చలు జరపాలి...

**- జిజిహెచ్ మెయిన్ గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా...**

**- జిజిహెచ్ సూపరింటెండెంట్ వారు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి.**

**- మార్చి 25 నుండి నిరవధిక నిరాహారదీక్షలు...**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** కాకినాడ ప్రభుత్వం సామాన్య ఆసుపత్రి, రంగరాయ మెడికల్ కళాశాలలో సేవలందిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు, సెలవులు, ఇతర సమస్యలపై కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం తక్షణమే చర్చలు జరపాలని సిఐటియు డిమాండ్ చేసింది.

శుక్రవారం మధ్యాహ్నం జిజిహెచ్ మెయిన్ గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ 2025 జూన్ 1 నుండి జి.జి.హెచ్. ఆర్.ఎం.సి. లలో సెక్యూరిటీ నిర్వహణ కాంట్రాక్టు పొందారని తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తూ సెక్యూరిటీ గార్డ్స్ కి నెలకు 13,960 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు రద్దుచేసి కార్మికుల జీతాల్లో కోత విధిస్తున్నారు. సిఐటియు లో చేరిన సెక్యూరిటీ గార్డ్స్ ను విధులకు దూరం చేస్తున్నారని విమర్శించారు.

ఈ విషయమై ఇప్పటికే జిజిహెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ లకు రాతపూర్వకంగా తెలిపామన్నారు. వారు జోక్యం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో మార్చి 25 నుండి జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద నిరవధిక నిరాహారదీక్షలు చేపడతామని వీరబాబు తెలిపారు. ఈ ఆందోళనకు సిఐటియు అనుబంధ సంఘాలతో పాటు జిజిహెచ్ లో గల ఉద్యోగ, కార్మిక సంఘాల మద్దతు తీసుకుంటామని, జరగబోయే పరిణామాలకు సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ ధర్నా లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, నక్కిళ్ళ శ్రీనివాస్, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్. ధర్మ, కె. భాగ్యలక్ష్మి, యూనియన్ సభ్యులు, మీసాల ఆదినారాయణ, ఎస్. సోమరాజు, ఎ. శ్రీనివాస్, వి. బాలరాజు, దేవి, తదితరులు పాల్గొన్నారు. జిజిహెచ్ శానిటేషన్ యూనియన్ సభ్యురాలు ఆర్. తలుపులమ్మ, ఆటో యూనియన్ నాయకులు కె. జాన్ లు ధర్నాకు మద్దతు తెలిపారు.

### జాబ్ క్యాలెండర్‌తో యువతకు అండగా

# కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే ఆనంద రావు**



**అమలాపురం (మనసులోమాట) మార్చి 20:** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. శుక్రవారం అమలాపురం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ముఖ్యాంశాలు

ఉగాది సందర్భంగా ప్రభుత్వం 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ క్యాలెండర్‌లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేశారని ఆయన తెలిపారు. జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలు, యూనివర్సిటీల్లో 1,500 అధ్యాపక పోస్టుల భర్తీ చేయనున్నారని అలాగే గ్రూప్-1, గ్రూప్-2 విభాగాల్లో సుమారు 600 పోస్టులు భర్తీ చేయనున్నారని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులతోపాటు గత 20 నెలల్లోనే 6,28,347 ప్రైవేటు ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని, రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించేలా కంపెనీలతో ఒప్పందాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసుకున్నారని ఎమ్మెల్యే వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల కల కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులను వంచించారు. కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేశారని అయితాబత్తుల ఆనందరావు మండిపడ్డారు వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదికలను గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నిరుద్యోగుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మట్లరమణబాబు, నల్లా స్వామి ఇతర నేతలు పాల్గొన్నారు.



# వారసుడొచ్చాడు

**- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తనయుడు వేగుళ్ళ అజయ్ బాబు పుట్టిన రోజు వేడుకలు**

**- పోటెత్తిన కూటమి కార్యకర్తలు**

మండపేట (మనసులో మాట) మార్చి 20

రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తనయుడు వేగుళ్ళ అజయ్ బాబు పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండపేట ఏడిద రోడ్ లోని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు కళ్యాణి రైస్ మిల్లు లో అజయ్ కార్యాలయం లో ఈ వేడుకల సందడి చేశారు. ముఖ్యంగా టీడీపీ,జన సేన బిజెపి నాయకులు కార్యకర్తలు అక్కడికి చేరుకొని అజయ్ కు శుభాకాంక్షలు తెలిపారు. మండపేట రాజకీయాల్లో వేగుళ్ళ జోగేశ్వరరావు కు వారసుడు గా అజయ్ తెర పైకి తీసుకువచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ గత 26 ఏళ్లు గా రాజకీయాల్లో ఉన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం లో తప్ప అజయ్ నేరుగా రాజకీయాల్లో పాల్గొన్న సందర్భం లేదు. ఈ నేపధ్యంలో అజయ్ పుట్టిన రోజు వేడుకలు భారీ గా నిర్వహించడం అందరిని పరిచయం చేసుకోవడం వంటి అంశాలు ఇపుడు చర్చనీయాంశంగా మారాయి. దివంగత సర్దార్ వేగుళ్ళ వీర్రాజు కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కాగా చిన్న కుమారుడు దివంగత వేగుళ్ళ రాంబాబు. ఈయన కుమారుడే అజయ్ బాబు. ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఇద్దరు కుమార్తెలు కావడంతో అజయ్ బాబు ను కుమారుడిగా చూస్తారు. దీంతో వేగుళ్ళ రాజకీయ వారసుడుగా అజయ్ బాబు ఇక చక్రం తిప్పనున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వాడపల్లి ఆలయంలో నూతన ఉచిత క్యూ లైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట మనసులో మాట మార్చి 20..** కొనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యం కల్పించే దిశగా నూతన ఉచిత క్యూ లైన్లను స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా స్వామి దర్శనం చేసుకునేలా ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తలి మండలి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం



**కొత్తపేట మనసులో మాట మార్చి 20..** ఈ నెల 28 నుండి ప్రారంభమయ్యే వార్షిక కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయంలో శుక్రవారం పందిరిరాట ముహూర్త కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు , ఆలయ పాలక మండలి సభ్యులు, శిష్ఠ కుటుంబరావు, ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షులు రాంబద్ర రాజు, అర్చకులు సాయి కృష్ణ, రాము,ఆలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యాదాత తాడి తాతారావు కు ఘన నివాళి



ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 20.విద్యాధాత మహిళా కళాశాలల వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత తాడి తాతారావు కు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం ముమ్మిడివరం లో శ్రీ కృష్ణ దేవరాయ మహిళా జూనియర్ కళాశాల, రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అధ్యాపకులు అయన శిలా విగ్రహానికి పూలమాలలు వేసారు. తాతారావు స్థాపించిన కళాశాల వలన ఎందరో పేద విద్యార్థులు ఉన్నత చదువులుచదివి తమ జీవితాలికి బంగారు బాట ఏర్పాటు చేసుకున్నారని ప్రిన్సిపల్ గంధం శ్రీ రామ మూర్తి అన్నారు. ఆయనను ఆదర్శంగా ప్రతి విద్యార్థి తీసుకోవాలి అని కరస్పాండెంట్ గణేసుల బ్రహ్మానందం అన్నారు. కార్యక్రమం లో జగత సురేష్, జి. సతీష్, తదితరులు పాల్గున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ కు అంతర్జాతీయ పురస్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** వంశీ ఇంటర్నేషనల్, వంగూరి ఫౌండేషన్, అమెరికా శ్రీ కళాసారధి (సింగపూర్) సంయుక్త ఆధ్వర్యంలో 12 దేశాల్లోని వివిధ రంగాల ప్రతిభామూర్తులకు ఉగాది అంతర్జాతీయ పురస్కారాలు -2026 అందిస్తున్నారు. హైదరాబాదులోని శ్రీ త్యాగరాజ గాన సభలో ఈ నెల 22న ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరానికి చెందిన అంతర్జాతీయ నాట్యాచార్యుడు, "నర్తన ఋషి" డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ను అంతర్జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ తో పాటు సినీ నటులు రాజేంద్రప్రసాద్, మంజు భార్గవి, సంగీత, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, సాహితీ వేత్త వనమాలి, సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్, ఓలేటి పార్వతీశం, ఐలమ్మ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ధనుంజయ్, డెట్రాయిట్ తెలుగు సంఘం అధ్యక్షుడు వెంకట్, అమెరికా నుండి జయరాం, సింగపూర్ నుండి శేషు కుమారి, హాంకాంగ్ నుండి జానకి పీసపాటి, నార్వే నుండి వెంకట్ తంగిరాల, ఖత్తర్, సౌదీ అరేబియా, దుబాయ్, ఓమర్, యూఏఈ ఇలా 12 దేశాలకు చెందిన ప్రతిభామూర్తులను ఉగాది పురస్కారాలకు ఎంపిక చేశారు. గతంలో ఎన్నో దేశాల్లో అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ను ఈ ఏడాది తొలి అంతర్జాతీయ పురస్కారంగా ఎంపిక చేయడం పట్ల నగర ప్రముఖులు, దేశ విదేశాల్లోని ఆయన అభిమానులు, శిష్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## భద్రాచలం శ్రీ సీతారామ స్వామి కల్యాణనికి పాదయాత్ర గా వెళ్లే భక్తులకు అలమండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అలమండ చలమయ్య ఘన స్వాగతం.



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 20..** భద్రాచలం శ్రీ సీతా రామస్వామి కల్యాణానికి పాదయాత్ర గా వెళ్లే భక్తులకు ఆలమండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అలమండ చలమయ్య బుధవారం ఏలేశ్వరం బాలాజీ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. అలమండ చలమయ్య రామభక్తులకు ఘన స్వాగతం పలికి వారికీ సీతల పానీయాలు, అల్పాహారం అందజేశారు. అలాగే భద్రాచలం వరకు సాగే వారి పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్విఘ్నంగా జరిగేలా బాలాజీ చౌక్ గుడిలో ఉన్నా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండరపు రాంబాబు రౌతు సుబ్బారావు, బోధ చిరంజీవి, బూర్లు సత్తిబాబు, రౌతు శ్రీను, బుర్లు సూరిబాబు, రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో యుగాది వైభవాన్ని శ్రోతలకు వివరించిన రామకృష్ణ శాస్త్రి



**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో యుగాది వైభవాన్ని శ్రోతలకు రామకృష్ణ శాస్త్రి వివరించారు. ఉగాది సందర్భంగా లోక కళ్యాణార్ధం హిందూ ధర్మ పరిరక్షణార్థం సూర్య పీఠం స్థల దాత అక్షింతల రాజా రాణి స్వగృహంలో వేద పండితులు ఆనిమల్ల రామకృష్ణ శాస్త్రి చే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ శాస్త్రి యుగాది వైభవాన్ని సనాతన ధర్మ గొప్పతనాన్ని శ్రోతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూర్య పీఠం ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబా, పిల్లంగోరు పాపారావు, సుంకర త్రిమూర్తులు, ఆకే మనోజ్, కంచర్ల కిరణ్, కాజా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ హెడ్గేవార్ జయంతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** రాజమహేంద్రవరం రూరల్ పిడింగొయ్యి పంచాయతీ వెంకటగిరి-2 లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తనుబుద్ధి సూర్య భాస్కరరావు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేసి హెడ్గేవార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోము వీర్రాజు మాట్లాడుతూ భారత్ జాతిని ఏకం చేయడం, దేశభక్తి, క్రమ శిక్షణను పెంపొందించడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఏర్పడిందన్నారు. కార్యక్రమానికి హాజరైన ఆర్ఎస్ఎస్ పెద్దలు రిమ్మలపూడి సుబ్బరాజు మాట్లాడుతూ దేశాన్ని శక్తి వంతం చేసేందుకు హెడ్గేవార్ విశేష కృషి చేశారన్నారు. అనంతరం అసిరమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ ఆడపడుచులతో అమ్మ వారికి ఘటాభిషేకం నిర్వహించి అనంతరం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యానాపు ఏసు, కర్రి శ్రీనివాస్, ముద్రగడ సూర్యచంద్ర, పోతురాజు శ్రీనివాసరావు, తాడి కోటేశ్వరరావు, ఒలపల్లి రాము, ఈశ్వరరావు, కుబేరరావు, కాళ్ళ మంగదేవి తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుండీలు పంపిణీ

## వేసవిలో మూగ జీవాలకు దాహార్తిని తీర్చేటందుకు..

## -పంతం సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో..





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** పంతం సత్యనారాయణ చారిటబుల ట్రస్టు ఆధ్వర్యంలో నామన వాసు, లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో ధనరాజు, సూర్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు వాసు, బాబి ప్రతీ ఏటా వేసవిలో మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు వీలుగా స్థానికులకు నీటి కుండీలు పంపిణీ చేస్తున్నారు. అదే తరహాలో ఈ వేసవిలో కూడా మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక లలితానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు నీటి కుండీలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మూగజీవాలు, పర్యావరణ పరిరక్షణ పట్ల స్థానికులకు అవగాహన కల్పించేందుకు ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు , జంతు ప్రేమికులు, స్థానికులతో నిర్వహించిన ర్యాలీని కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొండలరావు మాట్లాడుతూ వేసవి తాపానికి మనషులే అల్లాడిపోతుంటారని, నోరులేని మూగజీవాలను ఎవరు పట్టించుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో వేసవిలో మూగజీవాల కష్టాలను గుర్తించి 2102లోనే నీటి కుండీల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. తొలి విడతలో 300నుంచి 500 వరకు కుండీలను పంపిణీ చేశామన్నారు. నాటి నుంచి ప్రతీ ఏటా నీటి కుండీల పంపిణీని నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ట్రస్టు పంపిణీ చేసిన నీటి కుండీలు బరువు ఎక్కువగా ఉన్నాయన్న ఉద్దేశంతో మూగజీవాల ప్రేమికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నీటి కుండీలను ఈ సారి తేలిగ్గా ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రతీ ఒక్కరూ మూగ జీవాల పట్ల మానవత్వం కనబరిచి, బాధ్యతగా నీటి కుండీల్లో నీళ్లు పోసి, వాటికి అందుబాటులో ఉంచాలన్నారు. కుండీలను ట్రస్టు లక్ష్యం మేరకు సద్వినియోగం చేయాలని కోరారు. సామాజిక బాధ్యత, మానవత్వంతో నీటి కుండీలను ఏర్పాటు చేయాలనునే వారు తమ ట్రస్టును సంప్రదిస్తే ఉచితంగా నీటి కుండీలను అందజేస్తామని కొండలరావు విజ్ఞప్తి చేశారు. మానవులతో పాటు, మూగజీవాలు, చెట్లు, కూడా ప్రకృతిలో భాగమన్నారు. సకల జీవరాశులు సరైన నిష్పత్తిలో ఉంటేనే పర్యావరణ పరిరక్షణ, మానవుడి మనుగడ సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. మనుషులతో పాటు, అన్ని జీవాలకు సృష్టిలో జీవించే హక్కు ఉంటుందన్నారు. జీవ వైవిధ్యం దెబ్బతినడం, అడవులు అంతరించిపోవడం వంటి కారణాల వల్లే ఇటీవల పులులు జనావాసాల్లోకి వస్తున్నాయని, గాడిదల జాతి కూడా అంతరించిపోతోందని గుర్తు చేశారు. ఇటీవల వీధి కుక్కలు పెరిగిపోతున్నాయని, అవి కరుస్తున్నాయన్న ఉద్దేశంతో వాటి పట్ల స్థానికులు కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలను చంపకుండా వాటి పట్ల మానత్వంతో వ్యవహరించాలని కోరారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు నగర పాలక సంస్థ వాటికి నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తోందని, ఇందుకు స్థానికులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీధి కుక్కలను చేరదీసి, ఆహారం అందిస్తే అవి హాని చేయవని స్పష్టం చేశారు. వీధి కుక్కల ప్రేమికులు, స్థానిక బాధితులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా వాటికి సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయించేందుకు కృషిచేయాలని పంతం కొండలరావు పిలుపునిచ్చారు. వీధి కుక్కల నియంత్రణలో ప్రేమికులకు ఎంత బాధ్యత ఉందో బాధితులకు కూడా అంతే బాధ్యత వహించి, వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు ఆర్థికంగా, సామాజికంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. తమ ట్రస్టు సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు, ప్రోగ్రాం ఆఫీసర్లు జివిఎస్ నాగేశ్వరరావు కు, రాజమహేంద్రి కళాశాల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. లలితా నగర్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షుడు నామన వాసు మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు మానవత్వంతో చేపట్టిన నీటి కుండీల పంపిణీ కార్యక్రమానికి స్థానికులు సహకరించి, ట్రస్టు లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ , ట్రస్టు సభ్యుడు అయ్యల గోపీ మాట్లాడుతూ వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన పంతం కొండలరావు, నామన వాసు మానవీయ ప్రయత్నాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదిత్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీవీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొండలరావు సామాజిక సేవలో తమకు మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. సీనియర్ కేబుల్ ఆపరేటర్, లలితా నగర్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంతం కొండలరావు లక్ష దీపోత్సవం, మూగజీవాలను తాగునీటి ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా అటు ఆధ్యాత్మిక, ఇటు సామాజిక సేవల్లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, జనసేన నాయకుడు వైవీడీ ప్రసాద్ మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, స్థానికులు, మూగజీవాలను ప్రేమించండి... మానవత్వాన్ని కాపాడండి తదితర నినాదాలతో చేసిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, స్థానికులు వేసవి తాపానికి గురి కాకుండా ఉండేందుకు సహజ సిద్ధమైన, పుచ్చకాయ, బొప్పాయి ముక్కలు, కర్బూజా ముక్కలు అందించడం విశేషం. ఆద్యంతం ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో వారాది ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి శ్రీనివాస్, టీడీపీ నాయకుడు, ట్రస్టు సభ్యులు పెనుగొండ రామకృష్ణ, బిక్కిన రవి, పంతం శ్రీను, కొమ్మోజు రాధాకృష్ణ, తాళం శ్రీను, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ పడాల శ్రీనివాస్, పడాల వెంకట్, ప్రముఖ కాంట్రాక్టర్ వీరా గోవింద్, 37వ డివిజన్ టీడీపీ ఇన్ చార్జి ఉర్లంకల లోకేష్, జంతు ప్రేమికులు వేగిరరాజు రాంబాబు, చిల్లంగి వెంకటలక్ష్మి, మీనా కుమారి, మహిళా సంఘం నాయకురాలు జంగా రమ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ, బాలాజీ రెడ్డి, 38 ,37, డివిజన్లకు చెందిన మహిళా సంఘం నాయకులు, 39వ డివిజన్ కు చెందిన ట్రస్టు సభ్యులు, లలితానగర్, లింగంపేట ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, కేబుల్ ఆపరేటర్లు, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యాలి

**- ఫీజురీయంబర్స్మెంట్ విద్యార్థులను కట్టమని ఒత్తిడి చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న జీజీయూ, రైట్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థులను ఇబ్బంది పెడుతూ ఒత్తిడికి గురి చేస్తూ ఫీజు రీయంబర్స్మెంట్ కట్టించుకోవటంతో విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై భాస్కర్, ఎన్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయంబర్స్మెంట్ వెయ్యక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఒక పక్క విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఫీజు రీయంబర్స్మెంట్ గురించి విద్యార్థులకు సంబంధం లేదు కళాశాల అకౌంట్ లోనే వేస్తామని చెప్పారు. కానీ తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల చేత బలవంతపు ఒత్తిడికి గురి చేసి కట్టించుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రైట్ ఇంజినీరింగ్ కాలేజీలో ఫీజు కడితేనే మీకు సెమిస్టర్ పరీక్ష ఫీజు అప్లికేషను ఇస్తామని, లేదంటే ఇవ్వమని బెదిరిస్తున్నారన్నారు. జీజీయూ ఇంజినీరింగ్ కాలేజీలో ఇదే పరిస్థితి ఉండటంతో విద్యార్థులు 12వ తేదీన పెద్ద ఎత్తున కళాశాల బయట ఆందోళన చేయటంతో రిజిస్ట్రార్ దిగి వచ్చి ఫీజు రీయంబర్స్మెంట్ కి పరీక్షలకు ముడి పెట్టబోమని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. కానీ ఎవరయితే ఆందోళన చేశారో వాళ్ళని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి బెదిరిస్తున్న పరిస్థితి ఈ రోజు వరకూ జరుగుతోందని అన్నారు. కలెక్టర్ మాట కూడా లెక్క చేయని జీజీయూ పై చర్యలు తీసుకోవాలని, రైట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సెమిస్టర్ ఫీజు కట్టడానికి అప్లికేషను ఇప్పించాలని, ఫీజు రీయంబర్స్మెంట్ ప్రభుత్వం వేసే వరకూ విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా ఉండాలని, ఇలా ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ కి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా జేసీ మేఘా స్వరూప్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి పరీక్షలు ఆపరని, ఒకవేళ ఆపితే తక్షణమే చర్యలు తీసుకుంటామని, వెంటనే ఈ కళాశాలల యాజమాన్యంతో మాట్లాడతామని అన్నారు. ఈ హామీతో విద్యార్థులు ఆందోళన తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కనక, జ్యోతి, కార్తిక్, శివ బాలాజీ, సౌమ్య ఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య, మౌళి, మనోజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి..

**వైసీపీ కార్యకర్తలకు బీమా పత్రాలు పంపిణీ కార్యక్రమంలో భరత్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 20:** తెలుగు నూతన 'శ్రీ పరాభవ' నామ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి సారించేలా మంచి బుద్ధి కల్పించాలని భగవంతుని ప్రార్థించినట్టు మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తెలిపారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల పార్టీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులు పలువురికి బీమా పత్రాలు అందజేశారు. పార్టీ సీఈసీ సభ్యుడు, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత లక్షివారపు పేటలో పార్టీ నాయకురాలు మహాలక్ష్మి ఆమె మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమాలమ్మ జాతరలో భరత్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని, ప్రజలకు మంచి చేయాలని, సూపర్ సిక్స్ అమలు చేయాలని కోరారు. గత కొన్ని నెలలుగా అనేక సంఘటనలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. లడ్డు కల్తీ, పాల కల్తీ, విచ్చలవిడి మద్యం మాఫియా, అక్రమ కట్టడాలు.. ఇలా చెప్పుకుంటే పోతే అంతా ప్రజాకంటక పాలనేనని భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్త తెలుగు సంవత్సరాది సందర్భంగా కార్యకర్తలకు తొలి విడతగా బీమా పత్రాలను భరత్ అందజేశారు. త్వరలో అందరికీ ఈ బీమా పత్రాలు అందజేస్తామని తెలిపారు.

## కొండేటపేట డ్రైనేజ్ సమస్యపై కమిషనర్ పరిశీలన...

# తక్షణ పరిష్కారానికి చర్యలు




**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** కాకినాడ నగరంలోని కొండేటపేట ప్రాంతంలో ప్రధాన డ్రైనేజ్ అవుట్‌లెట్ పూర్తిగా మూసుకు పోవడంతో ఏర్పడిన సమస్యను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్వయంగా శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్య తీవ్రతను అంచనా వేసిన కమిషనర్, తక్షణమే డ్రైనేజ్ అవుట్‌లెట్‌ను శుభ్రపరిచి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాకినాడ నగరం లోని ఎన్.ఎఫ్.సి.ఎల్ రోడ్డులో గల కొండలపేట ప్రాంతాన్ని ఆయన పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై పశువులను కట్టి ఉంచడం గమనించిన కమిషనర్, వెంటనే వాటిని తొలగించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావుకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే డ్రైనేజ్ వ్యవస్థ పనితీరును పరిశీలించిన ఆయన ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ నగరాన్ని శుభ్రమైన క్లీన్ సిటి గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అత్యవసరమని తెలిపారు.నగర ప్రజలు ఆస్తిపన్ను, కుళాయిపన్ను, ఖాళీ స్థలాల పన్నులను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ పరిశీలనలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యర్రవరం గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ నిర్మాణం

**- అనుమతులపై వివరణ కోరన మాజీ సర్పంచ్ నీరుకొండ**

**- సాకులు చెబుతున్న అదికారులు...**



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 20..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామములో ప్రభుత్వ ధనంతో ప్రజల ప్రభుత్వ కమ్యూనిటీ స్థలం మధ్యలోంచి ఎటువంటి అనుమతుల లేని అనధికార ప్రయివేట్ పొలం లోకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం పై, మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారయణ శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. యర్రవరం గ్రామ పంచయతీ అభివృద్ధి అధికారిని సీసీ రోడ్డు నిర్మాణం,పై తగు వివరణ కోరగా నిరకరిస్తున్నడన్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారిగా చార్జి తీసుకుని మూడు నెలల గడుస్తున్న ఇప్పటి వరకు విధులు నిర్వహించిన కార్యదర్శి చార్జ్ అప్పగించ లేదంటూ పొంతనలేని సమాధానం చెప్పుతూ వదిలేస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం పై మండల పరిషత్తు అభివృద్ధి అధికారికి రవి వర్మ కి కూడా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నీరుకొండ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం దిశగా యర్రవరం గ్రామ పంచాయతీ అధికారులు పనిచేస్తున్నారని పిర్యాదు చేసారు. గ్రామంలో ప్రజల ప్రభుత్వానికి సంబంధించిన స్థలం లోంచి ఎటువంటి అనుమతులు లేని ప్రైవేట్ వ్యక్తుల పొలాల్లోకి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం పై వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, తదితర జిల్లా స్థాయి అధికారులకు తెలియపరచడం జరిగిందని అన్నారు. ఇదే విషయం పై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా నాకు ఇంకా చార్జి అప్పగించలేదు అంటూ హాస్యస్పదంగా భదులిస్తున్నారని తెలిపారు. తక్షణమే దీనిపై సంభందిత అధికారులు చర్యలు చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నీరుకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు
### - జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు

**పల్నాడు, మార్చి 20,( మనసులో మాట):** రంజాన్ పర్వదినం సందర్భంగా పల్నాడు జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో,దైవ ప్రార్థనలతో గడపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటార న్నారు.త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు అల్లాహ్ ను కొలవడం ఆదర్శప్రాయమని తెలిపారు. అల్లాహ్ కృపతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని తెలిపారు.రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు మసీదులకు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

## కంబాల ఆధ్వర్యంలో సీఎండీ లే అవుట్ లో ఘనంగా ఉగాది వేడుకలు



**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు , భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒకరు ఆనందంగా గడపాలని, రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, యువత, క్రీడాకారులు ప్రతి ఒక్కరు ప్రగతి పథంలో ముందుకు సాగాలని, ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందంతో పాటు, సిరిసంపదలు వెల్లువిరియాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. అలాగే రాజమండ్రి స్టేడియం అయ్యప్ప ఆధ్వర్యంలో యువత మోహానికి కంబాల శ్రీనివాసరావు మాస్కులు ధరించి, రాజమండ్రి నుంచి భారీ బైక్ ర్యాలీగా గోకవరం సీఎండీ లే అవుట్ కి తరలివచ్చి కంబాల శ్రీనివాసరావుకి ఉగాది శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, యువత, మహిళలు, ప్రముఖులు కంబాల శ్రీనివాసరావుకి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు..
### - ఎస్సై వెంకటేశ్వరరావు



**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 20:** మండలంలోని రౌతులపూడి గ్రామ శివారు జూదం ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు రౌతులపూడి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి పేకాట శిబిరం పై దాడి చేసి ఆరుగురుని అదుపులో తీసుకునీ వారి వద్ద నుండి 2700 నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌతులపూడి మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అసంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు.

# గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి టీం నిశాంతి



**అమలాపురం (మనసులోమాట) మార్చి 20:** అమలాపురం లో స్థానిక ఏరియాసుపత్రి సమీపంలో ఉన్న శ్రీ రాజేశ్వరి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి శు క్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం లో రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఎల్పిజి వంట గ్యాస్ కొరత నేపద్యంలో గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, ప్రభుత్వ ఆదేశాలను తప్ప కుండా ఆచరిస్తూ గృహ నియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం కాకుం డా ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని జేసి నిశాంతి ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలోని స్టాక్ రికార్డులను డెలివరీ రికార్డులను పరిశీలించి డీలర్లకు సక్రమ సరఫరా పై పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. గత 25 రోజులుగా గ్యాస్ జనరల్ బుకింగ్ డెలివరీ ప్రక్రియ లను రికార్డు ఆధారంగా తనిఖీ చేశారు. పట్టణాల్లో 25 రోజులు గ్రామాలలో 30 రోజులు కాలవ్యవధి లలో సిలిండర్లు పానిక్ కృత్రిమ కొరతకు ఆస్కారం లేకుం డా సరఫరా చేయాలని ఆదేశించారు బుకింగ్ ప్రక్రియకు అనుగు ణంగా మాత్రమే గృహ వినియోగ దారులకు గ్యాస్ సరఫరా చేపట్టాలన్నారు. అంతర్జాతీయంగా ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, జిల్లాలో ఎల్పిజి వంట గ్యాస్ కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అ ప్రకారమే గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా గ్యాస్ సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డీలర్లను ఆదేశించారు. గృహ వినియోగదా రులకు గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకూడదన్నారు. ఎట్టి పరిస్థి తుల్లో నూ గృహ వినియో గదారులకు గ్యాస్ డెలివరీలో ఆలస్యం జరగకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. అక్రమ నిల్వలు ఏర్పాటు చేయరాదని అదేవిధంగా గ్యాస్ కొరత ఉందనే సాకుతో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పారదర్శకతతో బుకింగ్ చేసుకున్న వినియోగదా రులకు ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లను పంపిణీ చేయాల న్నారు పంపిణీ ప్రక్రియపై పౌరస రఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశిం చారు. గ్యాస్ లభ్యతపై విని యోగ దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగినంత నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని ఆమెస్పష్టం చేశారు. అంతర్జా తీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటం అత్యంత అవసరమన్నారు. గ్యాస్ సిలిండర్లను కేవలం గృహ వినియోగదారుల కు మాత్రమే సక్రమంగా సమ యానికి అందించాలన్నారు. వాణిజ్య వినియోగానికి గృహ సిలిండర్లను మళ్లించడం పూర్తిగా నిషేధమన్నారు ఏజెన్సీలు పారదర్శకతతో పనిచేసి, వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ప్రజలు కూడా అవగాహనతో ఉండి, ఎలాంటి అక్రమాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలి యజేయాలన్నారు అందరూ కలిసి పనిచేస్తేనే గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగు తుంద న్నారు, ప్రభుత్వ సూచనలు కేంద్రం ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌ను అమలు చేసి, గృహ వినియోగదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించిందన్నారు.పానిక్ బుకింగ్‌ను నివారించి ఆన్‌లైన్ బుక్ చేయాలన్నారు. మానిటరిం గ్ కమిటీలు ఏర్పాటు చేసి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి శరత్, ఇన్చార్జి తాహసిల్దార్ దివాకర్ సిఎస్డిటి భారతి, తూనికలు కొలతలు కంట్రోలింగ్ అధికారి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా పనిచేద్దాం : పొలమూరి
### - రాజోలు మండల ఎస్సీ సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**రాజోలు, మార్చి 20 మనసులో మాట:** దళిత యువకులకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ఎస్సీ సంక్షేమ సంఘం పనిచేస్తుందని రాజోలు నియోజకవర్గ ఎస్సీ సంక్షేమ సంఘ అధ్యక్షులు పొలమూరి శ్యాంబాబు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు పట్టణంల అంబేద్కర్ సంక్షేమ సంఘ భవనంలో రాజోలు మండల ఎస్సీ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం నియోజకవర్గ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొలమూరు శ్యాంబాబు అధ్యక్షతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎంపికయ్యింది. రాజోలు మండల అధ్యక్షులుగా మట్టా సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తెన్నేటి బాబూరావు, కోశాధికారిగా జాలెం జనార్ధనరావు, ఉపాధ్యక్షులుగా బత్తుల రమేష్ , ఎలుమర్తి వెంకట్, గెద్దం ప్రసాద్, కార్యదర్శిలుగా మంగం సాయికుమారి, పొన్నమాటి భాస్కర్, కలిగితి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా నల్లి శ్రీను, రేవు కృష్ణ, కత్తిమండ సురేష్, ఉమ్మడి కోశాధికారిగా చుట్టుగుళ్ళ కిరణ్, కార్యవర్గ సభ్యులుగా నామవరపు చిన సత్యనారాయణ, మట్టా నరసింహ స్వామి, నామవరపు చిన్న, పొలుమూరి వెంకటరమణ, మోకా ఏడుకొండలు, కొంబత్తుల వెంకటరమణ, కందికట్ల సురేష్, గొల్లమందల తాతారావు, విప్పర్తి చందు, ఏనుగుపల్లి సాధుబాబు, చుట్టుగుళ్ళ రాంబాబు, భయ్యా ప్రసాద్, యర్రంశెట్టి రాజు, ఓగురి విక్కీ, రొక్కం రాజారావు, అడపా రాంప్రసాద్, వడ్డీ రవికిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రాజోలు మండల ఎస్సీ సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులుగా నీతిపూడి సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా జాలెం భాస్కరరావు, దిగుమర్తి భాస్కరరావును తీర్మానించారు. తొలుత నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాలులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవు జ్యోతి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాపాక మహేష్, ఉపాధ్యక్షులు కుసుమ పెరుమళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## జటాద్రి కొండను ఆక్రమించుకుంటున్న
# భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలి
### - ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 20..** కాకినాడ జిల్లా జగ్గంపేట రెవెన్యూ పరిధి (సర్వేనెంబర్ 24) జటాద్రి కొండగా పిలవబడే కొండను బడా వ్యాపారవేత్త రైతుల పేరుతో త్రవ్వి, కబ్జా చేస్తున్న భూ బకాసురుపై చర్యలు తీసుకొని, కబ్జాదారులకి వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేసి, ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలు జగ్గంపేటలో చాలామంది ఉన్నారని వారు ఒక సెంటు భూమి చూసుకొని పూరి గుడిసెలు వేసుకుంటే తీసివేస్తున్న ఈ ప్రభుత్వ అధికారులు రాజకీయ ఆర్థిక అండదండలతో జగ్గంపేటకు చెందిన ఒక బడా వ్యాపారవేత్త గత నెల రోజుల నుంచి జటాద్రి కొండను తవ్వేస్తుంటే మండల తహసిల్దార్ ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పేదవారు గుడిసెలు వేసుకునేందుకు పనులు చేసుకోవడానికి జెసిపిలు తీసుకొని వస్తుంటే ఆ జెసిపి లను సీజ్ చేస్తున్న అధికారులు ఇప్పటివరకు ఆ ప్రోక్లేన్లను సీజ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. వెంటనే ఆ ప్రోక్లైన్ ను సీజ్ చేసి కొండను తవ్వేస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఎమ్మార్వో స్పందించి ఈ విషయం మా దృష్టికి రాలేదని, ఈ విషయం మా దృష్టికి వచ్చింది కాబట్టి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్, జిల్లా నాయకులు కే. రామలింగేశ్వర రావు, డాన్ శ్రీను, సత్తిబాబు, సూరిబాబు, శివ తదితరులు పాల్గొన్నారు

## రబీ పూర్తి కాగానే ఇరిగేషన్ శాఖ
# పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
### - రాజోలు ఎమ్మెల్యే వర ప్రసాద్



**రాజోలు, మార్చి 20: మనసులో మాట:** రబీ పూర్తి కాగానే ఇరిగేషన్ శాఖ నిర్వహణ పనుల ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అధ్యక్షతన ఇరిగేషన్ శాఖ అధికారులతో శుక్రవారం సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాజోలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేసవి క్లోజర్ సమయంలో రాజోలు నియోజకవర్గం లో ఉన్న నీటి సంఘం అధ్యక్షులును సమన్వయం చేసుకుంటూ పనులను గుర్తించి పంట, మురుగు కాలువల నిర్వహణ పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర రావు, డ్రైన్స్ ఈ ఈ కిషోర్, రాజోలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆకన బాబ్జి నాయుడు, రాష్ట్ర మార్కఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నర్సింహా రావు, వైస్ డీసీ తిరుమల సుబ్బారావు, డీఈఈ కుసుమ రవీంద్రబాబు, కడలి నీటి సంఘం అధ్యక్షులు గాలి దేవర వెంకన్న బాబు, తాటిపాక నీటి సంఘం అధ్యక్షులు కడలి కృష్ణమోహన్, లక్కవరం నీటి సంఘం అధ్యక్షులు రాపాక మల్లికార్జునరావు, పొదలాడ నీటి సంఘం అధ్యక్షులు ఉలిశెట్టి లక్ష్మణరావు, సఖినేటిపల్లి నీటి సంఘం అధ్యక్షులు నామన నాగభూషణం, అంతర్వేది నీటి సంఘం అధ్యక్షులు యెనుముల బుజ్జి, రాజోలు నీటి సంఘం అధ్యక్షులు రామేశ్వరపు వెంకట ప్రభాకర్, రామరాజు లంక నీటి సంఘం అధ్యక్షులు ముద్దాల సూర్యనారాయణ, ఏఈఈలు బెహరా రమేష్ బాబు, సాధనాల కొండలరావు, ఆనంద కిరణ్, మూర్తి, రేష్మ, సాగునీటి సంఘాల ఉపాధ్యక్షులు కాపీశెట్టి కనకేశ్వర రావు, ఆకుమర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో
# పంచాంగ శ్రవణం
### - వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాజరైన భక్తులు

**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 20:** మండల పరిధిలోని పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం సాయంత్రం హోరున వర్షం కురుస్తున్నప్పటికీ ఏమాత్రం లెక్క చేయకుండా భక్తులు ఆలయాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమానికి హాజరయ్యారు. మండల కేంద్రమైన తాళ్ళరేవు కేశవపురం గ్రామం లో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కేశవస్వామి వారి దేవస్థానంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినశీ పురస్కరించుకుని పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ గాదిరాజు సతీష్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు కందికొండ వెంకటకృష్ణయ్య (బాబి) పంచాంగ శ్రవణ విశిష్టత ను, పరాభవ నామ సంవత్సరశీలో వివిధ రాశుల వారికి జరిగే లాభ, నష్టాలు, కష్ట, సుఖాలను వివరించారు. ఈ సందర్భంగా భక్తులకు నూతన తెలుగు సంవత్సర పంచాంగాలను అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆలయ అర్చకులు పెద్దింటి శ్రావణ కుమార్ ఆచార్యులు, కొండవీటి శివరామకృష్ణ, రాంబాబు ఆచార్యులు, యనమండ్ర విజయ్ కుమార్, భూసారపు శ్రీనివాస్, బొంతు శ్రీ నివాస్, మేడిశెట్టి నారాయణ రావు, కొలను సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మాచారి నాగ మృత్యుంజయ శర్మకు చిరు సత్కారం




**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 20..** ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఎసీబీఐ) తెలుగు రాష్ట్రాల వైస్ ప్రెసిడెంట్ గా ఏలేశ్వరం పట్టానికి చెందిన మాచారి నాగ మృత్యుంజయ శర్మ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం మండలం వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు శర్మను దుస్సాలువ కప్పి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవసరాల కిషోర్,కవికొండల రవి,చెన్నాప్రగడ గోపి,నాగ సిద్ధాంతి,ఇంజరపు సత్య రామ గోపాల్,చల్లా కృష్ణమూర్తి,ఉడతల రమణారావు,నూకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు
### రూ 6520 నగదు సీజ్, ఐదుగురు పై కేసు నమోదు




**పల్నాడు, మార్చి 20,(మనసులో మాట):** బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో శుక్రవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి కోతముక్క ఆడుతున్న ఐదుగురును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. గోపి తెలిపారు. వారి వద్ద నుండి రూ 6520 నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కోత ముక్క ఆడుతున్నారనే సమాచారం మేరకు బెల్లంకొండ ఎస్సై తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను కుటుంబాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఏదైనా సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఎస్సై తెలిపారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్ లు మల్లికార్జున రావు, వెంకటరావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.,

## ఆల్ఫా ఫిల్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**రౌతులపూడి, (మనసులో మాట)మార్చి 20 :** మండలంలోని సార్లంక గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాద బాధితులకు ఆల్ఫా ఫిల్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు అనంతరం అగ్ని ప్రమాద బాధితులకు వంట అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మినిస్ట్రీస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసామని ఈ ప్రమాద ఘటన మాకు తెలిసి హృదయం చలించిపోయిందని మినిస్ట్రీస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫా ఫిల్ గాస్పెల్ మినిస్ట్రీస్ సభ్యులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్

- యువతకు భారీ ఉపాధి అవకాశాలు
- ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి

**కాకినాడ (మనసులో మాట) మార్చి 20..** రాష్ట్ర యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడం హర్షణీయమని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు శుక్రవారం పేర్కొన్నారు. వాకలపూడి, మహాలక్ష్మి నగర్ లోని తమ నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇప్పటికే కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను కల్పించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అదనంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని పేర్కొన్నారు.

శ్రీ ప్రభవ నామ సంవత్సరం కానుకగా ఈ జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడం ద్వారా రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తుకు శ్రీకారం చుట్టినట్లు యిందన్నారు.

జాబ్ క్యాలెండర్‌లో విద్య, పోలీస్ శాఖలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం, మరోసారి డీఎస్సీతో పాటు జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను భర్తీ చేయనుందని చెప్పారు. అలాగే ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.పరిపాలనా విభాగంలో గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు.నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షలు, ఫలితాలు, నియామకాలు పూర్తయ్యే వరకు ప్రతి దశలో స్పష్టమైన గడువులు నిర్ణయించడం అభినందనీయమన్నారు. దీనివల్ల అభ్యర్థులు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావడానికి వీలు కలుగుతుందని తెలిపారు.

జాబ్ క్యాలెండర్ కేవలం ప్రకటన కాదు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన భరోసా" అని పేర్కొంటూ, పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియను పూర్తి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# అమ్మవారి బంగారు చీరకు కట్టా దంపతులు రూ 10,116 వేలు విరాళం



**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** మండల కేంద్రం గోకవరం లోని దేవిచౌక్ లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించిన బంగారు చీర నిమిత్తం గోకవరం గ్రామానికి చెందిన కట్టా దొరబాబు వాణి దంపతులు శుక్రవారం పదివేల నూట పదహారు రూపాయలు ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో ఆలయ అర్చకులు వల్లూరు జగన్నాథ శర్మ కు అందజేశారు

# నాటికలకు జీవం పోస్తున్న సి ఆర్ సి కాటన్ కళాపరిషత్

- ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట మనసులో మాట మార్చి 20 ..** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రావులపాలెం సి ఆర్ సి కాటన్ కళాపరిషత్ రాష్ట్ర స్థాయి సిల్వర్ జూబ్లీ నాటికలు పోటీలు సి ఆర్ సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి అధ్యక్షతన ఘనంగా ప్రారంభం అయ్యాయి నాటిక పోటీలను మూడు రోజులపాటు నిర్వహించే పోటీలకు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కళాకారులు నిజ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ స్టేజ్ పై వారి అభినయం, నటనతో ఎందరికో స్ఫూర్తిగా దాయకంగా నిలుస్తున్నారని అన్నారు. సిఆర్సి కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో గత 25 ఏళ్లుగా నాటక రంగ పోటీలు నిర్వహిస్తూ ఎందరో కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. పలురంగాల్లో సేవలందించిన సప్తగిరి హేచరీస్ అధినేత సత్తి సూర్యనారాయణ రెడ్డి (పెదబాబు) కు సి. ఆర్. సి ఉగాది పురస్కారం ప్రదానం చేసి సన్మానించారు. అనంతరం అమ్మ చెక్కిన బొమ్మ, కన్నీటికి విలువెంత' నాటికలను ప్రదర్శించారు. ప్రేక్షకులను అలరించి ఆదరణ పొందాయి. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, సి.ఆర్.సి అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరరాఘవరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు చిన్నంతేజ రెడ్డి, కళా పరిషత్ డైరెక్టర్ కె. సూర్య, డైరెక్టర్లు మల్లిడి ఆంజనేయ రెడ్డి, కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, మల్లిడి అంజనీ కుమార్ రెడ్డి, నడింపల్లి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ, రంగనాయకులు, నందం వీర వెంకట సత్యనారాయణ, పడాల సత్యనారాయణరెడ్డి, సత్తి సూర్యభాస్కర్ రెడ్డి, సినీ నటులు, తనికెళ్ల భరణి,గౌతమ్ రాజు, కోట శంకర్రావు, రాజీవ్ కనకాల, గుండు సుదర్శన్, విజయభాస్కర్, సారిక, రామచంద్రరావు, త్రిమూర్తులు, గంటా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు, ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# విక్టరీ స్టడీ సర్కిల్ నవోదయ ఫలితాల అభినందన సభ







**కోటనందూరు (మనసులో మాట) మార్చి 20..** కోటనందూరులో గత 12 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను నవోదయ సైనిక్ వంటి ప్రవేశ పరీక్ష ఫలితాలలో మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో విక్టరీ స్టడీ సర్కిల్ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుని 2026 లో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో జిల్లాలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో కైవసం చేసుకుని స్థానిక శివ దుర్గ కళ్యాణమండపం నందు అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులుకు విక్టరీ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందించే విధంగా పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పుటలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు మెరుగైన విద్య విధానాన్ని గత 12 సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యను బోధించే విధంగా విక్టరీ స్టడీ సర్కిల్ ప్రముఖ పాత్ర వహిస్తుందని రానున్న రోజుల్లో మరింత మందిని నవోదయ సైనిక్ వంటి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులు తయారు చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. అనంతరం ప్రథమ ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సైకిల్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు నవోదయలో మంచి ఫలితాలు రావడంతో జీరో స్థాయి నుండి హీరో స్థాయి వరకు తీర్చి దిద్దిన అధ్యాపక బృందాన్ని మెచ్చుకుంటూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. స్టడీ సర్కిల్ అధినేత చిన్ని మాట్లాడుతూ మా స్టడీ సర్కిల్ చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను మావద్ద విద్యను అభ్యసించడానికి, తమ పిల్లలను మంచి ఉన్నత చేర్చడానికి ఎంతో కృషి చేస్తున్నామని గ్రహించి గతంలో మేము సాధించిన ర్యాంకులు బట్టి మావద్ద ఎక్కువమంది పిల్లలు ప్రతి సంవత్సరం రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో ర్యాంకులను బట్టి ఎక్కువ మంది చేరుతున్నారని, దానికి తగ్గట్టుగా మా అధ్యాపక బృందం ప్రతి విద్యార్థి నందు శ్రద్ధ వహించి వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో నందికి జాన్ విక్టర్, పంపనబోన ఎర్రయ్య, గాడి ప్రసాద్, జల్లు సత్యనారాయణ, డాక్టర్ పల్లా రాము, తల్లిదండ్రులు విక్టరీ స్టడీ సర్కిల్ అధ్యాపక బృందము పాల్గొన్నారు.

# జాతీయ రహదా పై ప్రమాద కూడికలను పరిశీలించిన పోలీసు ఉన్నత అధికారులు



**గండేపల్లి (మనసులో మాట )మార్చి 20..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజన్ డి.ఎస్.పి కె వి వి సత్యనారాయణ జగ్గంపేట సిఐ. బి తిరుపతిరావు .మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు జగ్గంపేట సర్కిల్ పరిధి గండేపల్లి, నేషనల్ హైవే ఎన్ హెచ్ 16 రోడ్డుపై రోడ్ యాక్సిడెంట్స్ నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ లను గుర్తించి పరిశీలించారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో జాతీయ రహదారి వెంబడి అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటికి సంబంధించిన ప్రమాదకరమైన డివైడర్లను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అనుమతులు లేకుండా ఉన్న డివైడర్లను మూసివేసేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జెడ్ రాగంపేట, తాళ్లూరు, మల్లేపల్లి, గండేపల్లి, మురారి గ్రామాలలో ప్రమాద స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దాబాల వద్ద వాహనాలను రోడ్డు మీద నిలుపుదల చేయకూడదని, అలా చేసినట్లయితే హోటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని ఆదేశాలు ఇచ్చినా,వాహనదారుల నిర్లక్ష్యం ప్రమాదానికి కారణాలు అవుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. త్రాగి వాహనాలు నడపవద్దు అని, రోడ్డు ట్రాఫిక్ నియమాలు పాటించ మని తెలియజేశారు.

# లేబర్ కోడ్స్ ఎత్తేస్తేనే కార్మికులకు నిజమైన సంతోషం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు వ్యాఖ్యలు
- జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 19:** 'ది రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్' ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జట్ల లేబర్ యూనియన్ నాయకత్వానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు మాట్లాడుతూ ఈ షడ్రుచుల పండుగ ప్రతి ఒక్కరి ఆశలను ఆనందాలను పంచాలని జట్ల సంఘం మనస్ఫూర్తిగా కోరుకుంటుందని రాంబాబు అన్నారు. కార్మికులకు నిజమైన ఉగాది పండుగ.. మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఎత్తివేసినప్పుడే దక్కుతుందని అన్నారు.

ఈ పండుగలో జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్పు రమణ, సీపీఐ ఏఐటీయూసీ కార్మిక నేత నల్ల రామారావు, అధికారబడి పీ దేముడు బాబు, అప్పల్ నాయుడు, రెడ్డి వెంకటరావు, దుర్గాప్రసాద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ పార్వతీ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కల్యాణం

- 108 కలశాలతో శివయ్యకు అభిషేకం

**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో శ్రీ పార్వతి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. 108 కలశాలను గ్రామంలో ఊరేగించి, వాటికి పూజలు నిర్వహించి తదనాంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అభిషేక కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం, ప్రజలు కనురాల తిలకించడం ఒక పండుగలా జరిగింది. కళ్యాణ మహోత్సవంలో పీటలపై వెంకట రచన అరుణకుమార్ దంపతులు కూర్చుని విశేష పూజలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారి కళ్యాణం కనులారా తిలకించి పులకించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్నదానంలో భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు

# మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కంబాల దంపతులు

జాతర మహోత్సవాల విద్యుత్ అలంకరణకు 2 లక్షలు విరాళం









**గోకవరం (మనసులో మాట), మార్చి 20 :** గోకవరం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి (గంగారత్నం) దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు కంబాల దంపతులకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర మహోత్సవాలు సందర్భంగా విద్యుత్ అలంకరణ కోసం రెండు లక్షలు రూపాయలు కంబాల శ్రీనివాసరావు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారుద

# విలువలు విశ్వసనీయతే రాజకీయాల్లో అత్యంత విలువైన ఆస్తి

- మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి (మనసులో మాట) మార్చి 20:** నియోజకవర్గంలో 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులుగా విజయం సాధించిన సర్పంచులు, పంచాయతీ పాలకమండలి సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2తో పూర్తికావస్తున్న నేపథ్యంలో వారు పార్టీ, ప్రజలపై చూపిన విధేయత, విశ్వసనీయతకు, అంకిత భావానికి గుర్తుగా విశ్వసనీయతకు కృతజ్ఞతాభివందనం పేరుతో శుక్రవారం మధ్యాహ్నం ఆయా ప్రజాప్రతినిధులకు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సత్కార కార్యక్రమాన్ని, పొలమూరు ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, వెంకటరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో చేపట్టింది. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, అనపర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు సత్తి రామారెడ్డి గారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసం అన్నది రాజకీయాల్లో అత్యంత విలువైన ఆస్తి. ఆ విశ్వాసాన్ని కాపాడుతూ పార్టీకి అంకితభావంతో నిలిచిన సర్పంచులు, పంచాయతీ పాలకమండలి సభ్యులకు ఇది కృతజ్ఞతాభివందనం అని పేర్కొన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల్లో ఎన్నో ఒత్తిడులు, ప్రలోభాలు, బెదిరింపులు ఎదురైనా, ప్రజలు వారిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని విడవకుండా నిలిచిన ప్రజాప్రతినిధుల విశ్వసనీయతను గుర్తిస్తూ ముందుగా అనపర్తి మండలంలోని గ్రామాల సర్పంచులు పంచాయతీ పాలకమండలి సభ్యులకు, ఈ సత్కార కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి

# యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్

- విద్యా, పోలీస్ శాఖలకు పెద్ద పీట
- 20 నెలల్లో 6 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం
- నాడు యువత భవిష్యత్ ను నాశనం చేసిన జగన్
- జాబ్ క్యాలెండర్ కేవలం ప్రకటన కాదు... నిరుద్యోగులకు ఇచ్చే భరోసా
- జాబ్ క్యాలెండర్ పై మీడియా సమావేశంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి వివరణ



పలమనేరు మార్చి 20 ( మనసులో మాట) :రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. ఉగాది పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్రస్తావిస్తూ ఆయన శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువతకు ఉగాది కానుకగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసిందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు. జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, తమ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ప్రకటించి భారీగా ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వివరించారు. ఉన్నత విద్య బలోపేతానికి ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీ మరియు పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్ -2 ఉద్యోగాల కోసం 600 పోస్టులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1000 పోలీస్ కానిస్టేబుల్ 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. ఇప్పటికే 20 నెలల్లో 6 లక్షలకు పైగా ఉద్యోగాలను యువకుతకు అందించడం జరిగిందన్నారు. పారదర్శకంగా,వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ అని తెలిపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులు నిలువునా మోసం చేశాడని విమర్శించారు. విద్యార్థి, యువతకు చంద్రబాబు అన్ని విధాల అండగా నిలిస్తే జగన్ రెడ్డి తన అవినీతి అరాచక పాలనతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారని దుయ్యబట్టారు. అయితే తమ ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని అది నిరుద్యోగులకు ఇచ్చే భరోసా అని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేయడంతో యువతకు భద్రమైన బంగారు భవిష్యత్తు కల్పించనున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పెనుమూరు మాజీ ఎంపీపీని పరామర్శించిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి

పలమనేరు మార్చి 20( మనసులో మాట):జీడీ నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం మాజీ ఎంపీపీ మర్టంపల్లి గ్రామానికి చెందిన వీరప్పల్లి హరిబాబు నాయుడు కుటుంబీకులను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు శుక్రవారం వారి స్వగ్రామానికి చేరుకొని పరామర్శించారు. హరిబాబు నాయుడు సతీమణి గీతా ఈ నెల 17న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో ఆమె మృతి పట్ల పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తన సతీమణి రేణుకా రెడ్డితో కలసి తమ సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ కుటుంబీకులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వసంత కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ రాజు, పెనుమూరు మండల నాయకులు ఈశ్వర్ ప్రసాద్, పూతలపట్టు నాయకులు దొరబాబు చౌదరి, చంద్ర మౌళి, గోపి తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్ నివారణకు

# ఉచిత హెచ్‌పివి వ్యాక్సిన్

- ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**నెల్లూరు / వెంకటగిరి(మనసులో మాట )మార్చి 20;** రాష్ట్రములో ఆడపిల్లల భవిష్యత్తును మరియు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, వెంకటగిరి నియోజకవర్గంలో 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా 'హ్యూమన్ పాపిలోమావైరస్' (హెచ్ పి వి ) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. 4,000 నుండి రూ. 5,000 వరకు ఖర్చయ్యే ఈ ఖరీదైన వ్యాక్సిన్‌ను, పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. వెంకటగిరి నియోజకవర్గంలోని బాలయపల్లి, డక్కిలి, వేంకటగిరి రూరల్ మండలాలు మరియు వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో సుమారు 3,500 మంది 14 ఏళ్ల బాలికలకు ఈ వ్యాక్సిన్ అందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే మిగతా వారికి కూడా విడతల వారీగా వ్యాక్సిన్ వేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ.. ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌ను 90-95% వరకు నివారిస్తుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల భవిష్యత్తులో పిల్లలు పుట్టరనే అపోహల్లో ఎలాంటి నిజం లేదని, ఇది పూర్తిగా సురక్షితమని, శాస్త్రీయంగా నిరూపించబడినదని డాక్టర్లు స్పష్టం చేశారు. 14 ఏళ్లు నిండిన ఆడపిల్లల తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇప్పించి, వారిని ప్రాణాంతక క్యాన్సర్ బారి నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,ఏ ఎం సి చైర్మన్, ఏ ఎం సి మాజీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మాజీ పట్టణ అధ్యక్షులు, జనసేన అధ్యక్షులు, హాస్పిటల్ అభివృద్ధి సభ్యులు, నర్సింగ్ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉత్సాహబరితంగా కొనసాగిన ఉట్లమానుపరుష

**ధర్మవరం మార్చి 20 (మనసులో మాట)..** పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద ఉట్లమాను పరుష కన్నుల పండుగగా ఉత్సాహ భరిత వాతావరణంలో భక్తాదుల నడుమ కొనసాగింది. ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉట్లమాను పరిషత్ తో పాటు పలు పోటీలు కూడా నిర్వహించడం మానవాహితుగా వస్తోంది. ఆలయ కమిటీ ఈవో వెంకటేశులు, బోయ కులస్తులు, నాయకులు బోయ నర్సింహులు ఆధ్వర్యంలో ఈ ఉట్లమాను పరిష జరుగుతోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలను పోలీస్ శాఖ వారు చేపట్టారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో ఇతర జిల్లాల నుండి రావడం విశేషం. ఈ ఉట్లమాను పోటీల్లో తమ ప్రతిభను చాటుకోవడానికి పలువురు యువకులు తమ మిత్రులతో కలిసి అక్కడికి చేరుకొని, ప్రజలందరినీ ఉత్సాహపరుస్తూ ఉట్లమానుపరుస్తూ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఉట్లమాను పరుష ఆవరణములో జనం కిక్కరిసిపోయింది. ఈ పరిషను దృష్టిలో ఉంచుకొని బొమ్మలు, స్వీట్ల దుకాణాలు, మహిళలకు ఉపయోగపడే దుకాణాలు భారీగా వెలిశాయి. అంతేకాకుండా మహిళలు యువతులు ఒకరిపై ఒకరు రంగులు చేరుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ఈ ఉట్లమాను పరిష దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. చివరకు ఉట్లమాను విజేతగా సాకే మద్దిమేని జనార్దన్, మందుల చరణ్ నిలిచారు. ఈ విజేతకు నిర్వాహకులు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున రూపాయలను నగదును బహుమతిగా అందజేశారు. ఇటువంటి ఉట్ల మాను పరుష వల్ల ఆలయ కమిటీ వారు విజేతకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మధ్యాహ్నం నుంచే వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తూ, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా గట్టి చర్యలను చేపట్టి విజయవంతం చేయుటలో పోలీసు పాత్ర ఒక మంచి గుర్తింపును పొందడం జరిగింది.

## ఆకట్టుకున్న శ్రీ లలితా నాట్య కళానికేతన్ కూచిపూడి ప్రదర్శన



**ధర్మవరం మార్చి 20 (మనసులో మాట)** పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఉగాది పండుగ సందర్భంగా గురువారం రాత్రి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలితా నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ ,కమలా బాలాజీ, రామా లాలిత్య, వారి శిష్య బృందం 20 మంది భరతనాట్యములో కూచిపూడి ప్రదర్శన కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం పదిమంది మొదటిసారి నాట్య ప్రదర్శన ఇచ్చి రంగ ప్రవేశం చేయడం జరిగింది. అన్నమయ్య, త్యాగయ్య, పురందరదాసు, రామదాసు కీర్తనలకు చిన్నారుల నాట్యం అందరిని అబ్బురపరిచింది. ఇటువంటి నాట్య ప్రదర్శనను తిలకించిన ఆలయ కమిటీ వారు వారిని అభినందించి పిల్లలకు మెడల్స్ తో పాటు గురువులను ఘనంగా సత్కరించారు. గురువులు మాట్లాడుతూ ఇటువంటి అవకాశం మాకు కల్పించడం పట్ల వారు ఆలయ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా భవాని



**పలమనేరు మార్చి 20 (మనసులో మాట):** పురపాలక సంఘ కార్యాలయం నందు శుక్రవారం సాయంకాలం ఏపీ ప్రభుత్వం పురపాలక సంఘమునకు సంబంధించిన నూతనంగా నియమించిన స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో భవాని పదవి బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్ నందు కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి వారి వారి విధులు గురించి తెలుసుకొని సమయానికి రావాలని అందరూ కలిసిమెలసి పనిచేసుకోవాలని అందరూ వారి వారి విధులు సక్రమంగా నిర్వహించి కార్యాలయమునకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి భవాని, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, డివై ఈఈ సురేష్ బాబు, రాష్ట్ర కురవ సంఘం డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, ప్రజా ప్రతినిధులు గిరి, కిరణ్, టిడిపి పార్టీ అధ్యక్షులు కుట్టి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కాజా, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, మాజీ వైస్ చైర్మన్ చాన్ భాష, బి.ఆర్ సి కుమార్,డిపిఓ ఇందిరా,పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధున్ని కోల్పోవడం బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే టి.సి రాజన్ మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే అమర్
- జాతీయ జెండాను కప్పి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, అధికారులు
- తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంస



పలమనేరు మార్చ్ 20 ( మనసులో మాట):పలమనేరు మాజీ ఎమ్మెల్యే స్వాతంత్ర్య సమరయోధులు టి.సి రాజన్ ను కోల్పోవడం చాలా బాధాకరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వతంత్ర పార్టీ ఎమ్మెల్యేగా పని చేసిన టీసి రాజన్ (107) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి దంపతులు టీడీపీ నాయకులతో కలసి ఆయన పార్తీవ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ జాతీయ జెండాను కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీసీ రాజన్ కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. తన 107 ఏళ్ల జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి టీసి రాజన్ అని, స్వాతంత్ర పోరాటంలోనూ ఈ ప్రాంతం నుంచి పాల్గొన్న మహనీయుడు ఆయన అన్నారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసి ఆయన పరిపూర్ణత సాధించారని ఆయన ఆశయ సాధనకు వారి కుటుంబీకులతో పాటు ఈ ప్రాంతవాసులుగా మనం కృషి చేయాలని కోరారు. ఈ సంతాప కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, ఎస్ఐ స్వర్ణ తేజా, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు, నాయకులు కుట్టీ, గిరిబాబు, నాగరాజు, బిఆర్సీ కుమార్, కిరణ్ కుమార్, మదన్, సుధాకర్, సురేష్,లోకేష్, చిన్నీలతో పాటు గంగవరం మండల నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, పల్లె రుచులు అమరనాథ రెడ్డి, గిరిధర్ గోపాల్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- ఎమ్మెల్యే సురేంద్ర బాబు





**ఉమ్మడి అనంతపురం, మార్చి 20 (మనసులో మాట)..** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంతంలో అత్యంత ప్రాచీనమైన, భక్తుల పాలిట కొంగు బంగారం ఉన్న శ్రీ అక్కమాంబ జాతర సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహం నుంచి అమ్మవారి కలశంతో పాటు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి అమ్మవార్లకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు తన సతీమణితో కలసి పట్టువస్త్రాలు సమర్పించారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నానన్న ఎమ్మెల్యే . అనంతరం ఆలయం వద్ద అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి జాతరకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయం వద్ద వచ్చే జాతర నాటికి వంటగది, భోజనశాల ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో కళ్యాణదుర్గం అభివృద్ధి బాటలో నాడవాలని, అందుకు అధికారులు కూడా పూర్తి సహకారం అందించాలన్నారు. మొదటి ఏడాది బాగా పనిచేసినా రెండవ ఏడాదికి వచ్చేటప్పటికి అధికారుల పనితీరు బాగిలేదని, మార్చుకుని సమస్యలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. కళ్యాణదుర్గం తాగు, సాగు నీరు లేక కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతోందని కళ్యాణదుర్గం జీవనాడి అయిన బిటిపి ప్రాజెక్టు త్వరలో పూర్తిచేసి కళ్యాణదుర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఘనంగా ఉగాది ఉత్సవాలు

## - ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆనంద్

**ఉమ్మడి అనంతపురం, మార్చి 20 (మనసులో మాట)..** ప్రభుత్వ ఆదేశాలతో అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో గురువారం ఉదయం ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లాస్థాయి వేడుకల్లో భక్తి గేయాలపన పంచాంగ శ్రవణం, సాంప్రదాయ నృత్య ప్రదర్శన , కవి సమ్మేళనం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఓ . ఆనంద్ పాల్గొని ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని

ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అంతకు ముందు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జ్యోతి వెలిగించి ఉగాది వేడుకలను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని మంచి సంకల్పంతో చేపట్టే కార్యాలలో శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలంతా మంచి ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలని కోరారు. సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధనలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేద్దామని ఆ దిశగా కార్యాచరణలతో ముందుకెళ్లడానికి ప్రతి ఒక్కరు అంకుటిత దీక్షతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటన నడిపేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృడసంకల్పంతో ఉన్నారని వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ఉగాది పండుగను పురస్కరించుకొని సంక్షేమం మరియు అభివృద్ధి పురోగతిలో మనమే ముందు ఉండే విధంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు సమాజంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నమార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లాపల్లవిప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. అర్హులందరూ ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణ సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్, రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్

డైరెక్టర్లు ఆదినారాయణ, కొండన్న లు కూడా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి వేరువేరుగా మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది తెలుగు వారందరికీ ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని

మన దేశం ,రాష్ట్రం, జిల్లా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలని ప్రజలందరి కూటమి ప్రభుత్వంపై ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని డైరెక్టర్లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా వేద పండితులు కలెక్టర్ కు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలను అందజేశారు.





ఈ వేడుకల్లో శ్రీమతి మాధురి, భక్తి గేయాలపన, సఖి కులసాంప్రదాయ దుస్తుల వస్త్రధారణలు, కవులు జూటూరి తులసీదాస్ సీతారామ ప్రసాద్ ,నర్సిరెడ్డి, నాగవేణి ,రాఘవేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఉగాది కవి సమ్మేళనం చిన్నారి, ఓజస్విని, లాలిత్య ల సాంప్రదాయ నృత్య ప్రదర్శన, రిలీస్ స్కూల్ విద్యార్థినీల జానపద నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు వేద పండితులు సీతారామ మోహన్ శర్మ ద్వారా పంచాంగ శ్రవణం సందేశం తెలుగు సంస్కృతి ఉట్టి పడేవిధంగాఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ఆదేశం మేరకు దేవా దాయా శాఖ ఆధ్వర్యంలో వేదపండితులకుపురోహితులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎల్లనూరు మండలం బుక్కా పురం గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం వేద పండితులు శ్రీ అర్చకం ప్రసాద్ శర్మ, శ్రీ పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం రాప్తాడు పూజారి జగన్నాథమయ్య అర్చకులు, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం రాయదుర్గం అర్చకులు మడకశిర పద్మనాభ భట్టార్, శ్రీ కొండమీద వెంకటరమణ స్వామి దేవస్థానం శ్రీ చాగంటి లక్ష్మణాచార్యులు అర్చకుల వారికి ప్రభుత్వం ద్వారా నగదు రూ. 10, 116 లను ప్రోత్సాహకంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన నృత్య బృందాలకు, కవులకు కూడా ఘనంగా సన్మానం జరిగింది.

పంచాంగ శ్రవణం ఈ విధంగా ఉంది.....

ప్రముఖ వేద పండితుడు సీతారామమోహన్ శర్మ తన పంచాంగం ద్వారా వివరిస్తూ... తొలుత షడ్రుచుల సమ్మేళనం మేలు కలయికగా ఉగాది పచ్చడిలో ల బ్ధి సో్ ం ద ని జీవితంలో ఎలాంటి స ం ఘ ట న ల ు సన్నివేశాలు ఎదురైనా అన్నింటిని సమభావంతో స్వీకరించాలన్నది ఈ పచ్చడి సేవించడంలోని అంతర్యం అని పేర్కొన్నారు.

అలాగే నేడు ప్రారంభమైన శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లు విరుస్తాయని పేర్కొన్నారు. అనంతరం వివిధ రాశుల విశ్లేషణలను తెలియజేశారు. ఇందులో కొన్ని విషయాలు ఇలా ఉన్నాయి. సమాజంలో వ్యక్తిత్వ వికాసంతో మెలిగే సుప్ర ప్రదమైన సమయం , విద్యార్థులు ఉన్నత విద్యతో జ్ఞానాభివృద్ధి సాధిస్తారని, దేశం ,రాష్ట్రం , జిల్లా సుభిక్షంగా అన్ని రంగాలలో వృద్ధి చెందుతుందని రైతులకుమేలుజరుగుతుందని ఉద్యాన పంట రైతులు లబ్ధి పొందుతారనిఉద్యోగులు అన్ని సదుపాయాలను పొందుతారని వ్యాపారులకు ఆ ర్థి క ం గా ప్ర గ తి క లు గ ు త ు ం ద ని, సృజనాత్మకతపరిశోధనల్లో విజయం ,వ్యవసాయ అనుబంధ పరిశ్రమల వారికి ఆదాయమార్గాలుపెరుగుతాయని తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలోల, ఎస్ డి సి ఆనంద్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, అన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు, డ్వామా పిడి సలీం భాష,డి ఆర్ డి ఎ పిడి శైలజ, రిటైర్డ్ ప్రొఫెసర్ డా.సుధాకర్ పలువురు కళాకారులు, అధికారులు , ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.













## ధర్మవరం ప్రజల ఆరాధ్య దైవం దుర్గమ్మ దేవత

**ధర్మవరం మార్చి 20 (మనసులో మాట)..** ధర్మవరం ప్రజలు భక్తి శ్రద్దలతో కొలిచే దైవం ధర్మవరం దుర్గమ్మ దేవత ఈ దేవత ని మహిళలు, చేనేతలు, స్థానిక ప్రజలు అందరూ అమ్మవారిని భక్తి శ్రద్ద లతో కొలుస్తారు. అమ్మవారికి బళ్లారి దుర్గమ్మ సోదరి అవుతుంది అని పెద్దలు చెబుతారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఉట్లమాను సందర్బంగా పరుష వేడుకలు జరుపుతారుఅని ఉట్లమాను కమిటీ ప్రెసిడెంట్ బోయ నరసింహులు, మరియూ ముత్యాలు, నారాయణ తదితరులు పేర్కొన్నారు.ప్రాచీన ఆలయం ధర్మవరం దుర్గమ్మ తల్లి అని మాజీ ఆలయం కమిటీ అధ్యక్షులు తోట లక్ష్మప్ప పేర్కొన్నారు. ధర్మవరం దుర్గమ్మ తల్లి చేనేత పరిశ్రమ చల్లగా కాపాడే దైవం అని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ పేర్కొన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ధర్మవరం ప్రజలకు ప్రతినిత్యం వుంటాయని శుక్రవారం అమ్మవారికి బోనాలు సమర్పించిన బోయవీధి మహిళలు పేర్కొన్నారు.

## ఈనెల 21న జరగాల్సిన పదవ తరగతి ఆంగ్లం పరీక్ష వాయిదా

### - ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్



ధర్మవరం మార్చి 20 (మనసులో మాట) ప్రభుత్వ, జిల్లా విద్యాశాఖ అధికారుల మేరకు ఈనెల 21న నిర్వహించాల్సిన ఆంగ్లం పరీక్ష వాయిదా వేయడం జరిగిందని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21న రంజాన్ ఉన్నందున ప్రభుత్వం సెలవుదిరిగా ప్రకటించిన నేపథ్యంలో, ఆంగ్ల పరీక్ష వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఆ పరీక్షను ఏప్రిల్ రెండవ తేదీన యధా ప్రకారం నిర్వహించబడునని తెలిపారు. పరీక్ష సమయంలో మార్పు లేదని వారు స్పష్టం చేశారు. చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ అధికారులు ఇన్విజిలేటర్లు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సిద్ధత, సిబ్బంది నియామకం, అవసరమైన ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 21వ తేదీన నియమించబడిన ఇన్విజిలేటర్లు ఏప్రిల్ రెండవ తేదీన కూడా విధులు నిర్వర్తించవలెనని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ అత్యవసరంగా పరిగణించవలెనని తెలిపారు.



## మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకున్న సంద రాఘవ, మిత్రుడు జింకా పురుషోత్తం

**ధర్మవరం మార్చి 20 (మనసులో మాట)..** పట్టణంలోని 38వ వార్డు రామ్ నగర్కు చెందిన చింతా శ్రీనివాసులు అప్పుల భారం అధికమై అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి యువ నాయకులు సంధ రాఘవ, వారి మిత్రుడు జింకా పురుషోత్తం ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం వార్డ్ యూనిట్ ఇన్చార్జ్ వాసుదేవ దాతలకు కృతజ్ఞతలు కుటుంబం తరపున తెలియజేశారు.

## ఉగాది పురస్కారాన్ని అందుకున్న కార్యదర్శి పుష్ప



**పలమనేరు మార్చి 19( మనసులో మాట):** తెలుగు భాషా సాహిత్యలకు చేస్తున్న కృషికి గాను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి శ్రీమతి పుష్ప తులసి నాదం నాయుడు గారికి చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా పలువురు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## గండికోట వనజకు ఉగాది పురస్కార సన్మానం



**పలమనేరు మార్చి19 (మనసులో మాట):** చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన ఉగాది వేడుకలలో చిత్తూరు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీ ఆదర్శ రాజేంద్రన్ గారి చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఉగాది పురస్కారం మరియు సన్మానం పొందిన రచయిత్రి,కవయిత్రి,చిత్రకారిణి శ్రీమతి గండికోట వారిజ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు పలువురు తెలియజేశారు.

## మత సామరస్యానికి ప్రతీక నెల్లూరు...

- ఇఫ్తార్ విందులో మంత్రి నారాయణ ప్రార్థనలు
- పేదరికం గెలవాలి.. చదువు వెలగాలి.. మంత్రి నారాయణ విద్యా యజ్ఞం
- పేద ముస్లిం బిడ్డలకు అంతర్జాతీయ చదువు.
- వక్ఫ్ బోర్డు స్థలంలో రూ. 20 కోట్ల స్కూల్
- బంగారు భవిష్యత్తుకు భరోసా.కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా 14 ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ.



**నెల్లూరు, మార్చి19 (మనసులో మాట):** నగరంలోని 54వ డివిజన్ మస్జిద్ షా మహమ్మద్ యూసఫ్ మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మౌజంలు, ఇమామ్‌లకు రంజాన్ తోఫా కింద బట్టలు మరియు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 53, 54 డివిజన్లలోని పేదల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని, ఇక్కడి షాదీ మంజిల్ నిర్మాణం కోసం తాను 50 లక్షలు, ఎంపీ వేమిరెడ్డి మరో 50 లక్షల విరాళం అందజేసినట్లు ప్రకటించారు. అలాగే వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ స్థాయి పాఠశాలను నిర్మిస్తున్నామని, విఆర్సీ తరహాలో నగరంలోని మరో 14 స్కూళ్లను ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. ..మైనారిటీల సంక్షేమానికి మంత్రి చేస్తున్న కృషి అమోఘమని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కొనియాడగా, కార్పొరేట్ స్థాయి విద్యను పేదలకు ఉచితంగా అందించే యజ్ఞాన్ని మంత్రి నారాయణ చేపట్టారని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, టీడీపీ నేతలు జహీర్, జమీర్, జంషీద్ ,మహిళా నేతలు కపిర రేవతి ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| --- | --- | --- | --- | --- |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

శనివారం 21 మార్చ్ 2026


# రాష్ట్ర బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం

## సచివాలయ దేవాలయంలో భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు

### అమ్మవారి పాదాల చెంత బడ్జెట్ ప్రతులు

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ భేటీలో మంత్రులు పాల్గొని బడ్జెట్ అంచనాలను ఖరారు చేశారు. కేబినేట్ ఆమోదం అనంతరం మధ్యాహ్నం శాసనసభలో డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్‌ను సమర్పించారు. శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. అసెంబ్లీకి చేరుకోకముందు డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సచివాలయ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బడ్జెట్ ప్రతులను దేవత పాదాల చెంత ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలనే సంకల్పంతో



ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. నూతన బడ్జెట్ ప్రతిపాదనలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతాయని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అధికారులతో కలిసి బడ్జెట్ ప్రతులతో నేరుగా అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు.

# బడ్జెట్ అంచనా రూ. 3,24,234 కోట్లు

## ఆరు గ్యారంటీలకు రూ. 50,713 కోట్లు కేటాయింపు

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్దపీట

### శాఖల వారీగా ప్రధాన కేటాయింపులు

- వ్యవసాయ శాఖ: రూ. 23,179 కోట్లు
- విద్యుత్ శాఖ: రూ. 21,285 కోట్లు
- బీసీ సంక్షేమం: రూ. 12,511 కోట్లు
- ఎస్సీ సంక్షేమం: రూ. 11,784 కోట్లు
- ఎస్టీ సంక్షేమం: రూ. 7,934 కోట్లు
- పౌరసరఫరాల శాఖ: రూ. 7,366 కోట్లు
- మైనార్టీ సంక్షేమం: రూ. 3,769 కోట్లు
- మహిళా, శిశు సంక్షేమ శాఖ: రూ. 3,143 కోట్లు
- పశుసంవర్ధక శాఖ: రూ. 1,529 కోట్లు
- పర్యాటక రంగం: రూ. 1,224 కోట్లు
- కార్మిక శాఖ: రూ. 998 కోట్లు



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఈ బడ్జెట్‌ను సమర్పించారు. శాసనమండలిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. ప్రజా క్షేమం, సామాజిక న్యాయం అనే నినాదంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఈ బడ్జెట్‌ను రూపొందించింది. మొత్తం బడ్జెట్ అంచనా రూ. 3,24,234 కోట్లు కాగా, ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 2,34,406 కోట్లు, మూలధన వ్యయం రూ. 47,267 కోట్లుగా ప్రతిపాదించారు. మేం పాలకులం కాదు, ప్రజలకు సేవకులం అని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### విద్య, వైద్యం.. ఉద్యోగులకు వరాలు

విద్యా రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ. 5 వేల కోట్లు, ఉపకార వేతనాలకు రూ. 4,343 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్లు ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ. 2 వేల ఉపకారవేతనం ఇస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రతతో పాటు డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తారు. వైద్య శాఖకు రూ. 13,679 కోట్లు కేటాయించారు.

### మౌలిక సదుపాయాల అభివృద్ధి

మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద రూ. 47,267 కోట్లు కేటాయించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ. 1500 కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2 కు రూ. 600 కోట్లు దక్కాయి. రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూనే, గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. అలాగే రూ. 73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.



### సంక్షేమ పథకాలకు భారీ నిధులు

ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించే లక్ష్యంతో జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తారు. ఇందుకు బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ఏకంగా రూ. 50,713 కోట్లు వెచ్చించనున్నారు.

- రైతు భరోసా: రూ. 18,000 కోట్లు
- చేయూత పథకం: రూ. 14,861 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు: రూ. 5,500 కోట్లు
- మహాలక్ష్మి పథకం: రూ. 4,305 కోట్లు
- కల్యాణ లక్ష్మి: రూ. 3,683 కోట్లు
- వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్: రూ. 3,500 కోట్లు
- గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్): రూ. 2,080 కోట్లు
- రాజీవ్ ఆరోగ్యశ్రీ: రూ. 1,143 కోట్లు
- మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ (రూ. 500 కే సిలిండర్): రూ. 723 కోట్లు

# విద్యార్థులకు రాష్ట్ర బడ్జెట్ తీపి కబురు

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం



- ప్రీ ప్రైమరీ నుంచి అల్పాహారం.. దివ్యాంగులకు వాహనాలు
- పాలిటెక్నిక్ కళాశాలల్లో 15 కొత్త కోర్సులు

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం అద్భుతమైన పథకాలను ప్రకటించింది. 2026-27 వార్షిక బడ్జెట్‌లో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ అల్పాహార పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలులోకి రానుంది.

### పాలు, రాగిజావతో అల్పాహారం

వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారానికి మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావతో కూడిన నాణ్యమైన అల్పాహారాన్ని అందించనున్నారు. దీనితో పాటు ఇప్పటివరకు కేవలం పాఠశాల విద్యార్థులకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు సైతం వర్తింపజేయాలని నిర్ణయించారు.

### దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు

శారీరక వైకల్యం కలిగిన ఇంటర్ విద్యార్థులకు విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా ఉండేందుకు 'రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్' వాహనాలను పంపిణీ చేయనున్నారు. సంక్షేమ హాస్టళ్లలో వసతులు మెరుగుపరిచేందుకు బడ్జెట్‌లో రూ. 100 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని 57 పాలిటెక్నిక్ కళాశాలలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) గా తీర్చిదిద్దనున్నారు.

### స్కిల్ యూనివర్సిటీ.. కొత్త కోర్సులు

యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీని విద్యా శాఖ పరిధిలోకి తీసుకువచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో ఈ ఏడాది నుంచి 15 కొత్త కోర్సులను ప్రారంభించనున్నారు. విదేశాలలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలు, వీసా మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించనుంది. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ. 2 వేల ఉపకార వేతనం అందించనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.




# 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ధీమా

- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం
- రాష్ట్ర బడ్జెట్‌లో పేదల కుటుంబాలకు భారీ భరోసా
- అసెంబ్లీలో ప్రకటించిన డీప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ ప్రజల సామాజిక భద్రత కోసం ప్రభుత్వం సరికొత్త విప్లవాత్మక పథకాన్ని ప్రకటించింది. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పేరుతో రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో ఈ పథకానికి చోటు కల్పించారు. రూ. 3,24,234 కోట్ల భారీ అంచనాలతో రూపొందించిన బడ్జెట్ ప్రసంగంలో ఈ కీలక ప్రకటన చేశారు.

### జూన్ 2 నుంచి అమల్లోకి

ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నుంచి అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రమాదవశాత్తు లేదా సహజంగా కుటుంబ పెద్ద మరణించినా, సదరు కుటుంబం వీధిన పడకుండా ఈ బీమా సొమ్ము కొండంత అండగా నిలుస్తుందని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడికి ఆర్థిక ధీమా కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కోటి 15 లక్షల కుటుంబాలకు ఒకేసారి ఈ స్థాయిలో బీమా కల్పించడం దేశంలోనే ఒక రికార్డు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ప్రజా సంక్షేమమే ధ్యేయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెజారిటీ కుటుంబాలకు రక్షణ కవచం ఏర్పడనుంది. అట్టడుగు వర్గాల ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఉద్యోగ భద్రతకై ఆశా వర్కర్ల ఆందోళన

**మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి ముట్టడి**

**18 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్**

**పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆశా కార్యకర్తల పోరాటం**

**నారాయణపేట జిల్లా మక్తల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన**

**నారాయణపేట, మార్చి 20 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని శుక్రవారం ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు ముట్టడించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. తమ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

**రూ. 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత**

ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు. గర్భిణులు, శిశు సంరక్షణలో తాము కీలక పాత్ర పోషిస్తున్నామని, ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు

# గోదావరిలో విషాదం

**ఐదుగురు విద్యార్థులు గల్లంతు**

**కూనవరం వద్ద స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి; ముగ్గురి కోసం గాలింపు**

**అమరావతి ఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థుల విహారయాత్రలో అపశ్రుతి**

**భద్రాచలం, మార్చి 20 (మనసులో మాట):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతమైన కూనవరంలో శుక్రవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. గోదావరి నదిలో స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరి మృతదేహాలు లభ్యం కాగా.. మిగిలిన ముగ్గురి కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ ఐదుగురు యువకులు నీటిలో కొట్టుకుపోయారు. మిగిలిన ఇద్దరు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు.

**గాలింపు చర్యలు ముమ్మరం**

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బోట్ల సహాయంతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు బయటపడ్డాయి. గల్లంతైన మరో ముగ్గురు విద్యార్థులు గొక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం గజ ఈతగాళ్లు, పోలీసులు గాలిస్తున్నారు. ఈ సంఘటనతో ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

**మంత్రి దిగ్భ్రాంతి**

గోదావరి ఘటనపై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాలింపు చర్యలను వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్తులో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు సూచించారు. నది వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# చింతమడక ఆలయ వేడుకలకు కేసీఆర్‌కు ఆహ్వానం

**ఈ నెల 25, 27 తేదీల్లో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్సవాలు**

**ఎర్రవెల్లి నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ**

**నేతృత్వం వహించిన బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల వంశీధర్ రావు**



**సిద్ధిపేట జిల్లా, మార్చి 20 (మనసులో మాట):**

సిద్ధిపేట జిల్లా రూరల్ మండలం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వగ్రామమైన చింతమడకలో వెలసిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 25, 27 తేదీల్లో నిర్వహించనున్న నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట తో పాటు శ్రీరామ నవమి వేడుకలకు హాజరుకావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి వారు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

**ఘనంగా ఏర్పాట్లు**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు కేసీఆర్‌ను కలిశారు. స్వగ్రామంలో జరుగుతున్న ఈ ధార్మిక కార్యక్రమాలకు రావాల్సిందిగా వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆకుల రామ గౌడ్, పెండల గణేష్, బైరి నర్సింహా రెడ్డి, వాతం శివ, పడకండి విశ్వనాధం, ఎల్లప్పగారి పోచయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆలయ ఉత్సవాల ఏర్పాట్ల గురించి వారు కేసీఆర్‌కు వివరించారు. ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సిద్ధమవుతోంది.

# శాసనసభ సోమవారానికి వాయిదా

- బడ్జెట్ ప్రసంగాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్
- చెవిలో పూలు పెట్టుకుని.. ప్రతులు చించివేసి నిరసన



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా పడింది. శుక్రవారం సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీకి సమర్పించారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. ఆర్థిక మంత్రి ప్రసంగం కొనసాగుతుండగానే బీఆరఎస్ సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లారు. అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను చించివేస్తూ తమ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలకు సరైన కేటాయింపులు లేవని బీఆరఎస్ నేతలు ఆరోపిస్తూ వాకౌట్ చేశారు.

**ప్రతులు చించివేయడం బాధాకరం**

సభ నుంచి బీఆరఎస్ సభ్యుల వాకౌట్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగం ముగిసే వరకు భట్టి విక్రమార్క కనీసం మంచి నీళ్లు కూడా తాగకుండా కష్టపడ్డారని చెప్పారు. కానీ బీఆరఎస్ నేతలు అనవసరంగా నిరసన తెలుపుతూ వెళ్ళిపోయారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు బడ్జెట్ ప్రతులను చించివేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పేద ప్రజలు, బీసీ, ఎస్సీ వర్గాలు, విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. పేదలు, విద్యార్థుల సంక్షేమం గురించి చర్చించే సమయంలోనే బీఆరఎస్ నేతలు సభను వీడటం సరికాదని దానం నాగేందర్ అన్నారు.

# ప్రజల చెవిలో పూలు పెట్టిన బడ్జెట్



- అన్ని వర్గాలను వంచించిన కాంగ్రెస్ సర్కార్: జగదీష్ రెడ్డి
- బడ్జెట్ ప్రతులను చించివేసి.. బీఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

బడ్జెట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరి చెవిలో పూలు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కుంభకోణాల కోసమే తప్ప, సామాన్యుల కోసం కాదని విమర్శించారు. గంగుల కమలాకర్, వివేకానంద తో కలిసి చెవిలో పూలు పెట్టుకుని ఆయన వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఎక్కడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు లేవని, ఆరు గ్యారంటీల ఊసే ఎత్తలేదని ఆరోపించారు.

**రైతులకు, మహిళలకు తీరని అన్యాయం**

రైతు భరోసాను ఎకరానికి రూ. 15 వేలకు పెంచుతారని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రూ. 12 వేలు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఆ హామీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధాప్య పించన్లు రూ. 4 వేలు, వికలాంగుల పించన్లు రూ. 6 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం గమనార్హమన్నారు.

**సభలో నినాదాల హోరు.. ప్రతుల చించివేత**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులు నినాదాలతో సభను హోరెత్తించారు. ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందంటూ ప్రతులను చింపివేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సభను బహిష్కరిస్తూ వాకౌట్ చేశారు. అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్ నేతలు 'తులం బంగారం మోసం.. మోసం', 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. మోసం' అంటూ గొంతెత్తారు. ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఏమాత్రం న్యాయం జరగలేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# బడ్జెట్ అంతా అంకెల గారడీ.. బోగస్

- ఆరు గ్యారంటీలకు గోరీ కట్టారు
- మహిళలు, వృద్ధులకు రిక్తహస్తమే మిగిలింది
- మూడున్నర లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారు
- బడ్జెట్ అంచనాలు అన్నీ ఝూటా మాటలే
- విమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇదొక ఝూటా బడ్జెట్.. పూర్తిగా బోగస్ అని మండిపడ్డారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు, ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులు, నిరుద్యోగుల ఆవేదనను ఈ బడ్జెట్ ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. సకల జనులకు ఇందులో దక్కింది గుండు సున్నా తప్ప మరేమీ లేదని ఎద్దేవా చేశారు.

**మహిళలు, వృద్ధులకు తీరని అన్యాయం**

మహిళలకు నెలకు ఇస్తామన్న రూ. 2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచుతామన్న హామీలను సర్కారు అటకెక్కించింది. ఎన్నికల సమయంలో అభయ హస్తం అని చెప్పి.. ఇప్పుడు ప్రజలకు రిక్తహస్తం మిగిల్చారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే మూడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చారని.. ఆ నిధులతో ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటే.. కాంగ్రెస్ తన రెండేళ్ల పాలనలో వెనక్కి నెట్టేసిందని విమర్శించారు.

**రాజ్యాంగ విలువలపై విమర్శలు**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి ఆరు గ్యారంటీలకు గోరీ కట్టారని దెప్పిపొడిచారు. బడ్జెట్ ప్రతిపాదనలు గతం కంటే 20 పేజీలు పెరిగాయే తప్ప.. హామీలకు కేటాయింపులు మాత్రం లేవని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో స్కీమ్స్ లేవు.. కేవలం స్కామ్స్ మాత్రమే ఉన్నాయని దుయ్యబట్టారు. పారిశ్రామికవేత్తల నుండి మామూళ్లు వసూలు చేస్తున్నారని.. పాలన గాడి తప్పడం వల్లే తలసరి ఆదాయం తగ్గిందని ఆరోపించారు.

# సాంకేతిక లోపంతో నిలిచిన మెట్రో సేవలు

**అమీర్‌పేట్-రాయదుర్గం (బ్లూ లైన్) మార్గంలో శుక్రవారం ఉదయం అంతరాయం**

**జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ స్టేషన్‌లో రైలు నిలిచిపోవడంతో 20 నిమిషాల ఆలస్యం**

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

హైదరాబాద్ మెట్రోలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. అమీర్‌పేట్-రాయదుర్గం (బ్లూ లైన్) మార్గంలో శుక్రవారం ఉదయం సాంకేతిక కారణాల వల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనివల్ల కార్యాలయాలకు, ఇతర పనులకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాంకేతిక లోపంతో మెట్రో సర్వీసులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సమస్య క్లియర్ కావడంతో రైళ్లు తిరిగి ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

**తరచూ సాంకేతిక సమస్యలు**

హైదరాబాద్ మెట్రో సేవలను తరచూ ఇలాంటి సాంకేతిక సమస్యలు పీడిస్తున్నాయని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెట్రో యాజమాన్యం సరైన నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మెట్రో రైళ్ల రాకపోకలు నిలిచిపోవడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాంకేతిక సమస్య కారణంగా రాయదుర్గం వైపు వెళ్తున్న మెట్రో రైలు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ స్టేషన్‌లో దాదాపు 12 నిమిషాల పాటు నిలిచిపోయింది. మరమ్మతుల అనంతరం మెట్రో సర్వీసులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. తరచూ మెట్రో సర్వీసులు నిలిచిపోతుండటం వల్ల మెట్రో సేవల నిర్వహణపై ప్రయాణికులు ప్రశ్నలు కురిపిస్తున్నారు. మెట్రో అధికారులు సమస్యను సరిచేసి, సేవలను కొనసాగిస్తున్నారు.



# పాత అప్పులు తీర్చడానికే కొత్త అప్పులు

- పదో తరగతి పరీక్షలు ఉండవు.. 12 ఏళ్ల విద్యపై కసరత్తు
- ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు
- కేసీఆర్‌ను గృహనిర్బంధం చేసిన కేటీఆర్, హరీష్ రావు
- కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ ఆర్థిక స్థితిగతులు, ఫోన్ ట్యాపింగ్ కేసు, విద్యా రంగంలో మార్పులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూనే, భవిష్యత్తు ప్రణాళికలను ఆయన వివరించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కీలక నిందితుడు ప్రభాకర్ రావు అందుబాటులో లేకపోవడం వల్లే దర్యాప్తు ఆలస్యమైందని స్పష్టం చేశారు. ఇందులో అరెస్టులు తప్పవని, టెక్నికల్ కారణాలతో కేసు వీగిపోకుండా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావుకు ట్యాపింగ్ కేసులో ఊరట లభించిందన్న ప్రచారంలో నిజం లేదని సీఎం కొట్టిపారేశారు.

### 12వ తరగతి వరకు నిరంతర విద్య

రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇకపై పదో తరగతి బోర్డు పరీక్షలు ఉండకపోవచ్చని సంకేతాలిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్లస్ 2 విధానాన్ని అనుసరిస్తూ.. ఒకటో తరగతి నుండి 12వ తరగతి వరకు నిరంతర విద్యా విధానాన్ని తీసుకువచ్చేలా కసరత్తు చేస్తున్నామన్నారు. దీనిపై విద్యా కమిషన్ నివేదికను కేకే కమిటీకి పంపామని, జాతీయ స్థాయి అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

### అప్పుల లెక్కలు ఇవే..

ఆర్థిక అంశాలపై స్పందిస్తూ సీఎం కీలక గణాంకాలను బయటపెట్టారు. "మేము అధికారంలోకి వచ్చిన నాటి నుండి రూ.3.47 లక్షల కోట్ల అప్పులు చేశాం. అయితే ఇందులో రూ.3.30 లక్షల కోట్లను గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు తీర్చడానికే వాడాం. ప్రజల కోసం మేము ఖర్చు పెట్టింది కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే" అని వివరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చడానికి కాకుండా, పారదర్శకమైన పాలన అందిస్తున్నామని చెప్పారు. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉందని, గత రెండు నెలల్లో జీఎస్టీ వసూళ్లు రూ.4 వేల కోట్లు దాటడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.

### రాజకీయ విమర్శలు.. గృహనిర్బంధం

మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా స్పందించారు. కేసీఆర్‌ను ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు కలిసి గృహనిర్బంధం చేశారని, అందుకే ఆయన బయటకు రావడం లేదని ఆరోపించారు. డ్రగ్స్ అంశంపై బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాము విమర్శిస్తే బీజేపీకి ఎందుకు కోపం వస్తోందని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం విషయంలో వెనక్కి తగ్గేది లేదని, బాధితుల అభిప్రాయం మేరకే పరిహారం, పునరావాసం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంకెల గారడీ.. అప్పుల కుప్ప



- ఆరు గ్యారంటీలకు పాడె కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బీసీలకు తీరని అన్యాయం.. మైనారిటీలకు అధిక నిధులు
- మరో లక్ష కోట్ల అప్పుల భారం ప్రజలపై మోపుతున్నారు
- బడ్జెట్‌పై బండి సంజయ్ నిప్పులు

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల ఆర్భాటం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఆదాయాన్ని పెంచే మార్గాలను వదిలేసి.. కేవలం అప్పుల కోసం ఎదురుచూసే బడ్జెట్ ఇదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రతిపాదనలు మోసం, దగా, ప్రజా వంచనతో కూడి ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని దుయ్యబట్టారు.

### అన్ని వర్గాలకు తీరని అన్యాయం

ప్రజలపై మరో లక్ష కోట్ల రూపాయల అదనపు అప్పుల భారం మోపడానికి ప్రభుత్వం సిద్ధమవ్వడం సిగ్గుచేటని బండి సంజయ్ విమర్శించారు. రైతు భరోసా నిధుల ఊసే లేదని, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న తులం బంగారం, నెలకు రూ. 2,500 పెన్షన్ పథకాలు పూర్తిగా అటకెక్కాయని ఎద్దేవా చేశారు. వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్ పెంపు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా కార్డులు అని చెప్పి.. పైసా కూడా కేటాయించలేదని నిలదీశారు. విద్యాశాఖ కమిషన్ 16 శాతం నిధులు అడిగితే.. కేవలం 8 శాతానికే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### బీసీలకు మొండిచేయి.. అప్పుల విచారణ

రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 4 శాతం నిధులు కేటాయించి అవమానించారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చెప్తున్న ఆర్థిక మంత్రికి.. దావోస్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా వచ్చిన నిధుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. బీజేపీ అధికారంలోకి రాగానే.. అప్పుల భాగోతంపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని చేశారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి మళ్ళీ మొండిచేయి

- 15 శాతం నిధులు ఇస్తామన్న ఎన్నికల హామీ ఏమైంది?
- బడ్జెట్‌ను సమీక్షించి కేటాయింపులు పెంచాలని డిమాండ్
- బాలల హక్కుల సంఘం నేతలు డాక్టర్ గుండు కిష్టయ్య, రఘునందన్

**ఎల్బీనగర్, మార్చి 20 (మనసులో మాట):**

అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి ఈసారి కూడా తక్కువ నిధులే కేటాయించారని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ విమర్శించారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 3,24,234 కోట్లలో విద్యకు కేవలం రూ. 26,674 కోట్లు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.22 శాతం మాత్రమేనని.. గత ఏడాదితో పోలిస్తే కేవలం 0.63 శాతం పెరుగుదల మాత్రమేనని వారు లెక్కలతో వివరించారు.

### వరుసగా మూడోసారి మాట తప్పిన సర్కార్

ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని.. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాటను నిలబెట్టుకోలేదని వారు ఎద్దేవా చేశారు. 2024-25లో 7.3 శాతం,





2025-26లో 7.57 శాతం కాగా.. ప్రస్తుత బడ్జెట్‌లో 8.22 శాతం మాత్రమే కేటాయించి ముచ్చటగా మూడోసారి విద్యారంగానికి మొండిచేయి చూపారని దుయ్యబట్టారు. విద్యా కమిషన్ కనీసం 18 శాతం నిధులు ఇవ్వాలని సిఫార్సు చేసినా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.

### మౌలిక వసతులపై ప్రభావం

అట్టహాసంగా ప్రకటనలు చేస్తూ ఉన్న స్కూళ్లను బలోపేతం చేయడం విస్మరించారని వారు మండిపడ్డారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, పబ్లిక్ స్కూళ్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని.. అరకొర నిధులతో విద్యారంగం మరింత దుర్భర స్థితిలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదుల నిర్మాణం, శానిటేషన్, లైబ్రరీల వంటి సౌకర్యాలన్నీ బడ్జెట్ కేటాయింపులపైనే ఆధారపడి ఉంటాయని గుర్తు చేశారు. అయితే స్కూళ్లలో ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. వెంటనే బడ్జెట్‌ను సమీక్షించి విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బడ్జెట్‌లో బీసీలకు ఘోర అన్యాయం

### ప్రభుత్వం బీసీల గొంతు కోసింది.. వారిని మోసం చేసింది
### ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు లేవు
### రూ. 20 వేల కోట్ల నిధులు ఏమయ్యాయి?
### తులం బంగారం ఇస్తామని చెవిలో పూలు పెట్టారు
### బీసీల ఆత్మగౌరవ భూములను లాక్కుంటున్నారు
### గంగుల కమలాకర్ ఆరోపణ

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని, వారిని ఘోరంగా మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు ఎలాంటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు.



### రూ. 20 వేల కోట్ల నిధులు ఏవీ?

ఎన్నికల మేనిఫెస్టోలో బీసీల సంక్షేమం కోసం రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ పెట్టారని గంగుల కమలాకర్ ప్రశ్నించారు. బీసీలకు కేటాయించాల్సిన ఈ భారీ నిధులు ఎటు పోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా బీసీల చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం ఈ బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.

### రేషన్ కార్డులపై అబద్ధాలు

రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని గంగుల కమలాకర్ ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని స్వయంగా మంత్రి ప్రకటించారని, ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల బడ్జెట్‌లో కూడా భారీగా కోతలు విధించారని, ఇంతలా కోతల విధించిన బడ్జెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవం కోసం కేటాయించిన భూములను కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి లాక్కునే ప్రయత్నాలు చేస్తోందని గంగుల కమలాకర్ ఆరోపించారు. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేసిన ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వానికి బీసీల ఆగ్రహం రుచి చూపిస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# ఆరు గ్యారెంటీలకు మంగళం.. అంకెల గారడీ బడ్జెట్

### ప్రజలను నిలువునా వంచించిన కాంగ్రెస్ సర్కార్
### మహిళలు, నిరుద్యోగులు, రైతులకు దక్కని న్యాయం
### మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్, మార్చి 20 (మనసులో మాట):**



తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ అని, ప్రజలను మోసం చేసేలా ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు ఒరిగేది ఏమీ లేదని మండిపడ్డారు. మహిళలు, పేదలు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం ఘోరంగా వంచించిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్ తో మంగళం పాడారని ధ్వజమెత్తారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలకు నిధులు ఇవ్వకుండా, అవినీతికి ఆస్కారం ఉన్న ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేయడం దారుణమన్నారు. గత ఏడాది అంచనాలనే అందుకోలేక విఫలమైన ప్రభుత్వం, మళ్ళీ అదే మాయాజాలంతో ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి 58 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న 'చేయూత' పథకం ప్రస్తావనే బడ్జెట్ లో లేదని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్ రూ. 4 వేలకు పెంచుతామన్న హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. తులం బంగారం హామీని ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందన్నారు. జాబ్ క్యాలెండర్ ను విస్మరించడం వల్ల నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో గొప్పలు చెప్పి, ఇప్పటి వరకు మూడు పంటలకు ఎగ్గొట్టారని నిలదీశారు. ఆచరణకు సాధ్యం కాని పథకాలకు కేటాయింపులు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని, ప్రభుత్వానికి భూములపై ఉన్న ప్రేమ ప్రజలకు ఇచ్చిన హామీలపై లేదని ఎద్దేవా చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రంజాన్ శుభాకాంక్షలు

### మత సామరస్యానికి, లౌకికవాదానికి రంజాన్ ప్రతీక
### ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**



ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి, లౌకికవాదానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన ఈ మాసంలో ముస్లింలు పాటించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో కూడిన ప్రార్థనలు మానవాళికి ఆదర్శమని కొనియాడారు. జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు సమాజానికి మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ నెలవని.. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా అల్లా దీవెనలు ఉండాలని రేవంత్ రెడ్డి ప్రార్థించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఘనంగా మైసమ్మ ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం

**ప్రతాపసింగారంలో వైభవంగా జరిగిన రెండో వార్షికోత్సవ వేడుకలు**

**అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు**



**మేడ్చల్ జిల్లా, మార్చి 20 (మనసులో మాట):**

మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని ప్రతాపసింగారంలో వెలసిన శ్రీశ్రీ గుబ్బరి గట్టు మైసమ్మ ఎల్లమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయానికి చేరుకున్న తుంగతుర్తి రవి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. వీరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిభావం వెల్లివిరిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, నాగరాజు, శరత్ గౌడ్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

**నివాసంలో వేడుకలు; అభిమానుల సందడి**

**శాలువాతో సత్కరించిన కళ్లెం నవజీవన్ రెడ్డి**



**ఎల్బీనగర్, మార్చి 20 (మనసులో మాట):**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఎంపీ నివాసానికి చేరుకుని, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈటల రాజేందర్‌ను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎల్.బి. నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ పాల్గొని ఎంపీ రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు జంగా రెడ్డి, ఎర్ర శ్రీకాంత్, అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎంపీ రాజేందర్ ఆరోగ్యంగా, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్.. కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు ఇతర బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలలో పాల్గొని, ఎంపీ జన్మదినాన్ని సంబరంగా జరుపుకున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ విప్‌లు

**పదవులు కేటాయించినందుకు అద్దంకి దయాకర్, వేముల వీరేశం, బల్మూర్ వెంకట్ ధన్యవాదాలు**



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

శాసనసభ, మండలిలో విప్‌లుగా నియమితులైన వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు విప్‌లుగా బాధ్యతలు అప్పగించినందుకు అభినందనలు తెలియజేశారు. అద్దంకి దయాకర్, వేముల వీరేశం, బల్మూర్ వెంకట్ తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, పీ సీ సీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలోని సీ ఎం ఛాంబర్‌లో వీరు సమావేశమై తమకు దక్కిన పదవుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# రాను నాయక్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

- సాయుధ పోరాట వీరుడు రాను నాయక్ 77వ వర్ధంతి
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్
- తెలంగాణ గిరిజన సంఘం నేత యం గోపి నాయక్



**ఎల్బీనగర్, మార్చి 20 (మనసులో మాట):**

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని యన్ టీ ఆర్ నగర్, బంజారా కాలనీలో కామ్రేడ్ రాను నాయక్ 77వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం గోపి నాయక్.. రాను నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల స్ఫూర్తిని నేటి తరం పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

**దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం**

ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ.. కామ్రేడ్ రాను నాయక్ తల్లిదండ్రులు జనగాం తాలూకా ధర్మపురానికి చెందినవారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభానికి 15 ఏళ్ల ముందే విసునూరు దేశముఖ్, పూసుకూరి రాఘవరావు వంటి కాంట్రాక్టర్ల అక్రమ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా రాను నాయక్ పోరాడారని గుర్తు చేశారు. చుట్టుపక్కల తండాలు, గ్రామాలను ఏకం చేసి భూస్వాముల గుండాలకు తగిన గుణపాఠం చెప్పారని కొనియాడారు. 1950 మార్చి 20న ముండ్రాయి గ్రామంలో దేశముఖ్ గుండాల చేతిలో ఆయన వీరమరణం పొందారని వివరించారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలని నినదించిన గొప్ప పోరాట యోధుడు రాను నాయక్ అని పేర్కొన్నారు.

**పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

ఆర్ కే పురం డివిజన్ పరిధిలోని పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని గోపి నాయక్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. గిరిజనుల సంక్షేమం కోసం తమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ మోహన్ నాయక్, సబవత్ రవి నాయక్, యం లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ప్రత్యేకతను చాటి కొత్త చరిత్ర సృష్టించండి

- ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా గ్రూప్-1 అధికారులు పనిచేయాలి
- రాతలు కాదు.. క్షేత్రస్థాయిలో చేతలు కనిపించాలి
- హైడ్రా పట్ల 85 శాతం పెరిగిన సానుకూలత
- అధికారులకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ దిశానిర్దేశం



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

కష్టపడి చదువుకుని గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అధికారులు తమ విధుల్లో ప్రత్యేకతను చాటుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో ఉన్న అధికారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజలకు అధికారులపై నమ్మకం కలిగేలా ప్రతి చర్య పారదర్శకతతో ఉండాలని సూచించారు. పరిపాలనలో ప్రజల మద్దతు ఉంటే పనులు సులభమవుతాయని, పాత చరిత్రను అనుసరిస్తూనే ప్రతి అధికారి తమ శాఖలో కొత్త చరిత్రను సృష్టించాలని దిశానిర్దేశం చేశారు.

**రాతలు కాదు.. చేతలు ముఖ్యం**

హైడ్రా కార్యకలాపాల గురించి వివరిస్తూ.. ప్రారంభంలో ఎదుర్కొన్న సవాళ్లను రంగనాథ్ గుర్తు చేశారు. సామాజిక మాధ్యమాల్లో మొదట్లో హైడ్రాపై 70 శాతం వ్యతిరేకత ఉండేదని, కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించడంతో ఇప్పుడు 85 శాతం మంది సానుకూలంగా ఉన్నారని తెలిపారు. “చట్టాలు కాగితాల మీద బాగుంటాయి, కానీ వాటిని అమలు చేయకపోతే ప్రయోజనం లేదు“ అని స్పష్టం చేశారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, ప్యాట్నీ నాలా ఆక్రమణల తొలగింపు వంటి కఠిన నిర్ణయాల వల్ల మార్పు సాధ్యమైందని వివరించారు. ఇప్పటికే 3 చెరువులను పునరుద్ధరించామని, మరో 22 చెరువులను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**ప్రజలతో మమేకం కావాలి**

నిర్వహించే బాధ్యత ఏదైనా నిబద్ధతతో పనిచేయడమే తన విధానమని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజల సాధకబాధకాలు తెలుసుకోవడానికి 'ప్రజావాణి' కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులకు సూచించారు. సమస్యలను పరిష్కరిస్తూ పోతే విధులు సులభమవుతాయని తెలిపారు. గతేడాది వానాకాలంలో కాలువల్లో పూడికను భారీగా తొలగించడం ద్వారా నగరంలో వరద ముప్పును తప్పించగలిగామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన అధికారుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. హైడ్రా పనితీరు తమకందరికీ మార్గదర్శకమౌతుందని ఈ సందర్భంగా అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన గళం

- గన్ పార్క్ వద్ద భారీ ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించింది - 420 హామీలు నీటిమూటలయ్యాయి
- రైతు భరోసా, మహాలక్ష్మి నిధులు వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల సాక్షిగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను వంచించిన తీరును ఎండగడుతూ గన్‌పార్క్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, కాంగ్రెస్ మోసం - ప్రజా దగా అంటూ నినదించారు. రైతు భరోసా ఎక్కడ అంటూ నిలదీస్తూ మహాలక్ష్మి పథకం కింద ఇవ్వాల్సిన 2500 రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్లకార్డు పట్టుకుని హామీలపై నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ సభ్యులు



గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

నిరసన ప్రదర్శన అనంతరం అసెంబ్లీ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క గ్యారంటీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. 2500 రూపాయల మహాలక్ష్మి నిధులు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని, వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడు ఇస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సంక్రాంతి, ఉగాది పండుగలు గడిచినా రైతు భరోసా పడలేదని, ఉద్యోగాల విషయంలో అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు. చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం భయపడుతోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి విమర్శించారు. ప్రభుత్వ బాధ్యతారాహిత్యంపై ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీలో చీల్చి చెండాడుతామని బీఆర్ఎస్ హెచ్చరించింది.

# శుక్రవారం.. ఉపశమనం!

## లాభాలతో ముగిసిన వారం.. కోలుకున్న మార్కెట్లు..

### బీఎస్ఈ సెన్సెక్స్ 325 పాయింట్లు.. ఎన్ఎస్ఈ నిఫ్టీ 112 పాయింట్లు జంప్

- సోమవారం నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులు.. గురువారం భారీ నష్టాలు
- శుక్రవారం తక్కువ ధరల వద్ద వెల్లువెత్తిన కొనుగోళ్లు
- మార్కెట్లను శాసించిన అంతర్జాతీయ పరిణామాలు, ముడిచమురు ధరలు
- అదరగొట్టిన ఐటీ, మెటల్ షేర్లు.. బ్యాంకింగ్ రంగం డీలా




బిజినెస్ డెస్క్ - మనసులో మాట

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. గురువారం నాటి భారీ పతనం నుంచి సూచీలు అద్భుతంగా కోలుకుని మదుపర్లకు ఊరటనిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పవనాలు వీచడం, దేశీయంగా తక్కువ ధరల వద్ద షేర్లను కొనుగోలు చేసేందుకు మదుపర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లు లాభాల బాట పట్టాయి. ఈ వారపు ఆఖరి ట్రేడింగ్ సెషన్ లో బీఎస్ఈ సెన్సెక్స్ 325 పాయింట్లు జంప్ చేసి 74,532 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 112 పాయింట్లు ఎగబాకి 23,114 వద్ద ముగిసింది.

#### వారమంతా తీవ్ర ఒడిదొడుకులు

గత సోమవారం నుంచి మార్కెట్లలో తీవ్ర అస్థిరత నెలకొంది. సోమవారం కాస్త నిలకడగా ప్రారంభమైన సూచీలు మంగళ, బుధవారాల్లో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లు కిందకు దిగాయి. ఇక గురువారం నాటి ట్రేడింగ్ లో మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క రోజే లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. అయితే, శుక్రవారం నాటికి పరిస్థితులు సద్దుమణిగాయి. గురువారం నాటి పతనంతో పలు దిగ్గజ కంపెనీల షేర్ల ధరలు ఆకర్షణీయమైన స్థాయికి పడిపోవడంతో మదుపర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. ఇదే శుక్రవారం నాటి లాభాలకు ప్రధాన కారణం.

#### మార్కెట్లను ప్రభావితం చేసిన ప్రధాన కారణాలు

ఈ వారం మార్కెట్ల పతనానికి, ఒడిదొడుకులకు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాలే ప్రధాన కారణం. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలను భయపెట్టాయి. ముడిచమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతో దేశీయంగా ద్రవ్యోల్బణం పెరుగుతుందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) మార్కెట్ల నుంచి భారీగా నిధులను ఉపసంహరించుకోవడం అమ్మకాల ఒత్తిడిని పెంచింది. అయితే, స్వదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) కొనుగోళ్లు జరిపి మార్కెట్లకు అండగా నిలబడటంతో శుక్రవారం భారీ పతనం తప్పింది. రూపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోవడం కూడా సెంటిమెంట్ ను దెబ్బతీసిన అంశాల్లో ఒకటి.

#### లాభపడ్డ.. నష్టపోయిన రంగాలు ఇవే

ఈ వారం మొత్తం చూసుకుంటే ఐటీ రంగం షేర్లు మార్కెట్లను ఆదుకున్నాయి. ప్రధానంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్ సీ ఎల్ టెక్నాలజీస్ వంటి దిగ్గజ ఐటీ సంస్థల షేర్లు మదుపర్లకు కాసుల వర్షం కురిపించాయి. వీటితో పాటు మెటల్ రంగంలో టాటా స్టీల్ షేర్లు లాభాల బాటలో పయనించాయి. ఎన్టీపీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా సానుకూల ఫలితాలను నమోదు చేశాయి. మరోవైపు బ్యాంకింగ్ రంగం మాత్రం పెట్టుబడిదారులను తీవ్రంగా నిరాశపరిచింది. గురు, శుక్రవారాల్లో బ్యాంకింగ్ షేర్లలో భారీగా అమ్మకాలు వెల్లువెత్తాయి. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్, ఎస్ బీ ఐ, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. ఆటోమొబైల్, ఎఫ్ ఎం సీ జీ రంగాలు సైతం ఈ వారంలో పెద్దగా రాణించలేదు.




# ప్రీమియం పెట్రోల్ భారం

## లీటరుపై రూ.2.35 వరకు పెంపు

### పారిశ్రామిక డీజిల్ ధర ఏకంగా రూ.22 పెరుగుదల

- సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పు లేదు
- అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో చమురు సంస్థల నిర్ణయం

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

వినియోగదారులపై చమురు సంస్థలు పెట్రో భారాన్ని మోపాయి. దేశవ్యాప్తంగా ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచుతున్నట్లు హెచ్‌పీసీఎల్ ప్రకటించింది. ప్రాంతాలను బట్టి లీటరుకు కనిష్టంగా రూ.2.09 నుండి గరిష్టంగా రూ.2.35 వరకు ఈ పెంపుదల ఉంది. సవరించిన ఈ కొత్త ధరలు శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. కేవలం ప్రీమియం పెట్రోల్ ధరలు మాత్రమే పెరగ్గా.. సామాన్యులు వాడే సాధారణ పెట్రోల్ ధరలు యథాతథంగా ఉన్నాయి. మరోవైపు పారిశ్రామిక అవసరాలకు వినియోగించే డీజిల్ ధర లీటరుపై ఏకంగా రూ.22 పెరగడం గమనార్హం.

#### ధరల పెంపునకు గల కారణాలు

పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల అంతర్జాతీయ ఇంధన మార్కెట్లు ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం ప్రపంచ మార్కెట్లపై పడుతుండటంతో ఇంధన సంస్థలు ధరల సవరణ నిర్ణయం తీసుకున్నాయి. హెచ్‌పీసీఎల్ తో పాటు బీపీసీఎల్ కి చెందిన స్పీడ్, ఐఓసీఎల్ కి చెందిన ఎక్స్‌పీ95 రకం పెట్రోల్ ధరలకు కూడా ఈ పెంపు వర్తిస్తుంది.

#### ప్రీమియం పెట్రోల్ ప్రత్యేకత ఏమిటి?

వాహనాల ఇంజిన్ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు మైలేజీ పెరిగేందుకు ప్రీమియం పెట్రోల్ తోడ్పడుతుంది. ప్రస్తుతం మార్కెట్లో మూడు రకాల పెట్రోల్ గ్రేడ్లు అందుబాటులో ఉన్నాయి. సాధారణ పెట్రోల్ తో పాటు ప్రీమియం, హై ఆక్టేన్ ప్రీమియం రకాలు విక్రయిస్తున్నారు. స్పోర్ట్స్ కార్లు, శక్తిమంతమైన బైక్ ల పనితీరు మెరుగ్గా ఉండటానికి నిపుణులు దీనినే సూచిస్తారు. హెచ్‌పీసీఎల్ దీనిని 'పవర్' పేరుతో, బీపీసీఎల్ 'స్పీడ్' పేరుతో, ఐఓసీఎల్ 'ఎక్స్‌పీ95' పేర్లతో విక్రయిస్తున్నాయి.

#### సాధారణ పెట్రోల్ కు.. దీనికి తేడా

పెట్రోల్ నాణ్యతను దానిలోని ఆక్టేన్ విలువ ఆధారంగా లెక్కిస్తారు. భారత్ లో లభించే సాధారణ పెట్రోల్ ఆక్టేన్ విలువ 87 ఉండగా.. ప్రీమియం పెట్రోల్ లో ఇది 91గా ఉంటుంది. అధిక ఆక్టేన్ కలిగిన ఇంధనం ఇంజిన్ పై తక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. దీనివల్ల వాహనం త్వరగా స్టార్ట్ అవ్వడమే కాకుండా తక్కువ ఇంధనాన్ని ఖర్చు చేస్తుంది. పర్యావరణం పై కూడా కార్బన్ ప్రభావం తక్కువగా ఉంటుంది. ఖరీదైన సూపర్ కార్లు, రేసింగ్ బైక్ లకు ఈ ఇంధనం అత్యంత అనుకూలమని సాంకేతిక నిపుణులు వివరిస్తున్నారు.

# డాలర్ ముందు రూపాయి బేజారు..

### చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పతనం

### రికార్డు కనిష్టానికి పడిపోయిన భారత కరెన్సీ విలువ

### రూ. 83.57 వద్ద స్థిరపడిన మారకపు విలువ

### చమురు ధరల సెగ.. పశ్చిమాసియా ఉద్రిక్తతలే కారణం

హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):

అంతర్జాతీయ మార్కెట్లో అమెరికన్ డాలర్ బలపడటంతో భారత రూపాయికి కోలుకోలేని దెబ్బ తగిలింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో దేశీయ కరెన్సీ రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయింది. చరిత్రలో మొదటిసారిగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ. 83.57 వద్ద ముగిసింది. ఉదయం నుంచి అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న రూపాయి.. సాయంత్రం కల్లా మరింత బలహీనపడటం ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించింది.

#### పతనానికి దారితీసిన గ్లోబల్ పరిణామాలు

రూపాయి పతనానికి ప్రధానంగా అంతర్జాతీయ పరిణామాలు తోడయ్యాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల క్రూడాయిల్ ధరలు నిలకడ లేకుండా పెరుగుతున్నాయి. భారత్ తన అవసరాల కోసం అత్యధికంగా ముడిచమురును ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చమురు కొనుగోళ్ల కోసం డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరగడం రూపాయి విలువను దెబ్బతీసింది. దీనికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి తమ నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. సురక్షితమైన పెట్టుబడిగా భావించే డాలర్ల వైపు వారు మొగ్గు చూపడం వల్ల మన కరెన్సీపై ఒత్తిడి పెరిగింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా డాలర్ ఇతర దేశాల కరెన్సీల కంటే బలంగా తయారైంది.

#### సామాన్యుడిపై ధరల భారం

రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్య ప్రజలపై భారం పడే అవకాశం ఉంది. విదేశాల నుంచి వచ్చే ఎలక్ట్రానిక్ వస్తువులు, స్మార్ట్‌ఫోన్లు, లాప్‌టాప్‌ల ధరలు పెరిగే ప్రమాదం ఉంది. చమురు దిగుమతి వ్యయం పెరగడం వల్ల రవాణా రంగానికి సెగ తగలడమే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని తాకవచ్చు. విదేశాల్లో చదువుకునే విద్యార్థులు చెల్లించే ఫీజులు కూడా తడిసి మోపెడవుతాయి. మన దేశ ఎగుమతిదారులకు కొంత మేర ప్రయోజనం కలిగినా.. దిగుమతులపై ఆధారపడే రంగాలు మాత్రం భారీగా నష్టపోయే సూచనలు కనిపిస్తున్నాయి.







# జోమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

### వినియోగదారులపై అదనపు భారం, స్విగ్గీ, ర్యాపిడోలతో పోటీ

### ఒక్కో ఆర్డర్‌కు రూ.2.40 అదనంగా వసూలు

### ఫీజు రూ.12.50 నుండి రూ.14.90కి పెరిగింది

### చమురు ధరల పెరుగుదల, డెలివరీ వ్యయాలపై ప్రభావం కారణం

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జోమాటో తమ వినియోగదారులపై ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కంపెనీ యాప్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, వినియోగదారులు ఒక్కో ఆర్డర్‌కు ఇక నుంచి రూ.2.40 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీనితో ఇప్పటికే వసూలు చేస్తోన్న ఫీజు రూ.12.50 నుండి రూ.14.90కి పెరిగింది. ఇది ఆరు నెలల్లో జోమాటో ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచడం ఇది రెండోసారి.

#### చమురు ధరల పెరుగుదల కారణం

ఈ ఫీజు పెంపునకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రధాన కారణం అని తెలుస్తోంది. ఆ దేశాల్లో చమురు ధరలు పెరుగుతున్నందున, డెలివరీ కార్యకలాపాలపై దాని ప్రభావం పడుతోంది. డెలివరీ వ్యయాలను తగ్గించుకోవడానికి జోమాటో ఈ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచి ఉండవచ్చు.

#### స్విగ్గీ, ర్యాపిడోలతో పోటీ

జోమాటో, దాని పోటీ సంస్థ స్విగ్గీ ఒకే తరహా ధరల ట్రెండ్‌ను అనుసరిస్తుంటాయి. అన్ని పన్నులు కలుపుకొని ప్రస్తుతం స్విగ్గీ వసూలు చేస్తోన్న ప్లాట్‌ఫామ్ ఫీజు రూ.14.99గా ఉంది. వేగంగా విస్తరిస్తోన్న ఫుడ్ డెలివరీ రంగంలో పోటీ కూడా అదే స్థాయిలో ఉంది. ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో.. ఓన్లీ (ౡఇఅశ్రీఎ) పేరిట బెంగళూరులో ఇటీవల ఫుడ్ డెలివరీ సేవలను లాంచ్ చేసింది. డెలివరీ ఫీజు తప్ప మిగతా రెస్టారెంట్లు, వినియోగదారుల నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయబోమని చెప్తోంది. ఈ ప్రకటన ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న సంస్థలపై ఒత్తిడిపెంచేదే. వినియోగదారులు కూడా ఈ పెంపుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ ఉద్యోగులకు ఊరట

## హెచ్ఆర్ఏ పన్ను మినహాయింపు పరిమితి 50 శాతానికి పెంపు

- హైదరాబాద్, బెంగళూరు సహా 8 నగరాలకు మెట్రో హోదా
- కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2026 కింద నోటిఫై
- పాత పన్ను విధానంలోనే వర్తింపు; కొత్త విధానంలో ప్రయోజనం లేదు
- ఫారం 124లో ఇంటి యజమానితో సంబంధం వివరాలు వెల్లడించాలి



బిజినెస్ డెస్క్ - మనసులో మాట

హైదరాబాద్‌లోని వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. ఆదాయపు పన్ను నిబంధనలు, 2026లో భాగంగా హెచ్ఆర్ఏ (ఇంటి అద్దెభత్యం) పన్ను మినహాయింపు పరిమితిని 50 శాతానికి పెంచింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం కొత్త నిబంధనలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేసింది. గత ఆరు దశాబ్దాల పాత ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో.. కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి రాబోయే కొత్త నిబంధనలను నోటిఫై చేస్తూ గెజిట్ జారీ చేసింది.

#### మెట్రో నగరాల జాబితాలోకి హైదరాబాద్, బెంగళూరు

ఇంతకుముందు ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై నగరాలు మాత్రమే మెట్రో నగరాలుగా పరిగణించబడేవి. ఈ నగరాల్లో హెచ్ఆర్ఏ మినహాయింపు పరిమితి 50 శాతంగా ఉండేది. తాజాగా ఈ జాబితాలోకి హైదరాబాద్, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ నగరాలను కూడా చేర్చారు. అంటే ఇకపై దేశంలోని ఈ ఎనిమిది నగరాల్లో నివసిస్తున్న ఉద్యోగులు తమ జీతంలో 50 శాతం వరకు హెచ్ఆర్ఏ కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. మిగిలిన వారికి ఈ పరిమితి యథాతథంగా 40 శాతంగానే కొనసాగుతుంది. కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) లో అంటే 2027 జులైలో ఫైల్ చేయబోయే రిటర్నుల సమయంలో ఈ మార్పు వర్తిస్తుంది. పాత పన్ను విధానంలో పన్నును తగ్గించుకోవడానికి ఈ మార్పు ఉపయోగపడుతుంది. అయితే, కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికి ఈ మినహాయింపు లభించదు. మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, హెచ్ఆర్ఏ మినహాయింపు పొందాలంటే ఇకపై పన్ను చెల్లింపుదారులు తాము నివసిస్తున్న ఇంటి యజమాని (ల్యాండ్‌లార్డ్) తో తమకు ఉన్న సంబంధాన్ని (=వశ్రీఫ్ఐశీఅంప్తఱజూ) తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. ఈ వివరాలను ఫారం 124లో నమోదు చేయాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఆగస్టు 12న కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు ఆమోదం తెలిపింది. సంక్లిష్టంగా ఉన్న ఆదాయపు చట్టాన్ని సులభతరం చేయడం దీని ముఖ్య ఉద్దేశం. పాత ఆదాయపు పన్ను చట్టంలో 819 సెక్షన్లు ఉండగా.. కొత్త దాంట్లో 536కు కుదించారు. అలాగే చాప్టర్లను సైతం 47 నుంచి 23కు తగ్గించారు. పాత ఆదాయపు పన్ను చట్టంలో 5.12 లక్షల పదాలు ఉండగా దాన్ని దాదాపు సగానికి అంటే 2.6 లక్షలకే పరిమితం చేశారు. అదనంగా 39 కొత్త టేబుళ్లు, 40 ఫార్ములాలను జోడించారు.

## క్రమశిక్షణ, త్యాగం, సేవా నిరతికి నిదర్శనం

# ఈదుల్ ఫిత్ర్



### నెల రోజుల ఉపవాస దీక్షల విరమణ.. విశ్వమానవ సౌభాతృత్వానికి ప్రతీక

- పేదవాడి ఆకలి తీర్చే 'ఫిత్రా' దానం.. ఇస్లాం బోధించే త్యాగ నిరతి
- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు.. ఆలింగనాలతో వెల్లివిరిసే సోదరభావం
- ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సమరసత పెంపొందించే పండుగ
- ముస్లిం సోదరుల పవిత్ర వేడుక.. మత సామరస్యానికి వేదికగా భారతావని

నెల రోజుల పాటు అత్యంత కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు రేపు ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోనున్నారు. రంజాన్ మాసమంతా ఆధ్యాత్మిక చింతనలో గడిపి, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకున్న భక్తులు ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకునేందుకు సిద్ధమయ్యారు. కేవలం విందు వినోదాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను గుర్తు చేసే పండుగగా దీనికి ప్రత్యేక విశిష్టత ఉంది.

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట

ఈ పండుగలో అత్యంత కీలకమైన అంశం 'ఫిత్రా' దానం. పండుగ రోజున ప్రార్థనలకు వెళ్లడానికంటే ముందే శక్తి ఉన్న ప్రతి ముస్లిం పేదలకు కొంత మొత్తాన్ని తప్పనిసరిగా దానంగా ఇవ్వాలని ఇస్లాం బోధిస్తోంది. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే బృహత్తర ఆశయం ఇందులో దాగి ఉంది. ఈ దానం ద్వారా పేదలు సైతం సంతోషంగా పండుగ జరుపుకునే అవకాశం లభిస్తుంది. సంపదలో పేదలకు వాటా ఉంటుందనే సత్యాన్ని ఇది చాటి చెబుతుంది.





#### సోదరభావానికి వేదిక ఈద్గా

రంజాన్ పండుగ రోజున ఈద్గాల వద్ద జరిగే ప్రార్థనలు భక్తిభావంతో పాటు ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయి. కులమతాలకు అతీతంగా అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడం భారతీయ సంస్కృతిలోని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. విద్వేషాలకు తావు లేకుండా శాంతియుత సమాజ నిర్మాణం కోసం ప్రతి భక్తుడు ఈ రోజున ప్రత్యేకంగా ప్రార్థిస్తాడు.

#### భారతీయ మత సామరస్యం

ముస్లింల ఇళ్లలో తయారు చేసే 'షీర్ ఖుర్మా' రుచిని స్నేహితులు, పొరుగువారితో పంచుకోవడం ద్వారా స్నేహ బంధాలు మరింత బలపడతాయి. గంగా జమునా తహజీబ్ కు నిదర్శనంగా మన దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగ వేడుకల్లో పాలుపంచుకుంటారు. ఈ నెల రోజుల దీక్షలు మనిషిలో సహనం, ఓర్పు, దయ వంటి ఉన్నతమైన గుణాలను పెంపొందిస్తాయి. రేపు జరగబోయే ఈ పవిత్ర వేడుక ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షిద్దాం.

---

## ఉద్యోగుల నగదు రహిత వైద్యానికి

# మోక్షం ఎప్పుడో?

### సమావేశాల ఆర్భాటమే కానీ... ఆచరణ శూన్యం

### ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను అమలుచేస్తూ జీ ఓ విడుదల చేయాలి

"ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తామని, ప్రమాదంలో చనిపోతే కోటి రూపాయల భీమా చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం విచారకరం. సమావేశాలు, ప్రకటనల వరకే పరిమితం అవుతున్న ప్రభుత్వ చర్యల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది."

రూ. 1.2 కోట్ల బీమాతో, క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను ఫిబ్రవరి 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ సందర్భంగా సీఎంవో నుంచి ప్రకటన విడుదలైంది. ఉద్యోగులు, పెన్షనర్స్ తమ మూల వేతనాల నుండి 1.5 శాతం వైద్య నిధికి చెల్లించాలని, అంతే మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నాణ్యమైన కార్పోరేట్ స్థాయి నగదు రహిత వైద్య సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి దాదాపు నెల రోజులు కావస్తుంది. అంతకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన అనేక సార్లు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి.

ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తామని, ప్రమాదంలో చనిపోతే కోటి రూపాయల భీమా చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం విచారకరం. సమావేశాలు, ప్రకటనల వరకే పరిమితం అవుతున్న ప్రభుత్వ చర్యల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్ అయిన వారికి ఇవ్వాల్సిన ఉద్యోగ విరమణ బకాయిలు, ఇతర బిల్లులు సకాలంలో చెల్లించక పోవడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులతో, హోమ్ లోన్ బకాయిలు చెల్లించలేక, పిల్లల పెళ్లిళ్లు తదితర విషయాల్లో మానసిక ఆందోళనతో మంచాన పడడం, ఆసుపత్రుల పాలు కావడం జరుగుతుంది. అలాంటి పరిస్థితుల్లో సరైన సమయంలో వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు కూడా వాయిదా వేసుకొని రావలసిన పెన్షన్ బకాయల కోసం ఎదురుచూస్తూ ఇప్పటికే మనో వేదనతో 60 కి పైగా పెన్షనర్లు మరణించారు.

#### ఇది అత్యంత బాధాకరం

రావలసిన పెన్షన్ బకాయిలు రావడం లేదు. అమలు చేస్తామన్న నగదు రహిత వైద్యము అమల్లోకి రావడం లేదు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి నానా తంటాలు పడుతూ అప్పుల పాలవుతున్నారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే వంద సార్లు ఆలోచించి అప్పులు చేసి వైద్య బిల్లులు చెల్లిస్తూ చితికి పోతున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఉద్యోగుల నగదు రహిత వైద్య పథకానికి సంబంధించిన విధి విధానాల ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలనీ రాష్ట్రం లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.



**ఇంజమూరి రఘునందన్**
(సెల్:9866102962)
పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

---

# భద్రాద్రి అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

- మూడు దశల్లో పనులు
- అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రాచలం మార్పు
- వచ్చే పుష్కరాల నాటికి తొలి దశ పనులు పూర్తి
- వెల్లడించిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల, సురేఖ, శ్రీహరి



హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నడుం బిగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆలయ అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో భద్రాద్రి మాస్టర్ ప్లాన్ పై మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

#### మూడు దశల్లో అభివృద్ధి

వచ్చే రెండు వందల ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రులు నిర్ణయించారు. ఈ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది రూపం ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి భద్రాచలంలో నూతన పుష్కర ఘాట్ తో పాటు మొదటి దశ అభివృద్ధి పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

#### గిరిజన మ్యూజియం.. ఇతర ఆలయాల అభివృద్ధి

భద్రాచలం సమీపంలోని రామవరంలో అత్యాధునిక గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గోదావరి పుష్కరాల నేపథ్యంలో భద్రాద్రితో పాటు అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరులోని నరసింహస్వామి ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

---

# అంతర్జాతీయ ప్రమాణాలతో విపత్తుల శిక్షణా కేంద్రం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు
- ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట'

హైదరాబాద్, మార్చి 20 (మనసులో మాట):

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు సచివాలయంలో డిజాస్టర్ మేనేజిమెంట్‌పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని, కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ అంశంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి ప్రకటించారు.

#### ప్రోయాక్టివ్ విధానం: ముందస్తు సన్నద్ధత

విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట' ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కేంద్రం శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తుంది. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

#### అత్యాధునిక సాంకేతికత మరియు



#### అత్యాధునిక పరికరాల కొనుగోలు

వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## వేల కోట్లు వదులుకున్న రాజస్థాన్ రాయల్స్..

# నిర్ణయంపై చర్చలు

ఐపీఎల్ తొలి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్ తీసుకున్న తాజా నిర్ణయం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫ్రాంచైజీ విక్రయ ప్రక్రియలో భాగంగా వచ్చిన భారీ బిడ్‌ను జట్టు యాజమాన్యం తిరస్కరించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కొలంబియా పసిఫిక్ క్యాపిటల్ పార్టనర్స్ కన్సార్టియం నుంచి దాదాపు 16 వేల కోట్ల రూపాయల భారీ ఆఫర్ వచ్చినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ దాన్ని అంగీకరించలేదు. ఇంకా ఎక్కువ విలువ కోసం ఎదురు చూస్తోందని సమాచారం.ఈ నిర్ణయంపై క్రీడా నిపుణులు మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వచ్చిన బిడ్ మంచి ధరేనని, దాన్ని తిరస్కరించడం రిస్క్‌గా మారొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.రాజస్థాన్ ఫ్రాంచైజీలో మెజారిటీ వాటా ఎమర్జింగ్ మీడియా వెంచర్స్ అధినేత మనోజ్ బదాలే వద్ద ఉండగా, మిగతా వాటా రెడ్‌బర్డ్ క్యాపిటల్‌కు చెందినది.ఇక మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ విలువ 20 వేల కోట్లకు పైగా చేరే అవకాశముందని తెలుస్తోంది. ఆ జట్టును కొనుగోలు చేసేందుకు భారీ స్థాయిలో బిడ్లు కూడా వస్తున్నాయి.2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో అండర్‌డాగ్‌గా బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ టైటిల్ గెలిచి సంచలనం సృష్టించింది. అయితే ఆ తర్వాత స్థిరమైన ప్రదర్శన ఇవ్వడంలో జట్టు వెనుకబడింది.ఇటీవలి సీజన్లలో కొంత మెరుగుపడ్డప్పటికీ, గత సీజన్‌లో మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేక లీగ్ దశలోనే నిష్క్రమించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఫ్రాంచైజీ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.





## 'ట్రోఫీపై కన్నేసాం'.. పంజాబ్ కింగ్స్ జెర్సీ ఆవిష్కరణలో శ్రేయాస్ అయ్యర్

ఐపీఎల్ 19వ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో జట్లంతా కొత్త జెర్సీలతో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే పలు ఫ్రాంచైజీలు తమ జెర్సీలను విడుదల చేయగా, తాజాగా పంజాబ్ కింగ్స్ కూడా తన కొత్త జెర్సీని ఆవిష్కరించింది.శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, ఫ్రాంచైజీ యాజమాన్యం కలిసి జెర్సీని విడుదల చేశారు. ఈ సందర్భంగా పేసర్ అర్షదీప్ సింగ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రేయాస్ అయ్యర్ జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయని తెలిపారు. సవాళ్లు తనకు ఇష్టమని, ప్రతి మ్యాచ్‌లో గెలవాలనే లక్ష్యంతో మైదానంలోకి దిగుతామని అన్నారు. ఈసారి తమ లక్ష్యం ఒక్కటే—ట్రోఫీని సాధించడమేనని స్పష్టం చేశారు.గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శన కనబర్చినప్పటికీ, ఫైనల్‌లో స్వల్ప తేడాతో ఓడిపోవాల్సి వచ్చింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ చేతిలో పరాజయం పాలై రన్నరప్‌గా నిలిచింది.ఈసారి గత అనుభవాలను పాఠంగా తీసుకుని టైటిల్‌పై దృష్టి సారించిన పంజాబ్ కింగ్స్, కొత్త జెర్సీతో పాటు కొత్త ఉత్సాహంతో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది.

# 'సంజూకు మామయ్యలాంటి వాడిని'.. గంభీర్ వ్యాఖ్యలపై శశిథరూర్ వెల్లడి

భారత జట్టు స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ గురించి టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీశాయి. సంజూను మహేంద్ర సింగ్ ధోనీతో పోల్చాల్సిన అవసరం లేదని గంభీర్ అభిప్రాయపడ్డారని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వెల్లడించడం ఈ అంశాన్ని మరింత ఆసక్తికరంగా మార్చింది.

ఇటీవల గంభీర్‌తో జరిగిన సంభాషణను ప్రస్తావించిన శశిథరూర్, సంజూ శాంసన్‌పై గంభీర్‌కు ఉన్న అనుబంధాన్ని వివరించారు. "సంజూ నాకు మామయ్యలాంటి వ్యక్తి" అని గంభీర్ చెప్పినట్లు ఆయన తెలిపారు. అంటే సంజూ ఎదుగుదలపై తాను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నానని, అతడిని సరైన దిశలో నడిపించాలని భావిస్తున్నానని గంభీర్ చెప్పిన భావన ఈ వ్యాఖ్యల్లో స్పష్టమవుతోంది.సంజూ శాంసన్‌ను తరచుగా ధోనీతో పోల్చుతూ వస్తున్న నేపథ్యంలో, అలాంటి పోలికలు యువ ఆటగాడిపై అనవసర ఒత్తిడిని పెంచుతాయని గంభీర్ భావించినట్లు తెలుస్తోంది. ప్రతి ఆటగాడికీ తనదైన శైలి, తనదైన ప్రయాణం ఉంటుందని, ఆ వ్యక్తిత్వాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారని సమాచారం.

ఇటీవలి కాలంలో సంజూ శాంసన్ తన బ్యాటింగ్‌తో మంచి ప్రదర్శనలు ఇస్తూ జట్టులో స్థిర స్థానం కోసం పోరాడుతున్నాడు. అతని టాలెంట్‌పై ఎలాంటి సందేహం లేదని, సరైన అవకాశాలు లభిస్తే జట్టుకు కీలక ఆటగాడిగా మారగల సామర్థ్యం ఉందని క్రికెట్ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు.ఇక గంభీర్ వంటి అనుభవజ్ఞుడైన కోచ్ నుంచి ఇలాంటి మద్దతు లభించడం సంజూ కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. యువ ఆటగాళ్లపై విశ్వాసం ఉంచి, వారికి స్వేచ్ఛనిస్తూ ఎదగనివ్వడం జట్టు భవిష్యత్తుకు కీలకమని గంభీర్ భావజాలం సూచిస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో సంజూ శాంసన్ భవిష్యత్తు ప్రదర్శనలపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. గంభీర్ మార్గదర్శకత్వంలో అతడు మరింత మెరుగైన ఆటతీరును కనబరుస్తాడా అన్నది ఇప్పుడు చూడాల్సిన అంశంగా మారింది.





## టెన్నిస్ చాలా కష్టంగా అనిపిస్తోంది.. ఓడిపోయానంటే నమ్మలేకపోతున్నా..!

మహిళల టెన్నిస్‌లో మరో సంచలనం. ఒకప్పుడు వరల్డ్ నంబర్ 1 ఇగా స్వియాటెక్ (Iga Swiatek) మియామి ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. శుక్రవారం జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో ఈ టాప్ సీడ్ అనూహ్యంగా ఓటమి పాలైంది. రెండు గంటల 10 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో పోలె మగ్ద లినెట్టే చేతిలో స్వియాటెక్ చిత్తైంది. ఫేవరెట్‌గా ఇంటర్ మియామి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఇగా స్వియాటెక్‌కు భారీ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయం చవిచూసిందీ మూడో ర్యాంకర్. 50వ ర్యాంకర్ పోలె మగ్ద లినెట్టే తొలి సెట్ నుంచి జోరు చూపించి 6–1, 5–7, 6–3తో స్వియాటెక్‌కు చెక్ పెట్టింది. దాంతో, డబ్ల్యూటీఏ టూర్‌లో తొలి రౌండ్‌లో 73 విజయాల రికార్డుకు బ్రేకు వేసింది.



### హర్షిత్ రాణా సందేహంలోనే..

## కొత్త బౌలర్ కోసం కేకేఆర్ వెతుకులాట

కోల్‌కతా: ఐపీఎల్ సీజన్ సమీపిస్తున్న వేళ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా ఈ సీజన్‌కు దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది.ఇటీవల మోకాలికి గాయమై శస్త్రచికిత్స చేయించుకున్న హర్షిత్ రాణా ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసం పొందుతున్నాడు. అతను ఎప్పుడు జట్టులో చేరతాడో స్పష్టత లేకపోవడంతో కేకేఆర్ యాజమాన్యం ఆందోళన చెందుతోంది.ఈ నేపథ్యంలో హర్షిత్ స్థానంలో కొత్త బౌలర్‌ను ఎంపిక చేసే ప్రక్రియను జట్టు ప్రారంభించింది. కొంతమంది బౌలర్లను పరిశీలిస్తున్నామని, త్వరలోనే ప్రత్యామ్నాయంపై నిర్ణయం తీసుకుంటామని జట్టు కోచ్ అభిషేక్ నాయర్ తెలిపారు.గత కొన్ని సీజన్లలో హర్షిత్ రాణా జట్టుకు కీలక ఆటగాడిగా ఎదిగాడని, అతని గైర్హాజరు జట్టుకు పెద్ద లోటేనని కోచ్ పేర్కొన్నారు. అతని స్థానాన్ని భర్తీ చేయడం సులభం కాదని కూడా స్పష్టం చేశారు.మార్చి 29న ముంబై ఇండియన్స్‌తో తొలి మ్యాచ్ ఆడనున్న కేకేఆర్, ఈ లోటును ఎలా పూరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.



## మూడో టీ20లో కివీస్ విజయం.. సౌతాఫ్రికాపై 8 వికెట్ల తేడాతో గెలుపు

ఆక్లాండ్: దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో కివీస్ 2–1 ఆధిక్యంలోకి వెళ్లింది.ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేసింది. కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆ జట్టు పెద్ద స్కోర్ చేయలేకపోయింది.తరువాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు కేవలం 16.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు టామ్ లాథమ్, డేవాన్ కాన్వే తొలి వికెట్‌కు 96 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు బలమైన ఆరంభాన్ని అందించారు.లాథమ్ 63 పరుగులతో అద్భుతంగా రాణించగా, కాన్వే 39 పరుగులు చేసి సహకరించాడు. ఇంకా 22 బంతులు మిగిలి ఉండగానే కివీస్ విజయాన్ని ఖాయం చేసుకుంది.బౌలింగ్‌లో లాకీ ఫెర్గూసన్ అద్భుత ప్రదర్శన కనబరిచి 4 ఓవర్లలో కేవలం 9 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అతని కట్టుదిట్టమైన బౌలింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.



## యార్కర్‌తో కోహ్లీని బౌల్డ్ చేసిన భువనేశ్వర్.. వైరల్ వీడియో

**బెంగళూరు**: ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ప్రాక్టీస్ సెషన్‌లో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన యార్కర్ బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ వేసిన పిన్‌పాయింట్ యార్కర్‌ను కోహ్లీ పూర్తిగా మిస్ అయ్యాడు. లెగ్ స్టంప్‌పై పడిన ఆ బంతిని ఆడలేకపోయిన కోహ్లీ బ్యాలెన్స్ కోల్పోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇదిలా ఉండగా, ఈ సీజన్ ప్రారంభంలో ఆర్సీబీకి కొన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా, యశ్ దయాల్ అందుబాటుపై కూడా అనుమానాలు ఉన్నాయి. దీంతో బౌలింగ్ బాధ్యతలు ఎక్కువగా భువనేశ్వర్‌పై పడనున్నాయి.గత సీజన్‌లో జట్టు విజయానికి కోహ్లీ, భువనేశ్వర్ కీలకంగా నిలిచారు. కోహ్లీ 15 ఇన్నింగ్స్‌లో 657 పరుగులు చేయగా, భువనేశ్వర్ 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు తీసుకున్నాడు. ఈసారి కూడా ఆర్సీబీ విజయానికి వీరిద్దరి ప్రదర్శన కీలకం కానుంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ‘పుష్ప 2’లో పాత్ర కట్‌పై

# దివి వాద్యా ఆవేదన

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన ‘పుష్ప 2’ భారీ విజయాన్ని సాధించినప్పటికీ, ఇందులో నటించిన బిగ్‌బాస్ ఫేమ్ దివి వాద్యా మాత్రం తన పాత్ర విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ సినిమాను చూసిన తర్వాత తాను షాక్‌కు గురయ్యానని ఆమె వెల్లడించింది.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దివి మాట్లాడుతూ, మొదట కథ చెప్పినప్పుడు తన పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉందని చెప్పారు అని తెలిపింది. తన క్యారెక్టర్‌పై ప్రత్యేక టీజర్ విడుదల చేయడంతో, సినిమాలో తాను కీలక పాత్రలో కనిపిస్తానని ఆశపడ్డానని పేర్కొంది. అయితే థియేటర్‌లో సినిమా చూసిన తర్వాత తన పాత్ర చాలా తక్కువగా కనిపించడం తనను తీవ్రంగా నిరాశకు గురి చేసిందని చెప్పింది.ఈ చిత్రానికి తాను దాదాపు 20 రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్నానని, అదనంగా 10 రోజుల పాటు డబ్బింగ్ కూడా చెప్పానని దివి వెల్లడించింది. అంత సమయం కేటాయించిన తర్వాత తన పాత్రకు సరైన స్థానం దక్కకపోవడం బాధ కలిగించిందని ఆమె పేర్కొంది.పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన ఈ సినిమాలో అవకాశం రావడం గొప్ప విషయమే అయినప్పటికీ, చివరికి తన పాత్ర తగ్గిపోవడం మాత్రం నిరాశ కలిగించిందని ఆమె అభిప్రాయపడింది.బిగ్‌బాస్ తెలుగు నాలుగో సీజన్



ద్వారా గుర్తింపు పొందిన దివి వాద్యా, ఇటీవల విడుదలైన హారర్ థ్రిల్లర్ చిత్రంలో కూడా నటించింది. ప్రస్తుతం ఆమె నటించిన ఆ సినిమా ఓటీటీ వేదికలలో ప్రేక్షకులకు అందుబాటులో ఉంది.



# విజయ్ సేతుపతి, సాయి పల్లవి జోడీ

## మణిరత్నం–రెహమాన్ మళ్లీ కలయిక..

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలపనున్నారు. ‘రోజా’తో ప్రారంభమైన ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ ఇప్పుడు 19వ చిత్రంతో కొనసాగనుండటం విశేషం.ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో విజయ్ సేతుపతి హీరోగా నటించనుండగా, సాయి పల్లవి హీరోయిన్‌గా కనిపించనున్నారు. సహజ నటనతో ఎలాంటి పాత్రకైనా ప్రాణం పోసే ఈ ఇద్దరు నటులు ఒకే తెరపై, అది కూడా మణిరత్నం దర్శకత్వంలో కనిపించనుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఇటీవల ఈ ప్రాజెక్ట్‌పై వచ్చిన ప్రచారాల మధ్య విజయ్ సేతుపతి స్వయంగా స్పందిస్తూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. గతంలో 2018లో విడుదలైన ‘చెక్క చివంత వానం’ (తెలుగులో ‘నవాబ్’)లో మణిరత్నంతో కలిసి పనిచేశానని, కానీ ఈసారి చేయబోయే సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతుందని తెలిపారు. ఈ చిత్రంలో సాయి పల్లవి ఫీమేల్ లీడ్‌గా నటిస్తోందని ఆయన స్పష్టం చేశారు.మణిరత్నం వంటి గొప్ప దర్శకుడితో పని చేస్తున్నప్పటికీ, తనలోని ఆరంభ దశలో ఉన్న నటుడి తపన ఇప్పటికీ అలాగే ఉందని విజయ్ సేతుపతి భావోద్వేగంగా తెలిపారు. నటనపై తనకు ఉన్న అభిరుచి, కృషి ఎప్పటికీ మారదని చెప్పారు. మణిరత్నం సినిమాల్లో ప్రేమకథలు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో ఆయన కథలను తెరకెక్కిస్తారు. ఇప్పుడు అలాంటి ప్రేమకథలో విజయ్ సేతుపతి, సాయి పల్లవి వంటి సహజ నటులు జోడీ కావడంతో ఈ చిత్రంపై ఆసక్తి మరింత పెరిగింది.ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మణిరత్నం తన నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్‌తో పాటు లైకా ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతుండగా, రాబోయే వేసవిలో షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రేక్షకులను ఆకట్టుకునే మరో అందమైన ప్రేమకథగా ఈ సినిమా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## ‘ధురంధర్ 2’ ప్రశంసలపై

# ప్రకాష్ రాజ్ సంచలన వ్యాఖ్యలు

రణ్‌వీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధార్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘ధురంధర్ 2’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తోంది. మొదటి భాగం విజయాన్ని కొనసాగిస్తూ ఈ సీక్వెల్‌కు ప్రేక్షకులు విశేష స్పందన చూపుతున్నారు. విడుదలైన తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.అయితే ఈ సినిమాకు ఒకవైపు మంచి ప్రశంసలు దక్కుతుండగా, మరోవైపు ఇది రాజకీయ ప్రచార చిత్రమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు టాలీవుడ్ ప్రముఖ హీరోలు ఈ చిత్రాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించడం చర్చీయాంశమైంది.ఈ పరిణామాలపై ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాపై వస్తున్న ప్రశంసల వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఉత్తర భారతదేశంలో తరచుగా కనిపించే ఒత్తిడి రాజకీయాలు ఇప్పుడు దక్షిణ చిత్రసీమలోకి కూడా ప్రవేశించాయని ఆయన పేర్కొన్నారు.అధికార పార్టీకి అనుకూలంగా ఉండే సినిమాలను ప్రోత్సహించాల్సిన పరిస్థితి స్టార్ హీరోలకు ఏర్పడుతోందని ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.



# గ్లామర్ లుక్‌లో స్మృతి మంధాన..

## సోషల్ మీడియాలో వైరల్ ఫొటోలు

టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన సరికొత్త గ్లామరస్ లుక్‌లో అభిమానులను ఆశ్చర్యపరిచారు. సాధారణంగా క్రికెట్ జెర్సీలో కనిపించే ఆమె, ఈసారి పూర్తిగా భిన్నమైన స్టైల్‌లో మెరిసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.మార్చి 17న ఆమె పంచుకున్న ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. బ్లూ మెటాలిక్ గౌనులో స్మృతి కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ మోడల్‌ను తలపించేలా ఆమె లుక్ ఉండటంతో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ప్రముఖ డిజైనర్ రూపొందించిన ప్రత్యేక మెటాలిక్ గౌనులో స్మృతి మెరిసిపోయారు. రాయల్ బ్లూ రంగులో, బాడీకి అతుక్కుపోయే డిజైన్‌తో పాటు వెనుక వైపు పొడవుగా సాగిన స్టైల్ ఆమెకు ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చింది. వెలుతురులో మెరిసే ఈ డ్రెస్ ఆమె లుక్‌ను మరింత హైలైట్ చేసింది.భారీగా కనిపించే డ్రెస్సుకు తగ్గట్టుగా మేకప్, హెయిర్ స్టైల్‌ను మాత్రం సింపుల్‌గా ఉంచుకున్నారు. లైట్ మేకప్, న్యూడ్ షేడ్స్, సాఫ్ట్ హెయిర్ స్టైల్‌తో ఆమె సహజ సౌందర్యాన్ని మరింతగా ఎలివేట్ చేశారు. తక్కువ యాక్సెసరీస్‌తో స్మృతి తన లుక్‌ను పూర్తి చేశారు.క్రికెట్ మైదానం నుంచి ఫ్యాషన్ వేదిక వరకు తన స్టైల్‌తో మెప్పిస్తున్న స్మృతి మంధాన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా చర్చనీయాంశంగా మారాయి.






# 11 ఏళ్ల తర్వాత వెండితెరపైకి ‘ప్రేమదేశం’ హీరో..

## ఆకట్టుకుంటున్న ‘హ్యాపీ రాజ్’ ట్రైలర్

90వ దశకంలో తన స్టైల్, చిరునవ్వుతో కుర్రకారును అలరించిన లవర్ బాయ్ అబ్బాస్ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సుమారు 11 ఏళ్ల విరామం తర్వాత ఆయన వెండితెరపై కనిపించనున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ‘హ్యాపీ రాజ్’ చిత్రంతో అబ్బాస్ తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు.ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో అబ్బాస్ పోషిస్తున్న పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. కథలో కీలకంగా నిలిచే ‘రాజీవ్’ అనే ఎన్నారై పాత్రలో ఆయన కనిపించనున్నారు. హీరోయిన్‌గా తెలుగు నటి శ్రీ గౌరీ ప్రియ నటిస్తున్నారు. ఆమె తండ్రి పాత్రలో అబ్బాస్ నటించడం విశేషం.ట్రైలర్‌లో అబ్బాస్ లుక్ చూస్తే, ఒకప్పుడు ప్రేక్షకులను మెప్పించిన ఆయన స్టైలిష్ ఇమేజ్‌ను మళ్లీ గుర్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఆయన కనిపించే తీరు పాత రోజులను గుర్తు చేస్తోంది.ఈ చిత్రానికి రాజా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. కుటుంబంతో కలిసి ఆస్వాదించదగిన వినోదాత్మక, ప్రేమకథా చిత్రంగా ‘హ్యాపీ రాజ్’ రూపొందుతోంది. పెళ్లి దశకు చేరుకునే ఒక జంటకు, వారి కుటుంబాల మధ్య చోటుచేసుకునే సరదా సంఘటనలు, భావోద్వేగాలతో కథ ముందుకు సాగుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొన్న ఈ

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861